

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 18 ఈ రోజు సంచికతో సాక్షి కేలండర్ (*on demand) వెల: ₹ 7.00
సంపుటి: 15
సంచిక: 281
ఆదివారం 1-1-2023
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

2023
పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు సాక్షి
నూతన సంవత్సర శుభాకాంక్షలు



సామాన్య భక్తులకే పెద్దపీట
తిరుమలలో వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు 2లో



అతివలకు భరోసా

హైదరాబాద్‌లో సైబర్ షీ-టీమ్స్ ఏర్పాటుకు నిర్ణయం

- ఆన్‌లైన్ వేధింపు కేసుల దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలు
- సాంకేతిక నిపుణులు, ఎథికల్ హ్యాకర్ల సేవల వినియోగం
- త్వరలో అమల్లోకి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు

సాక్షి, హైదరాబాద్: ఆన్‌లైన్ వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు, యువతులకు మరింత భరోసా ఇవ్వడానికి హైదరాబాద్ నగర పోలీసు విభాగం చర్యలు చేపట్టింది. ఈ మేరకు కొత్తగా సైబర్ షీ-టీమ్స్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ నిర్ణయించారు. ఈ బృందాల్లో సాంకేతిక నిపుణులతోపాటు ఎథికల్ హ్యాకర్లు కూడా ఉండనున్నారు. ఈవ్‌టీజింగ్ సహా వివిధ రకాల వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు, యువతులు, బాలికల కోసం షీ-టీమ్స్ పని చేస్తున్నాయి. ఈవ్‌టీజర్లపై కన్నేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం దగ్గరి నుంచి కుటుంబ సమస్యల పరిష్కారం వరకు అనేక విధాలుగా అండగా నిలుస్తున్నాయి. కానీ ఇటీవల కాలంలో వేధింపుల తీరు మారింది. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా వినియోగం పెరిగిన తర్వాత 'ఈ-పోకిరీ'లు పెరిగిపోయారు. వారు బాహ్య ప్రపంచంలో కాకుండా సోషల్ మీడియా ద్వారా రెచ్చిపోతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్.. ఇలా వివిధ రకాల ప్లాట్‌ఫామ్స్ కేంద్రంగా వేధింపులకు పాల్పడుతున్నారు. వారికి చెక్ చెప్పడానికే సైబర్ షీ-టీమ్స్ ఏర్పాటు చేయనున్నారు.

బయటికి చెప్పుకోలేక భరిస్తూ..

ఆన్‌లైన్ వేధింపుల బారినపడుతున్న అతివల్లో అనేక మంది తమకు ఎదురైన ఇబ్బందులను బయటికి చెప్పుకోలేకపోతున్నారు. వేధింపులకు పాల్పడుతున్నవారి నుంచి వస్తున్న బెదిరింపులకు తోడు పరువు పోతుందనే ఉద్దేశంతో మిన్నకుండిపోతున్నారు. ఈ పరిస్థితిని అలుసుగా తీసుకుంటున్న మోసగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు. ప్రస్తుతం మిగతా 2వ పేజీలో ▶



ఇటీవల షీ-టీమ్స్‌కు వచ్చిన 'ఈ-కేసు'ల్లో కొన్ని...

- బెంగళూరుకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కొంతకాలం హైదరాబాద్‌లోని ఓ మల్టీనేషనల్ కంపెనీలో పనిచేశాడు. అప్పట్లో తన సహోద్యోగిని అయిన యువతిపై ఆన్‌లైన్‌లో వేధింపులకు పాల్పడ్డాడు. ఈ-మెయిల్స్, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్స్ ద్వారా అభ్యంతరకర ప్రచారానికి దిగాడు. పోలీసులు సదరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను అరెస్టు చేశారు.
- హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన ఓ మరుగుజ్జు యువకుడు ఫేజ్‌బుక్‌లో తనదేనంటూ ఓ అందమైన యువకుడి ఫొటో పెట్టాడు. ఓ యువతి 'ఫ్రెండ్'గా పరిచయం కావడంతో చాటింగ్ ప్రారంభించాడు. ప్రేమ పేరుతో వలవేసి.. అనేక కారణాలు చెప్పి ఆమె నుంచి రూ.3 లక్షల నగదు, 50 తులాల బంగారం స్వాహా చేశాడు.
- ఓ వ్యక్తి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ప్రాజెక్టు వర్క్ నేపథ్యంలో పరిచయమైన యువతిని ప్రేమించాడు. ఆమె తిరస్కరించడంతో కక్షగట్టాడు. ఓ ల్యాప్‌టాప్, డేటాకార్డ్ కొనుగోలు చేసి.. సదరు యువతి మెయిల్ ఐడీని హ్యాక్ చేశాడు. ఆమె బంధువులు, స్నేహితులకు ఆమే పంపిస్తున్నట్టుగా అసభ్య చిత్రాలు, సందేశాలు పంపాడు.

'అన్‌మ్యాన్డ్'.. సబ్‌స్టేషన్లు!

సిబ్బంది అవసరం లేకుండా సబ్‌స్టేషన్ల పర్యవేక్షణకు టీఎస్ఎస్పీడీసీఎల్ 'హైటెక్' బాట

- అంతర్గత నిర్వహణ ఖర్చులు, మానవ ప్రమేయాన్ని తగ్గించేందుకే...
- జీహెచ్ఎంసీలో ఐదు చోట్ల ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం
- కొత్త ఏడాదిలో మరిన్ని ప్రాంతాల్లో నిర్మాణానికి ప్రణాళికలు
- శివారు జిల్లాలకు 'స్కాడా' సాంకేతికత విస్తరణ కూడా..



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సహా 15 జిల్లాల పరిధిలో విద్యుత్ సేవలు అందిస్తున్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) సాంకేతికత వినియోగంలో కొత్త పుంతలు తొక్కుతోంది. ఇప్పటికే మీటర్ రీడింగ్, కరెంట్ బిల్లుల వసూళ్లు, ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న సంస్థ తాజాగా విద్యుత్ సరఫరాలోని కీలకమైన సబ్‌స్టేషన్లపై దృష్టి సారించింది. అంతర్గత నిర్వహణ ఖర్చులు, మానవ ప్రమేయాన్ని తగ్గించేందుకు కొత్తగా ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తెస్తోంది. ఇప్పటికే గ్రేటర్ పరిధిలోని కల్యాణ్‌నగర్, ముఫకంజా, శిల్పారామం, కృష్ణానగర్, నాగోల్‌లలో సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు ప్రారంభించింది. కొత్త ఏడాదిలో మరిన్ని ప్రాంతాల్లోనూ నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

ప్రత్యేకత ఏమిటి?

సాధారణంగా ప్రతి సబ్‌స్టేషన్‌లో నాలుగు నుంచి ఆరుగురు విద్యుత్ సిబ్బంది పనిచేస్తుంటారు. సబ్‌స్టేషన్‌కు అందుతున్న, మిగతా 2వ పేజీలో ▶

కాకినాడకు స్లీపర్..

విజయవాడకు స్లీపర్ కమ్ సీటర్
నాన్-ఏసీ అద్దె బస్సులు నడపనున్న టీఎస్ఆర్టీసీ
- వివరాలు 16లో ▶




'మహిళల ముఖాలు కళకళలాడుతూ
ఉంటేనే కుటుంబమూ,
సమాజమూ బాగుంటాయి'

సత్యమేవ జయతే


సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18 ఈ రోజు సంచికతో సాక్షి కేలండర్ ('on demand') వెల: ₹7.00

సంపుటి: 15
సంచిక: 281

ఆదివారం 1-1-2023



ఏడాదంతా ఆడేద్దాం..
మెగా స్పోర్ట్స్ ఈవెంట్స్‌తో
2023లో సందడే సందడి. - 14లో



2023లోనూ అవే సమస్యలు
బ్రిటన్ వాసులకు ప్రధాని రిషి సునాక్
చేదువార్త చెప్పారు. - 6లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

మృత్యువై వచ్చిన గ్రానైట్ లారీ

- ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు దుర్మరణం.. ఐదుగురికి గాయాలు
- కొత్త సంవత్సరం వేళ మూడు కుటుంబాల్లో విషాదం
- మహబూబాబాద్ జిల్లాలో ఘటన

సాక్షి, మహబూబాబాద్: వారందరూ ఆటో నడుపుకొంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. నూతన సంవత్సర వేడుకలు చేసుకునేందుకు రోజూ వెళ్లే రైస్‌మిల్లు ఓనర్ వద్ద నుంచి డబ్బులు తెచ్చుకునేందుకు ఆటోలో వెళ్తుండగా ఓ గ్రానైట్ లారీ వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా.. ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం రాత్రి

మిగతా 5వ పేజీలో ▶


స్కై టవర్: అంబరమంత సంబరం


హైదరాబాద్: ట్యాంక్‌బండ్‌పై కేరింత


ఒపెరా: హౌస్‌ఫుల్ హ్యాపీనెస్

కొత్త వెలుగుల ప్రస్థానం షురూ

కొత్త ఏడాది ముంగిట ప్రపంచం కాంతులీనింది. అందరికంటే ముందు కిరిబాటి దీవులు నూతన సంవత్సరాన్ని స్వాగతించాయి. తరువాత న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో స్కైటవర్ మెరిసిపోగా.. ఆస్ట్రేలియాలోని ఒపెరా హౌస్ మురిసిపోయింది. ఇక, హైదరాబాద్ అర్ధరాత్రి 12 కాగానే ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టింది.

కొత్త కొలువుల ఏడాది

రాష్ట్రంలో 2023 ఏడాదిలో వరుసగా ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు

- ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలున్న నేపథ్యంలో నోటిఫికేషన్ల విడుదల షురూ
- మరిన్ని ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు వచ్చే అవకాశం
- గ్రూప్–2, 3, 4 పోస్టులతో పాటు వివిధ శాఖల్లో ఉద్యోగాలు
- జనవరి నుంచే దరఖాస్తులు.. ఏడాది మధ్యలో రాత పరీక్షలు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్త ఏడాదిలో వరుసగా ఉద్యోగ భర్తీ పరీక్షలు జరగనున్నాయి. ఏడాదిలోగా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ప్రభుత్వం ఇప్పటికే పలు నోటిఫికేషన్లు జారీచేయగా, త్వరలో మరికొన్ని కొలువులకు ప్రకటన చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే వచ్చిన పలు నోటిఫికేషన్లకు సంబంధించి జనవరి చివరి వారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలవనుంది. వాటికి 2023 ఏడాది మధ్యలో నియామక పరీక్షలు జరిగే అవకాశం ఉందని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇక ముందు వెలువడబోయే నోటిఫికేషన్లకు ఆ తర్వాత రాత పరీక్షలు ఉంటాయని అంటున్నాయి. మొత్తంగా 2023 ఏడాది పొడవునా నియామక సంస్థలు ఉద్యోగ అర్హత పరీక్షలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో నిరుద్యోగులు ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవడంలో నిమగ్నమయ్యారు.

ఇప్పటివరకు 42 వేల పోస్టులకు..

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గత ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు 80 వేల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు ప్రకటించారు. అందులో భాగంగా పలు పోస్టుల భర్తీకి ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియామక సంస్థలు 42,293 కొలువులకు

మిగతా 3వ పేజీలో ▶


శనివారం రాత్రి విద్యుత్ వెలుగుల్లో యాదాద్రి ప్రధాన ఆలయం

'న్యూఇయర్' దర్శనాలకు యాదాద్రి సిద్ధం

- భక్తుల రాకకు తగ్గట్టుగా ఆలయంలో ఏర్పాట్లు
- తెల్లవారుజామున 3.30 నుంచే దర్శనాలు

- వివరాలు 5లో ▶

ప్రతి కుటుంబం వర్ధిల్లు గాక!

కొత్త సంవత్సరం
అందరికీ శుభాలు తేవాలి
ప్రతి కుటుంబం వర్ధిల్లాలి
మంచిని తలుద్దాం. విశ్వం వింటుంది
గట్టిగా అనుకుందాం
తప్పక నెరవేరుతుంది
హ్యాపీ న్యూ ఇయర్

- వివరాలు 13లో ▶

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వండి

సీఎం కేసీఆర్‌కు
టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి లేఖ 12 లో

బెనెడిక్ట్–16 అస్తమయం

మాజీ పోప్ బెనెడిక్ట్–16 ఇక లేరు. శనివారం వాటికన్‌లో తుదిశ్వాస విడిచారు. గురువారం సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరుగుతాయి. మాజీ పోప్‌కు ప్రస్తుత పోప్ అంతిమ సంస్కారాలు జరిపిన అరుదైన సన్నివేశంగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. 6 లో



మరో 4 నోటిఫికేషన్లు.. 806 కొలువులు..

ఏడాది చివరి రోజున
కొనసాగిన ప్రకటనల పరంపర

- వివరాలు 3లో ▶

రాష్ట్ర కీర్తిని పెంచేలా పనిచేస్తా

కొత్త డీజీపీ అంజనీకుమార్

- శనివారం మహేందర్‌రెడ్డి నుంచి బాధ్యతల స్వీకరణ
- తర్వాత సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు - 16లో

ప్రతిక్షణం ఆస్వాదించా
పదవీ విరమణ సభలో
మహేందర్‌రెడ్డి 16 లో


మహేందర్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న అంజనీకుమార్



ప్రజల ఆకాంక్షలు నెరవేరాలి: గవర్నర్



సాక్షి, హైదరాబాద్: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ప్రజలు ఉండాలని ప్రార్థించారు. సామాజిక దురాచారాలు, అనారోగ్యంపై పోరును కొనసాగించాలని తన సందేశంలో పిలుపునిచ్చారు.. కొత్త సంవత్సరంలో దేశం మరెన్నో లక్ష్యాలను సాధించాలన్నారు.

మరింత ఉత్సాహంతో నిర్దేశిత లక్ష్యాలవైపు..



"2022 సంవత్సరం సంకల్పిత లక్ష్యాలను పూర్తిచేయడంలో సంతృప్తికరంగా సాగింది. దేశంలో సాంస్కృతిక పరిరక్షణ, ఆజాదీకా అమృత్ మహోత్సవ్, హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాం. జాతీయ పర్యాటక విధానానికి రూపకల్పన, ఈశాన్య రాష్ట్రాల్లో పురోగతి దిశగా ముందడుగు పడింది. 2023లోనూ మరింత ఉత్సాహంతో పనిచేస్తాం. 'జీ-20'సదస్సును విజయవంతంగా నిర్వహించడం, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంపై దృష్టి సారిస్తాం."

- కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి



క్లుప్తంగా...

పోక్సో కేసుల్లో మూడేళ్ల జైలు, జరిమానా రెండూ..



సాక్షి, హైదరాబాద్: పోక్సో చట్టంలోని సెక్షన్ 11 కింద నమోదైన కేసుల్లో మూడేళ్ల వరకు జైలుతో పాటు జరిమానా కూడా విధించాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఒక వ్యక్తి లైంగిక ఉద్దేశంతో పిల్లలకు సంజ్ఞలు చేయడం, అభ్యంతర పదాలు వాడటం లాంటి లైంగిక వేధింపులు ఈ సెక్షన్ కిందికి వస్తాయని పేర్కొంది. ఈ కేసులనూ కాగ్నిజబుల్, నాన్ బెయిలబుల్ కేసులుగా నమోదు చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. ప్రస్తుతం ఐపీసీ కింద నమోదు చేస్తున్న ఇలాంటి కేసులను నాన్ కాగ్నిజబుల్, బెయిలబుల్‌గా పరిగణిస్తున్నారు. అలాగే మూడేళ్ల వరకు జైలు లేదా జరిమానా.. ఏదో ఒక శిక్ష ఖరారు చేస్తున్నారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా ఐలాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు భాస్కర్ ఓ కేసులో హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయమూర్తి ఆదేశం లేకున్నా తనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని, ఇలాంటి కేసుల్లో అనుమతి తప్పనిసరి అని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. కనుక తనపై నమోదు చేసిన చార్జిషీట్‌ను కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.సురేందర్.. పిటిషనర్, ఆయన తరఫు న్యాయవాది వాదనను తోసిపుచ్చారు. పిటిషన్ కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

ఈ ఏడాదిలో 73 కేసులు నమోదుచేసిన ఎన్‌ఐఏ



సాక్షి, హైదరాబాద్: జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) 2022లో దేశ వ్యాప్తంగా మొత్తం 73 కేసులు నమోదు చేసింది. గతేడాది 61 కేసులు నమోదు చేయగా, ఈ సారి ఎన్ఐఏ కేసుల సంఖ్యలో స్వల్ప పెరుగుదల నమోదైంది. ఈ మేరకు ఎన్ఐఏ శనివారం అధికారిక ప్రకటనలో గణాంకాలు వెల్లడించింది. ఎన్ఐఏ చరిత్రలో ఒక్క ఏడాదిలో 73 కేసుల నమోదు అనేది అతిపెద్ద సంఖ్య అని అందులో పేర్కొంది. జమ్మూకశ్మీర్, అసోం, బిహార్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌లో కలిపి జీహాదీ టెర్రర్ గ్రూపులకు సంబంధించి నమోదు చేసిన 35 కేసులు ప్రధానమైనవని నివేదికలో వెల్లడించింది. ఇవి కాకుండా టెర్రర్‌ఫండింగ్, నకిలీ నోట్ల ముద్రణ, స్మగ్లింగ్ సంబంధ కేసులున్నట్లు తెలిపింది. అన్ని కేసులతో కలిపి 456 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ ఏడాది నమోదు చేసిన మొత్తం కేసులకు గాను 59 కేసుల్లో 368 మందిపై ఎన్ఐఏ అధికారులు చార్జిషీట్లు నమోదు చేశారు. వీటిలో 38 కేసుల్లో కోర్టు తీర్పులు వెలువడ్డాయి. ఇందులో 109 మందికి కఠిన కారాగార శిక్ష, జరిమానా విధించారు. ఆరుగురికి జీవిత ఖైదు కూడా విధించినట్లు ఎన్ఐఏ నివేదిక వెల్లడించింది.

మూడు రెట్ల ఉత్పత్తి సాధించాం

సాక్షి, హైదరాబాద్: పోషకాహార ఉత్పత్తిలో టీఎస్ ఫుడ్స్ మూడు రెట్ల పురోగతి సాధించినట్లు తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ అన్నారు. టీఎస్ ఫుడ్స్ వార్షిక నివేదికపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు టీఎస్‌ఫుడ్స్ ఫ్యాక్టరీలో ఏటా 23వేల మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ ఉండేదని, ఇప్పుడు 60వేల మెట్రిక్ టన్నులను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగిందన్నారు. గతేడాదిలో ఆసియాలోనే అతిపెద్ద ఎక్స్ ట్రూడర్ ప్లాంట్‌ను రూ.42 కోట్ల ఖర్చుతో నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ ప్రాంగణంలో ప్రారంభించామని 18,404 అడుగుల స్థలంలో ఉన్న ఈ ప్లాంట్ ద్వారా గంటకు 4 టన్నుల ఉత్పత్తి జరుగుతుందన్నారు.

భళా చిత్రం.. కళా యజ్ఞం!

సోషల్ మీడియాలో ఆకట్టుకుంటున్న 'ఆర్ట్ చాలెంజ్'

- 21 రోజుల పాటు 21 అంశాలపై చిత్రాలు
- పాల్గొంటున్న వందల మంది చిత్రకారులు
- ఇందులో వచ్చిన ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఆర్ట్ ఎగ్జిబిషన్ పెడతామన్న నిర్వాహకులు





'కళాయజ్ఞ' ఆన్‌లైన్ చాలెంజ్‌లో కళాకారులు గీసిన చిత్రాలు

సాక్షి, హైదరాబాద్: అప్పుడే కుంచె పట్టడం మొదలుపెట్టినవారి నుంచి అలవోకగా కళాకృతులను సృష్టించే చిత్రకారులు. చూడగానే ఆకట్టుకునే, ఆలోచింపజేసే చిత్రాలు. ఓ సరికొత్త కళాయజ్ఞం. 21 రోజులపాటు రోజూ ఒక చిత్రాన్ని గీయాలంటూ ప్రముఖ చిత్రకారుడు యేలూరి శేషబ్రహ్మం ఇచ్చిన పిలుపునకు స్పందన ఇది. దేశంలోనే తొలిసారిగా ఫేస్‌బుక్ వేదికగా డిసెంబర్ 11న మొదలైన ఈ 'చాలెంజ్'శనివారం (31వ తేదీ)తో ముగిసింది. 400 మందికిపైగా చిత్రకారులు, వేలకొద్దీ చిత్రాలను గీసి ఈ 'కళాయజ్ఞం'లో పాల్గొన్నారు. ఇందులో పదుల సంఖ్యలో విదేశీ చిత్రకారులూ ఉండటం గమనార్హం.

ఆర్ట్ చాలెంజ్ లాంటిదే..

దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఈ '21 రోజుల కళా యజ్ఞ'.. సోషల్ మీడియా వేదికగా నడుస్తున్న పలు చాలెంజ్‌ల తరహాలో ఒక ఆర్ట్ చాలెంజ్ అని చెప్పొచ్చు. అయితే దాన్ని 'కళాయజ్ఞ'గా పేర్కొనడంతో మరింత భారతీయతను సంతరించుకుంది. నిర్వాహకులు ముందే ప్రకటించిన 21 అంశాలలో రోజుకొక అంశం చొప్పున సింగిల్ కలర్ లేక మోనోక్రోమ్ విధానంలో 21 రోజుల పాటు చిత్రాలు గీయడమే దీని లక్ష్యం. ప్రకటిత అంశాలన్నీ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, సామాన్య జనజీవన విధానాన్ని తెలిపేలా రూపొందించారు. దీనికోసం 'ఫేస్‌బుక్'లో ప్రత్యేకంగా ఒక గ్రూపును ఏర్పాటు చేశారు. అప్పుడప్పుడే కుంచె పట్టిన చేతుల నుంచి కళాత్మకంగా కుంచెను నాట్యమాడించే వారి వరకు ప్రతిఒక్కరూ అద్భుత కళాఖండాలను సృష్టిస్తున్నారు. ప్రొఫెషనల్ చిత్రకారులే కాక ఇల్లస్ట్రేటర్స్, కార్టూనిస్టులు, స్థపతులు, డిజైనర్లు ఇంకా అనేక రంగాలలో ఉండి అభిరుచితో చిత్రాలు గీసేవారు కూడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. డ్రాయింగ్స్, పెయింటింగ్స్, శాండ్ ఆర్ట్, ప్రింట్ మేకింగ్, గ్రానైట్ ఎచింగ్స్ ద్వారా కూడా చిత్రాలకు ప్రాణం పోస్తున్నారు.

హైదరాబాద్‌లో చిత్ర ప్రదర్శన

నిబంధనల మేరకు కళాయజ్ఞంలో పాల్గొన్న కళాకారుల నుంచి మంచి కౌశలం చూపిన 21 మందిని ఎంపిక చేయనున్నారు. జాతీయ స్థాయిలో పేరొందిన ప్రముఖ చిత్రకారులు ఐదుగురు న్యాయ నిర్ణేతలుగా ఉంటారు. ఎంపిక చేసిన అద్భుత చిత్రాలతో హైదరాబాద్‌లో 3 రోజులపాటు చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. కళాయజ్ఞంలో పూర్తిస్థాయిలో పాలుపంచుకోలేని ఔత్సాహిక కళాకారులకు గెస్ట్ ఆర్టిస్ట్‌గా కొన్ని చిత్రాలు గీసే అవకాశం కూడా కల్పిస్తున్నారు.



అనూహ్య స్పందన వస్తోంది

విదేశాలతో పోలిస్తే మన దగ్గర ఆర్ట్ చాలెంజ్‌లు అరుదు. అందుకే భారతీయ సంస్కృతి, సంప్రదాయాల థీమ్‌తో దీన్ని డిజైన్ చేశాం. పదుల సంఖ్యలో వస్తారనుకున్నాం. కానీ అనుకోని విధంగా భారీ స్పందన లభించింది. వందలాది మంది వర్క్స్ ఒకేరోజు చూసే అవకాశం కళాభిమానులకు కనువిందు చేస్తుంది. చిత్రకారులకు ఒక చక్కని సాధనలా కూడా ఉపకరిస్తుంది. ఇప్పటికే వేలాది చిత్రాలతో ఈ కార్యక్రమం కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీటిని 'BrahmamKalaYajna' ఫేస్‌బుక్ పేజీలో వీక్షించవచ్చు. -శేషబ్రహ్మం, ప్రముఖ చిత్రకారుడు

ఎంబీబీఎస్ సీట్లలో తెలంగాణ మేటి

- ప్రతి లక్ష జనాభాకు 19 సీట్లున్నాయి: మంత్రి హరీశ్
- 929 సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నియామకపత్రాలు అందజేత



సివిల్ అసిస్టెంట్ సర్జన్లతో మంత్రి హరీశ్‌రావు సెల్ఫీ

సాక్షి, హైదరాబాద్/మాదాపూర్: ఎంబీబీఎస్ సీట్ల విషయమై దేశంలోనే తెలంగాణ ముందువరుసలో ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. ప్రతి లక్ష జనాభాకు 19 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ తర్వాతి స్థానాల్లో కర్ణాటక(17), తమిళనాడు(15), గుజరాత్(10), మహారాష్ట్ర(9) సీట్లు ఉన్నాయన్నారు. తలసరి పీజీ సీట్లలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో ఉందని, ప్రతి లక్ష జనాభాకు 2.77 మంది పీజీ డాక్టర్లు తయారవుతున్నారని, అతి త్వరలో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ నిలుస్తుందని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖలో కొత్తగా నియమితులైన 929 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు మంత్రి హరీశ్ శనివారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలను అందించాలని, బదిలీల కోసం ప్రయత్నం చేయొద్దని కోరారు. 81 వేల నియామకాలు చేపడతామని ముఖ్యమంత్రి చెప్పారని, మీరే మొదటి రిక్రూట్‌మెంట్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి వైద్య, ఆరోగ్యశాఖలో ఇప్పటివరకు 21,202 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, మరో 10వేల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో కేవలం 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని, ఇప్పుడు 17కు చేర్చగలిగామని, ఎంబీబీఎస్ సీట్లను 6,615 సీట్లకు పెంచగలిగామని పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో ఏడాదికి 8 చొప్పున ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభిస్తామని, దీంతో ప్రతి జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేసినట్లు అవుతుందని అన్నారు. తల్లిజన్మ ఇస్తే.. పునర్జన్మ ఇచ్చే అవకాశం కేవలం డాక్టర్లకే ఉంటుందన్నారు.

గొప్ప డాక్టర్లుగా పేరుపొందాలి

గ్రామీణులకు, పేదలకు మంచి వైద్యం అందించి గొప్ప డాక్టర్లుగా పేరు పొందాలని, ప్రజల మన్ననలను పొందాలని మంత్రి హరీశ్ ఆకాంక్షించారు. మెడికల్ సర్వీసెస్‌లో తెలంగాణ మూడో స్థానంలో ఉందని నీతి ఆయోగ్ చెప్పిందని, దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణను నిలిపేందుకు అందరం కలిసి కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, డీపీహెచ్ శ్రీనివాసరావు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతామహంతి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు కార్యదర్శి గోపీకాంత్‌రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేమైనా బాహుబలి సినిమానా?

- ఎస్ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలకు ఇన్ని ఆంక్షలా?
- ప్రభుత్వం, టీఎస్ఎల్‌పీఆర్‌బీ బోర్డుపై కూనంనేని ఆగ్రహం
- చలో డీజీపీ ముట్టడికి యత్నించిన ఏఐవైఎఫ్ నేతలు, ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు



హిమాయత్‌నగర్ సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

హైదరాబాద్: ఈ బారు నుంచి ఆ బారుకు దూకడానికి ఇది బాహుబలి సినిమా కాదని, ఈ అభ్యర్థులేమీ సినిమా షూటింగ్‌లో పాల్గొనడం లేదంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎద్దేవా చేశారు. తప్పులతడకగా ఇచ్చిన ప్రశ్నలకు మార్కులను కలిపి కోర్టు తీర్పును గౌరవించాలంటూ ప్రభుత్వం, తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డ్(టీఎస్ఎల్‌పీఆర్‌బీ)కు కూనంనేని సూచించారు. శనివారం ఏఐవైఎఫ్ పిలుపుమేరకు ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల డీజీపీ కార్యాలయం ముట్టడి భగ్నమయ్యింది. అభ్యర్థులు ప్లకార్డులు చేతబూని బోర్డు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ర్యాలీగా ముట్టడికి ప్రయత్నిస్తున్న సమయంలో వీరందరినీ పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి నారాయణగూడ, అబిడ్స్, బేగంబజార్ పీఎస్‌లకు తరలించారు. మద్దతు తెలిపేందుకు వచ్చిన కూనంనేని మాట్లాడుతూ..గత 15 రోజులుగా న్యాయంకోసం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు, ఇతర ప్రజా సంఘాలు పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణం అభ్యర్థులకు న్యాయం చేయకపోతే మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

'అన్‌మ్యాన్డ్'.. సబ్‌స్టేషన్లు!

▶ మొదటి పేజీ తరువాయి

దాని నుంచి సరఫరా అవుతున్న విద్యుత్ తీరును నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. ఒకవేళ ఏదైనా ఫీడర్ ట్రిప్ అయితే వెంటనే సరిచేస్తుంటారు. అయితే ఒక్కో స్టేషన్‌లోని సిబ్బంది జీతాలన్నీ కలిపి రూ. లక్షల్లో ఉండటం, జీహెచ్ఎంసీ పరిధిలో వందలాది సబ్‌స్టేషన్లు ఉండటంతో ఈ లెక్కన టీఎస్ఎస్పీడీసీఎల్‌పై ప్రతి నెలా రూ. కోట్లలో ఆర్థిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో అందుబాటులోకి తెస్తున్న అన్‌మ్యాన్డ్ సబ్‌స్టేషన్లలో సిబ్బంది అవసరం ఉండదు. పూర్తిగా సాఫ్ట్‌వేర్ సాయంతో ఇవి పనిచేయనున్నాయి. విద్యుత్ సరఫరా రీడింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆటోమేటిక్‌గా నమోదు చేసుకోనున్నాయి. అలాగే ఫీడర్ పరిధిలో ఎక్కడ సమస్య వచ్చినా వాటంతట అవే పరిష్కరించనున్నాయి. ప్రతి 10-15 సబ్‌స్టేషన్ల పనితీరును ఒక అసిస్టెంట్ ఇంజనీర్ పర్యవేక్షిస్తే సరిపోనుంది. దీనివల్ల సంస్థపై ఆర్థికభారం గణనీయంగా తగ్గనుంది.

ఇప్పటికే సాంకేతిక సంస్కరణల బాట...

- విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు కాల్‌సెంటర్ నంబర్ 1912 ద్వారా అందే ఫిర్యాదును సంబంధిత సెక్షన్ అధికారికి పంపేందుకు 'సాసా' యాప్ వినియోగం. గతంలో కాల్ సెంటర్ ద్వారా ఒకే సమయంలో 30 కాల్స్ మాత్రమే రిసీవ్ చేసుకొనే అవకాశం ఉండగా ప్రస్తుతం ఏకకాలంలో 300 ఫిర్యాదుల స్వీకరణకు అవకాశం.
- 11 కేవీ, 33 కేవీ ఫీడర్లలో విద్యుత్ అంతరాయ పునరుద్ధరణకు కంప్యూటర్ ఆధారిత అవుటేజ్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఓఎంఎస్) వాడకం. దీని సాయంతో విద్యుత్ పునరుద్ధరణకు ఎక్కడికి, ఎందరు సిబ్బందిని పంపాలో ముందే గుర్తించే వీలు.
- సెల్ఫ్ మీటర్ రీడింగ్ యాప్ ద్వారా వినియోగదారుడే స్వయంగా ఇంట్లోని మీటర్‌లో నమోదైన రీడింగ్‌ను తీసి బిల్లు పొందే వెసులుబాటు.
- జీహెచ్ఎంసీ పరిధిలోని 226 సబ్‌స్టేషన్లు, 167 ఫీడర్లలో రియల్‌టైమ్‌లో విద్యుత్ గణాంకాల విశ్లేషణకు సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడా) సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి. క్షేత్రస్థాయి నుంచి ఫిర్యాదులు రాకపోయినా ఆటోమేటిక్‌గా సరఫరాను పర్యవేక్షించే వీలు. కరెంట్ పోయిన ప్రాంతాల వివరాల గుర్తింపు, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయడం ప్రత్యేకత. జీహెచ్ఎంసీ పరిధికే పరిమితమైన ఈ సేవలను 2023లో గ్రేటర్ శివారు ప్రాంతాలకు, ఆ తర్వాత ఇతర జిల్లాలకు ఈ సేవలను విస్తరించాలని సంస్థ నిర్ణయం.

ఎనిమిదేళ్లలో 34 అవార్డులు..



తెలంగాణ ఏర్పాటుకు ముందు పరిశ్రమలకు పవర్ హాలీడేస్ ఉండేవి. గృహాలకు తొమ్మిది గంటలు, రైతులకు ఆరు గంటలే విద్యుత్ అందేది. ప్రస్తుతం గృహ వినియోగదారులకే కాకుండా వ్యాపారులకు, రైతులకు, పరిశ్రమలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. వినియోగదారులకు విద్యుత్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మార్కెట్లోకి కొత్తగా వచ్చే సాంకేతికతను వినియోగిస్తున్నాం. ఫలితంగా ఈ ఎనిమిదేళ్లలో 34 జాతీయ అవార్డులు డిస్కంకు లభించాయి. ఇది గొప్ప అచీవ్‌మెంట్.

- రఘుమారెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ



గ్రేటర్ జిల్లాల పరిధిలో విద్యుత్ విస్తరణ ఇలా...

అంశం	2014	2022
400 కేవీ సబ్‌స్టేషన్లు	2	4
220 కేవీ సబ్‌స్టేషన్లు	10	22
132 కేవీ సబ్‌స్టేషన్లు	17	36
33/11 కేవీ సబ్‌స్టేషన్లు	337	480
డీటీఆర్‌లు	84,491	1,32,685
సర్కిళ్లు	6	9
డిమాండ్	1,200 మెగావాట్లు	2,600 మెగావాట్లు
వినియోగదారులు	38,16,211	56,36,444
సగటు వినియోగం	12,00 యూనిట్లు	2,126 యూనిట్లు

అతివలకు భరోసా

▶ మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ షీ-టీమ్స్‌కు వస్తున్న ఫిర్యాదుల్లో 60శాతం దాకా ఆన్‌లైన్ వేధింపులకు సంబంధించినవే ఉంటున్నాయి. శాంతిభద్రతల విభాగం, సైబర్ క్రైమ్ ఠాణాలకు వస్తున్న సైబర్ కేసుల్లోనూ వేధింపులకు సంబంధించినవే అధికంగా ఉంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే.. 2022లో సైబర్ నేరాల కేసులు 9,815 నమోదుకాగా.. వీటిలో సైబర్ వేధింపులకు సంబంధించినవి 1,118, అశ్లీల సందేశాలు పంపడానికి సంబంధించినవి 141 ఉన్నాయి. ఈ వేధింపులు, అశ్లీల సందేశాల కేసుల్లో బాధితులు మహిళలు, యువతులే. దీనికి తోడు ఇటీవలి కాలంలో ప్రేమ ముసుగులో జరిగే 'ఈ-నేరాలు' పెరిగిపోయాయి. వాటితో యువతులు, మహిళలు వ్యక్తిగతంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో..

సైబర్ వేధింపులు ఎదురైన బాధితులు నేరుగా షీ-టీమ్స్ వద్దకు రావాల్సిన అవసరం లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఫోన్, వాట్సాప్, ఫేస్‌బుక్.. ఇలాంటి మార్గాల్లోనూ ఫిర్యాదు చేయవచ్చని చెప్తున్నారు. బాధితుల వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సైబర్ షీ-టీమ్స్‌కు వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన అంశాలను దర్యాప్తు చేయడం, నిందితులను గుర్తించి పట్టుకోవడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతోపాటు ప్రత్యేక టూల్స్ వినియోగించనున్నారు. ఆయా అంశాల్లో నిష్ణాతులైన వారిని బృందాల్లో నియమించనున్నారు. అవసరమైతే డార్క్‌నెట్‌ను కూడా ఛేదించే నైపుణ్యమున్న ఎథికల్ హ్యాకర్ల సేవలను వినియోగించుకుంటారు. ఇప్పటికే సిటీ పోలీసు విభాగం మహేశ్ బ్యాంకు కేసు సహా పలు సైబర్ నేరాల దర్యాప్తు కోసం ఎథికల్ హ్యాకర్ల సేవలు వినియోగించుకుంది.

స్మార్ట్‌ఫోన్ కూడా చేటుకు కారణం!

ఒకప్పుడు ఫోన్ విలాసవస్తువు. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ నిత్యావసరంగా మారిపోయింది. ఇవి వచ్చాక ఎవరికి వారికి 'స్వేచ్ఛ' పెరిగింది. ఆకర్షణను ప్రేమగా భావిస్తున్న యువతులు అపరిచితులతోనూ హద్దులు దాటుతున్నారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత అంశాలను రికార్డు చేయడాన్నీ పట్టించుకోవడం లేదు. ఓ దశలో ఇవే వారి పాలిట శాపంగా మారుతున్నాయి. ఏటా నమోదవుతున్న సైబర్ నేరాల్లో ఈ తరహాకు చెందినవి పెద్ద సంఖ్యలో ఉంటున్నాయి. సైబర్ షీ-టీమ్స్ ఏర్పాటుతో పరిస్థితులు మారే అవకాశం ఉంది. - సైబర్ క్రైమ్ పోలీసులు



ఇంకా ఉంది (cartoon strip title lettering aside)

మనకు గ్రీటింగ్స్ చెప్పడానికి తెగ ఉవ్విళ్లూరుతున్నారు..!

ఏపీలో చకచకా గ్రూప్-1

సాక్షి, అమరావతి: ఏపీలో గ్రూప్-1 పోస్టుల నియామక ప్రక్రియను గతంలోలా న్యాయపరమైన వివాదాలకు తావులేకుండా కాలపరిమితిని నిర్ణయించుకొని ఏడాదిలోగా పూర్తి చేయనున్నట్లు ఏపీపీఎస్సీ చైర్మన్ డి.గౌతమ్ సవాంగ్ చెప్పారు. ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్లో 92 గ్రూప్ పోస్టులను పొందుపరిచినా, గత నోటిఫికేషన్లో భర్తీ కాని సుమారు 18 పోస్టులను క్యారీఫార్వర్డ్ కింద ప్రస్తుత నోటిఫికేషన్‌కు జోడించే అవకాశముందని ఆయన తెలిపారు. ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్, ఇంటర్వ్యూల వరకు ప్రతి ప్రక్రియను నిర్దిష్ట కాలపరిమితితో 2023 ఆగస్టు నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. జనవరి 8వ తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ (స్క్రీనింగ్ టెస్టు) నిర్వహిస్తామన్నారు. జనవరి ఆఖరులోగా ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. 2023 ఏప్రిల్ చివరిలో మెయిన్స్ నిర్వహించాలని భావిస్తున్నట్లు చెప్పారు. 2023 జూన్ ఆఖరు లేదా జూలై మొదటివారంలోపు ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఆగస్టు ఆఖరులోగా ఇంటర్వ్యూలను కూడా ముగించి పోస్టుల భర్తీని పూర్తి చేయాలని ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి సెప్టెంబర్‌లో గ్రూప్-1 పోస్టుల భర్తీకి మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశముందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్

సామాన్య భక్తులకే పెద్దపీట

తిరుమలలో వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు

- 10 రోజుల పాటు ఉత్తర ద్వార దర్శనం
- 2న స్వర్ణ రథోత్సవం.. 3న చక్రస్నానం



తిరుమల: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని టీటీడీ భారీ ఏర్పాట్లు చేసింది. సోమవారం రాత్రి ఒంటి గంట నుంచే శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. మొత్తం 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనుంది. శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న సామాన్యులకు పెద్దపీట వేస్తోంది. ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ పూర్తిగా రద్దు చేసింది. సప్తగిరులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. దాదాపు 12 టన్నుల పుష్పాలతో శ్రీవారి ఆలయం, అనుబంధ ఆలయాలను తీర్చిదిద్దారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తేనే ఆరు టికెట్లు, అధికారులకు నాలుగు టికెట్లను జారీ చేయనున్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం 20 మంది పైగా న్యాయమూర్తులు, పలువురు కేంద్ర మంత్రులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన 20 మంది మంత్రులు, 100 మందికి పైగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు వస్తున్నట్లు టీటీడీకి సమాచారం అందింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పది రోజులలో ఎనిమిది లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది.

విశిష్టం.. ఉత్తర ద్వారం

వేంకటాచల మహత్మ్యంలో ధనుర్మాసాన్ని దేవతల నెలగా పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున దేవతలు కొలువై ఉండే ఉత్తర ద్వారం గుండా స్వామి వారు వెలుపలికి వచ్చి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. అదే విధంగా శ్రీవారి గర్భాలయ ప్రాకారాన్ని స్పృశించే భాగ్యం భక్తులకు కలుగుతోంది. ఈ మార్గం ద్వారా శ్రీవారిని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఏకాదశి పర్వదినాన శ్రీవారు ప్రత్యేకంగా స్వర్ణ రథంపై మాడవీధుల్లో ఊరేగుతారు. ఇక ద్వాదశి పర్వదినాన వేకువజామున స్వామి వారి పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహిస్తారు.

మరిన్ని వార్తలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

ఏపీలో నేటి నుంచే రూ. 2,750 పింఛన్

సాక్షి, అమరావతి: కొత్త సంవత్సరంతో పాటే ఏపీలో లక్షలాది మంది అవ్వాతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్లలో కొత్త వెలుగులు వచ్చేశాయి. ఇప్పటి దాకా.. ప్రతి నెలా వీరు రూ.2,500 చొప్పున అందుకుంటున్న పింఛను డబ్బులు ఈ రోజు (జనవరి 1వ తేదీ) నుంచి ప్రతి నెలా రూ.2,750 చొప్పున అందుకుంటారు. మరోవైపు ఈ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 2,31,989 మందికి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జనవరి 1 నుంచి జరిగే పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి పండుగ వాతావరణంలో వారోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మండల, మున్సిపాలిటీల స్థాయిలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. జనవరి 3వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజమండ్రిలో పింఛను పెంపు వారోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

నూతన సంవత్సరం ప్రగతికి బాటలు వేయాలి



“నూతన సంవత్సరం 2023 సందర్భంగా రాష్ట్ర, దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు. గతాన్ని సమీక్షించుకుంటూ, వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ, భవిష్యత్తును అన్వయించుకుంటూ మన జీవితాలను మరింత గుణాత్మకంగా తీర్చిదిద్దుకోవడం ద్వారానే నూతనత్వం వస్తుంది. ఎన్నో అవాంతరాలు, వివక్షను ఎదుర్కొంటూ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానం అందరికీ ఆదర్శం. సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నా. నూతన సంవత్సరం అన్ని రంగాల్లో గుణాత్మక ప్రగతికి బాటలు వేయాలి. – **ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు**”

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేసుకోవాలి

ఈ కొత్త ఏడాదిలో రాష్ట్రంలోని యువత డ్రగ్స్, డ్రింక్స్ (మద్యం)కు దూరంగా ఉంటామని తీర్మానం చేసుకోవాలి. సిగరెట్ వంటి వ్యసనాలను వీలున్నంత మేరకు మానుకోవాలి. విదేశీ, విష సంస్కృతుల నుంచి బయట పడేందుకు ప్రయత్నించాలి. మనం దూరంగా ఉండటమేకాదు ఈ వ్యసనాలకు బానిసలవుతున్న వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించాలి. ఇందుకు కొత్త ఏడాది నాంది పలకాలి. – **టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**



మరో నాలుగు నోటిఫికేషన్లు.. 806 కొలువులు

- ఏడాది చివరిరోజున టీఎస్‌పీఎస్సీ ప్రకటనలు
- లెక్చరర్స్, ఏఎంవీఐ, లైబ్రేరియన్, అకౌంటెంట్ల పోస్టుల భర్తీ
- అన్నింటికీ జనవరిలోనే దరఖాస్తుల స్వీకరణ
- ఏఎంవీఐ పోస్టులకు ఏప్రిల్ 23న పరీక్ష

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల కొనసాగుతూనే ఉంది. ఏడాది చివరిరోజైన శనివారం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నాలుగు నోటిఫికేషన్లు ఇచ్చింది. కళాశాల విద్య కమిషనరేట్ పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్‌లతోపాటు ఇంటర్ విద్య విభాగంలో లైబ్రేరియన్ పోస్టులు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ పరిధిలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు, రవాణాశాఖ పరిధిలో అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కొలువులకు వేర్వేరు ప్రకటనలు జారీ చేసింది. ఇందులో అన్నిపోస్టులకు దరఖాస్తుల స్వీకరణ మొదలయ్యే తేదీలను కమిషన్ ప్రకటించింది. ఏఎంవీఐ పోస్టులకు ఏప్రిల్ 23న పరీక్ష ఉంటుందని.. మిగతావాటికి త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

రవాణాశాఖలో 113 ఏఎంవీఐ పోస్టులకు..

- రాష్ట్ర రవాణాశాఖ పరిధిలో 113 అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో మల్టీజోన్–1 పరిధిలో 54, మల్టీజోన్–2 పరిధిలో 59 పోస్టులు ఉన్నాయి.
- ఈ నెల 12వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.
- ఏప్రిల్ 23న రాత పరీక్ష ఉంటుంది. ఈ పోస్టులకు సంబంధించి పూర్తిస్థాయి నోటిఫికేషన్ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.
- వాస్తవానికి ఈ పోస్టులకు ఇదివరకే ప్రకటన జారీ చేసినా అభ్యర్థుల అర్హతల్లో మార్పులు చేయడంతో రద్దు చేశారు. తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేశారు.

పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ పరిధిలో..

పోస్టులు	ఖాళీలు
అకౌంట్స్ ఆఫీసర్ (యూఎల్‌బీ)	01
జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (యూఎల్‌బీ)	13
సీనియర్ అకౌంటెంట్ (యూఎల్‌బీ)	64
మొత్తం	78

దరఖాస్తులు: ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 11వ తేదీ సాయంత్రం 5గంటల వరకు..

ఇంటర్ విద్యాశాఖ పరిధిలో..

పోస్టులు (డిపార్ట్‌మెంట్)	ఖాళీలు
లైబ్రేరియన్ (ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్)	40
లైబ్రేరియన్ (టెక్నికల్ ఎడ్యుకేషన్)	31
మొత్తం	71

దరఖాస్తులు: ఈ నెల 21 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం 5గంటల వరకు.. ఈ ఏడాది మే లేదా జూన్‌లో ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు.

కళాశాల విద్య విభాగం పరిధిలో.. (అసిస్టెంట్ ప్రొఫెసర్లు)

సబ్జెక్టు	మల్టీజోన్-1	మల్టీజోన్-2	మొత్తం
ఇంగ్లిష్	11	12	23
తెలుగు	13	14	27
ఉర్దూ	01	01	02
సంస్కృతం	02	03	05
స్టాటిస్టిక్స్	09	14	25
మైక్రోబయాలజీ	01	04	05
బయోటెక్నాలజీ	02	07	09
అప్లైడ్ న్యూట్రీషన్	01	04	05
కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్	142	169	311
బిజినెస్ అడ్మినిస్ట్రేషన్	14	25	29
కామర్స్–బిజినెస్ అనలిటిక్స్ (స్పెషలైజేషన్)	04	04	08
డెయిరీ సైన్స్	05	03	08
క్రాప్ ప్రొడక్షన్	03	01	04
డేటా సైన్స్	06	06	12
ఫిషరీస్	03	00	03
కామర్స్– ఫారిన్ ట్రేడ్ (స్పెషలైజేషన్)	00	01	01
కామర్స్– ట్యాక్సేషన్ (స్పెషలైజేషన్)	02	04	06
ఫిజికల్ డైరెక్టర్	15	14	29
లైబ్రేరియన్	12	12	24

దరఖాస్తులు: ఈ నెల 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు.. (శాఖల వారీగా ఇచ్చే సమాచారం ఆధారంగా ఖాళీల్లో మార్పు ఉంటుంది. పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఈనెల 31న కమిషన్ వెబ్‌సైట్‌లో పెడతారు)

రేవంత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు టీపీసీసీ అధ్యక్షుడు, రేవంత్‌రెడ్డి శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2022 సంవత్సరంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు ప్రజల పక్షాన శ్రమించి పని చేశారని పేర్కొన్నారు, కొత్త ఏడాదిలో కూడా కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రానున్నది ఎన్నికల సంవత్సరం కాబట్టి మరింత పట్టుదలతో పని చేయాలని రేవంత్ కోరారు.

గ్రూప్‌-4లో 8,039 పోస్టులే!

మొదట టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన ఖాళీలు 9,168
30న అర్ధరాత్రి పెట్టిన నోటిఫికేషన్‌లో తగ్గిన పోస్టులు
పోస్టుల సమాచారం, రోస్టర్ ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్–4 ఉద్యోగాల భర్తీపై గందరగోళం మరింత పెరిగింది. ప్రకటించిన తేదీనాటికి పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో ఆందోళనలో ఉన్న అభ్యర్థులకు.. డిసెంబర్ 30న అర్ధరాత్రి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వెబ్‌సైట్లో పెట్టిన పూర్తిస్థాయి నోటిఫికేషన్‌లో పోస్టుల సంఖ్య తక్కువగా ఉండటం అయోమయంగా మారింది. నిజానికి డిసెంబర్ ఒకటిన టీఎస్‌పీఎస్సీ 9,168 గ్రూప్–4 పోస్టులను భర్తీ చేయనున్నట్టు ప్రకటించింది. కానీ 8,039 పోస్టులతోనే పూర్తిస్థాయి నోటిఫికేషన్ విడుదల చేయడం గమనార్హం.

వాయిదాతో గందరగోళం మొదలై..: టీఎస్‌పీఎస్సీ డిసెంబర్ ఒకటిన శాఖల వారీగా ఖాళీలను ప్రకటించింది. కేటగిరీల వారీగా పోస్టుల వివరాలతో డిసెంబర్ 23న పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఇచ్చి, దరఖాస్తుల స్వీకరణ ప్రారంభిస్తామని తెలిపింది. కానీ ఆ రోజున పూర్తిస్థాయి నోటిఫికేషన్ రాలేదు. దరఖాస్తుల స్వీకరణ చేపట్టలేదు. మరోవైపు ఇతర ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు విడుదల అవుతూ వచ్చాయి. దీనితో అభ్యర్థుల్లో గందరగోళం మొదలైంది. టీఎస్‌పీఎస్సీ 30న అర్ధరాత్రి దాటాక 8,039 ఖాళీలతో పూర్తి నోటిఫికేషన్‌ను వెబ్‌సైట్‌లో పెట్టి.. దరఖాస్తుల నమోదు ఆప్షన్‌ను ఇచ్చింది.

పంచాయతీరాజ్‌లో తగ్గిన పోస్టులు: టీఎస్‌పీఎస్సీ వెబ్‌నోట్‌లో ప్రకటించిన పోస్టులతో పోలిస్తే ఇప్పుడు 1,129 ఉద్యోగాలు తగ్గిపోయాయి. కొన్ని విభాగాల పోస్టుల సంఖ్యలో స్వల్పంగా మార్పులు జరిగినా.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో ఏకంగా 1,208 పోస్టులు తగ్గాయి. వాస్తవానికి గతేడాది సీఎం అసెంబ్లీలో వెల్లడించిన జాబితా ప్రకారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలో 1,245 ఖాళీలు ఉన్నాయి. ఇప్పుడు టీఎస్‌పీఎస్సీ పూర్తిస్థాయి నోటిఫికేషన్‌లో ఈ శాఖలో 37 పోస్టులు మాత్రమే చూపారు. మొత్తంగా 1,129 కొలువులు తగ్గాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన సమాచారం, రోస్టర్ వివరాలు ఇవ్వకపోవడంతో టీఎస్‌పీఎస్సీ ఆ మేరకు పోస్టులు తగ్గించి నోటిఫికేషన్ విడుదల చేసినట్టు అధికారవర్గాలు చెప్తున్నాయి. టీఎస్‌పీఎస్సీ ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.

కొత్త కొలువుల ఏడాది

▶ మొదటి పేజీ తరువాయి

ప్రకటనలు జారీ చేశాయి. తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామకాల బోర్డు 17,516 పోస్టులకు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 17,457 పోస్టులకు, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 7,320 పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చాయి. మరోవైపు గురుకుల విద్యాసంస్థల నియామకాల బోర్డు ద్వారా 12వేల ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు రానున్నాయి. వీటికితోడు ఉపాధ్యాయ పోస్టులు, యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి కూడా ప్రకటనలు వెలువడనున్నాయి. ఈ ఉద్యోగాలన్నింటి భర్తీకి 2023 సంవత్సరమే వేదిక కానుంది.

వరుసగా భర్తీ పరీక్షలు

ఇప్పటికే నోటిఫికేషన్లు వెలువడిన ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షలు నిర్వహించేందుకు నియామక సంస్థలు ఏర్పాట్లు చేస్తున్నాయి. పోలీసు ఉద్యోగాలకు వచ్చే ఏప్రిల్ లేదా మే నెలలో మెయిన్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది. గ్రూప్–1 మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితా త్వరలో వెలువడనుంది. వచ్చే మే తర్వాత మెయిన్ పరీక్షలు నిర్వహిస్తామని టీఎస్ పీఎస్సీ ఇప్పటికే సంకేతాలిచ్చింది. కొంత విరామమిచ్చి గ్రూప్–2,గ్రూప్–3, గ్రూప్–4పరీక్షలు నిర్వహించనున్నట్టు అంచనా. ఇదే సమయంలో ఇతర పోస్టులకు అర్హత పరీక్షలను కూడా నిర్వహించనుంది. గురుకుల పోస్టులకు సంబంధించి జనవరిలో ప్రకటనలు వెలువడితే.. జూన్ తర్వాత పరీక్షలు జరిగే అవకాశం ఉంటుందని అధికారవర్గాలు చెప్తున్నాయి.

నోటిఫికేషన్లు, పోస్టుల వివరాలివీ..

- తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామకాల బోర్డు(టీఎస్ఎల్‌పీఆర్‌బీ) 17,515 పోలీస్ కొలువులకు నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఇందులో 587 సబ్ ఇన్‌స్పెక్టర్, 16,929 కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. ఇప్పటికే ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహించిన బోర్డు.. దేహ దారుఢ్య పరీక్షలను నిర్వహిస్తోంది. ఈ పరీక్షలు పూర్తయిన తర్వాత మెయిన్ పరీక్షలను 2023 ఏడాది మధ్యలో నిర్వహించే అవకాశం ఉంది.
- టీఎస్‌పీఎస్సీ 2022లో 22 నోటిఫికేషన్లు ఇచ్చింది. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 కేటగిరీలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులతో పాటు ఇంజనీరింగ్ తదితర విభాగా ల్లో కలిపి 17,457 ఉద్యోగాలకు ప్రకటనలు విడుదల చేసింది. కీలకమైన గ్రూప్–1 మెయిన్స్ పరీ క్షలతోపాటు పలు కేటగిరీల్లో కొలువులభర్తీకి అర్హత పరీక్షలను నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.
- తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎంహెచ్ఎస్ఆర్‌బీ) మొత్తం 7,320 ఉద్యోగాలకు ప్రకటనలు జారీ చేసింది. ఇందులో సివిల్ అసిస్టెంట్ సర్జన్ 969, స్టాఫ్ నర్సులు 5,204, అసిస్టెంట్ ప్రొఫెసర్ కేటగిరీలో 1,147 పోస్టులు ఉన్నాయి. ఇప్పటికే సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఎంపిక దాదాపు పూర్తవగా.. మిగతా కేటగిరీల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.
- తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు(టీఆర్ఈఐఆర్‌బీ) సైతం గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో వివిధ కేటగిరీల్లో 12 వేల ఉద్యోగాల భర్తీకి ఏర్పాట్లు చేస్తోంది. త్వరలో కేటగిరీలవారీగా నోటిఫికేషన్లు విడుదల చేయనుంది. జనవరి ఆఖరుకల్లా అన్నిరకాల కొలువులకు ప్రకటనలు వెలువడనున్నట్టు అధికారులు చెప్తున్నారు. ఈ పోస్టులకు 2023 ఏడాదిలోనే అర్హత పరీక్షలు నిర్వహించనున్నారు.

బీఎస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో బీఎస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు యూనివర్సిటీ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ అనుమతితో బీఎస్సీ అనస్తీషియా టెక్నాలజీ, బీఎస్సీ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, బీఎస్సీ కార్డియాక్, కార్డియో వాస్క్యులర్ టెక్నాలజీ, బీఎస్సీ రెనాల్ డయాలిసిస్ టెక్నాలజీ, బీఎస్సీ ఆప్టోమెట్రీ, బీఎస్సీ రెస్పిరేటరీ థెరపీ టెక్నాలజీ, బీఎస్సీ న్యూరోసైన్స్ టెక్నాలజీ, బీఎస్సీ క్రిటికల్ కేర్ టెక్నాలజీ, బీఎస్సీ రేడియాలజీ, ఇమేజింగ్ టెక్నాలజీ, బీఎస్సీ ఆడియోలజీ, స్పీచ్ థెరపీ టెక్నాలజీ, బీఎస్సీ మెడికల్ రికార్డ్స్ సైన్సెస్, బీఎస్సీ న్యూక్లియర్ మెడిసిన్, బీఎస్సీ రేడియో థెరపీ టెక్నాలజీ తదితర నూతన కోర్సులను ఉంటాయని వివరించింది. గతంలో ఉన్న బీఎస్సీ (ఎంఎల్‌టీ) కోర్సుతో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన ఈ కోర్సులకు ఆదివారం నుంచి ఈనెల 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారని, మరిన్ని వివరాలకు www.knruhs.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

11 కరోనా కేసుల నమోదు

సాక్షి,హైదరాబాద్: రాష్ట్రంలో శనివారం 5,250 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా, వారిలో 11 మంది వైరస్ బారినపడ్డారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 8.41 లక్షలకు చేరింది. ఒక రోజులో 13 మంది కోలుకోగా, ఇప్పటి వరకు కోలుకున్న వారి సంఖ్య 8.37 లక్షలకు చేరింది.

రికార్డు సృష్టించిన ‘పీఎంబీజేపీ’

దేశవ్యాప్తంగా 9 వేల పీఎం జనౌషధి కేంద్రాలు..
2024కల్లా 10 వేల జనౌషధి కేంద్రాల ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు

సాక్షి, న్యూఢిల్లీ: బ్రాండెడ్ ఔషధాలకు పోటీగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన (పీఎంబీజేపీ) కొత్త రికార్డును సృష్టించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఉన్న 766 జిల్లాలకుగాను 743 జిల్లాల్లో, మొత్తం 9 వేలకు పైగా జనౌషధి కేంద్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం శనివారం వెల్లడించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో మొత్తం 142 జనౌషధి కేంద్రాలు ఏర్పాటు చేశామని, అత్యధికంగా నంద్యాల జిల్లాలో 12, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 చొప్పున ఉన్నాయని పేర్కొంది. అదే సమయంలో తెలంగాణలోని 33 జిల్లాల్లో మొత్తం 175 జనౌషధి కేంద్రాలు అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అందులో అత్యధికంగ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 22, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 18 చొప్పున ఏర్పాటు చేసినట్లు కేంద్ర రసాయనాల శాఖ పేర్కొంది. బ్రాండెడ్ ఔషధాల కంటే 50 నుంచి 90 శాతం తక్కువ ధర కలిగిన నాణ్యమైన అన్ని ఔషధాలను ప్రధానమంత్రి జనౌషధి కేంద్రాల ద్వారా అందించడం ద్వారా గత ఎనిమిదేళ్లలో సుమారు రూ.18 వేల కోట్లు ప్రజలకు ఆదా చేశామని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. నాణ్యమైన జనరిక్ మందులను అందరికీ అందుబాటు ధరల్లో అందించాలన్న లక్ష్యంతో పీఎంబీజేపీని 2008 నవంబర్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం 9వేల జనౌషధి కేంద్రాలు ఉన్నాయని, వచ్చే సంవత్సరం సంఖ్యను 10 వేలకు పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు కేంద్ర రసాయనాల శాఖ వెల్లడించింది.



ఆ తండ్రి మహిమ క్రీస్తును మరణం నుండి లేపినట్టుగానే, మనం కూడా జీవితపు కొత్తదనంలోకి నడకను సాగించవచ్చు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్యమాసం, తిథి: శు.దశమి రా.10.30 వరకు తదుపరి ఏకాదశి, నక్షత్రం: అశ్వని సా.4.36 వరకు, తదుపరి భరణి, వర్జ్యం: ప.12.34 నుండి 2.11 వరకు, తదుపరి రా.2.22 నుండి 4.01 వరకు, దుర్ముహూర్తం: సా.4.03 నుండి 4.49 వరకు, అమృతఘడియలు: ఉ.9.23 నుండి 11.01 వరకు.

సూర్యోదయం : 6.34
సూర్యాస్తమయం : 5.32
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నిర్మలా సీతారామన్ (ఆర్థిక మంత్రి)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఉదయం వాకిలి తెరవగానే ఒకేసారి ఆరు నవ్వు ముఖాలు! ఆరు పూల బొకేలు!!

"హ్యాపీ న్యూ ఇయర్ మేడమ్.."

సోమనాథన్, అనంత నాగేశ్వరన్, వివేక్ జోషీ, సంజయ్ మల్హోత్రా, తుహిన్ కాంత్ పాండే, అజయ్ సేథ్! బడ్జెట్ టీమ్ మొత్తం నార్త్ బ్లాక్ నుంచి నేనుంటున్న 15 సఫ్దర్‌జంగ్ రోడ్‌కి షిఫ్ట్ అయినట్లుగా అనిపించింది.

"రండి.. రండి. డోర్ బెల్ కొట్టాల్సింది కదా.." అని నవ్వుతూ లోపలికి ఆహ్వానించాను.

"మొదట అలానే అనుకున్నాం మేడమ్. తర్వాత అనిపించింది.. న్యూ ఇయర్ మీకోసం వేచి చూస్తే బాగుంటుంది కానీ, న్యూ ఇయర్ కోసం మిమ్మల్ని వెయిట్ చేయించడం ఏంటని..! అందుకే వచ్చే ముందు కాల్ చేయలేదు. వచ్చినా కాలింగ్ బెల్ కొట్టలేదు.." అన్నారు అనంత నాగేశ్వరన్!

పెద్దగా నవ్వాన్నేను.

నాగేశ్వరన్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్. నా అనుమానం.. అతడు తన కాలేజ్ రోజుల్లో అమ్మాయిల మీద అడపాదడపా కొన్ని సొగసైన కవితల్ని అల్లే ఉంటాడని. మనిషి కూడా ఒక సరళమైన కవితలా అనిపిస్తాడు!



"ఎలా ఉన్నారు మేడమ్?!".. అడిగారు వివేక్ జోషీ.

"ఫైన్ జోషీజీ, థ్యాంక్యూ.." అన్నాను.

జోషీ కొంచెం పెద్ద తరహా. ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రెటరీ. బడ్జెట్ ప్రిపేర్ చేస్తున్నప్పుడు మిగతా ఐదుగురూ బ్రేక్‌లోనైనా కాస్త నవ్వుతూ కనిపించేవారు. ఆయన మాత్రం.. ఆ టైమ్‌లో నవ్వడం పెద్ద ఆర్థిక నేరం అన్నట్లుగా ఉండేవారు. అక్టోబర్ 30న బడ్జెట్ మేకింగ్ మొదలైంది. అప్పట్నుంచీ జోషీ అలాగే ఉన్నారు. బహుశా ఫిబ్రవరి 1 వరకు ఆయన అలాగే ఉండొచ్చు.

"నిర్మలాజీ, మీరు ఎయిమ్స్‌లో అడ్మిట్ అయ్యారని తెలిసి దేశం యావత్తూ ఒక్కసారిగా ఊపిరి బిగబట్టింది. ఎయిమ్స్ నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిసి ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది. మధ్యలోని ఆ నాలుగు రోజులు.. మనవాళ్లకు నాలుగు చీకటి యుగాల్లా అనిపించాయి.." అన్నారు సోమనాథన్!

"ముందు టీ తీస్కోండి.." అన్నాను చిన్న నవ్వుతో ఆయన మాటను తప్పిస్తూ.

'మనవాళ్లు' అంటే ఆయన ఉద్దేశం.. బడ్జెట్ టీమ్. సోమనాథన్ ఫైనాన్స్ సెక్రెటరీ. టీమ్‌కి హెడ్‌లాంటి వారు కనుక ఆ చీకటి యుగాలలో తనను కలుపుకున్నట్లు లేరు.

"సోమనాథన్‌జీ.. నేను పక్కన లేనందుకు నార్త్‌బ్లాక్‌లో మనవాళ్లకు చీకటి యుగంలా అనిపిస్తే, మనవాళ్లు నా పక్కన లేనందుకు ఎయిమ్స్‌లో నాకు చీకటి యుగంలా అనిపించాలి కదా.. చెప్పండి. బ్రేక్‌ఫాస్ట్‌లోకి ఏం తెప్పించమంటారు?" అన్నాను నవ్వుతూ.

ఆ మాటకు అజయ్ సేథ్, తుహిన్ కాంత్, సంజయ్ మల్హోత్రా ఒకేసారి నవ్వారు. "ఎంతైనా బడ్జెట్ టైమ్‌లో మీరు పక్కనే ఉంటే ఆ ధీమానే వేరు కదా మేడమ్.." అన్నారు. అజయ్ ఎకనమిక్ అఫైర్స్ సెక్రెటరీ. తుహిన్ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ సెక్రెటరీ. సంజయ్ రెవిన్యూ సెక్రెటరీ.

"ఇంకా నెల రోజులు ఉంది కదా.. మండే నుంచి మీ ధీమా మీతోనే ఉంటుంది లెండి.." అన్నాను నవ్వుతూ.

'వెల్కమ్ మేడమ్‌జీ' అంటూ అంతా క్లాప్స్ కొట్టారు.

"మరి ప్రజలకు మనమేం ధీమా ఇవ్వబోతున్నాం?" అని టీమ్‌ని అడిగాను.

"మేజీ.. ఒక హ్యాపీ న్యూ ఎకనమిక్ ఇయర్?!" అని నవ్వారు నాగేశ్వరన్.

"మన బడ్జెట్ కంటే ముందు తన బడ్జెట్ క్వొశ్చనీర్‌ని చిదంబరం రెడీ చేసుకుంటున్నారట మేడమ్! సుబ్రహ్మణ్యస్వామి అయితే ఆర్థికమాంద్యం సెకండ్ వేవ్ రాబోతోందని ప్రజలందరికీ ఫోన్‌లు చేసి చెబుతున్నారు.." అన్నారు తుహిన్ కాంత్.

"ఫస్ట్ వేవ్ ఎప్పుడొచ్చి వెళ్లిందట తుహిన్! నేను హాస్పిటల్‌లో ఉన్నప్పుడా?" అన్నాను.

నవ్వుల వేవ్‌తో మా న్యూ ఇయర్ మొదలైంది.

న్యూఇయర్ 'ఆయుధ పూజ'





జనతంత్రం

వర్ధెల్లి మురళి

అర్జునా... జాగ్రత్త!

ఏకలవ్యుల బొటనవేళ్లు ఇక మీదట తెగిపోవడం లేదు. వారి వింటి నారి ఝుంకారాన్ని విని ఝడుసుకోకు.

సూతపుత్ర కర్ణుడి దివ్యాస్త్రాలు పనిచేయకుండా ఏ పరశురాముడూ ఇప్పుడు శపించలేదు. నీ అరివీరుని ధనుష్టంకారానికి అదిరిపడకు.

ఆయుధమే కదా విజేత ఎవరో విజితుడెవరో నిర్ణయించేది! ఆయుధ ప్రయోగ మంత్రమే కదా విజేతల విజయ రహస్యం! అది దేశాల మధ్య యుద్ధమైనా, సమాజంలోని భిన్నవర్గాల పోరాటమైనా... ఆయుధమే గెలుపు తులాభారం. కేవలం నాలుగైదు దేశాలు ప్రపంచ రాజ్యాలన్నిటిపై పెత్తనం చేసి వలసపాలన స్థాపించగలిగింది ఆయుధ బలంతోనే. నూటికి ఎనభై మంది పేద ప్రజల జీవితాలతో పిడికెడుమంది శ్రీమంతులు యథేచ్ఛగా ఆటలాడుతున్నదీ సాయుధ గర్వంతోనే!

మారుతున్న కాలంతోపాటు ఆయుధం కూడా తన రూపును మార్చుకుంటున్నది. ఒకనాడది తుపాకీ కావచ్చు. తుపాకుల్లో శ్రేష్ఠమైనదీ కావచ్చు. క్రమంగా విజ్ఞానమే ఆయుధంగా మారుతున్నది. ఆయుధం పుస్తక రూపాన్ని కూడా సంతరించుకున్నది. ఆ పుస్తకం కాలానికి తగినట్టు కంప్యూటర్ అవతారమెత్తుతున్నది. సాంకేతిక నైపుణ్యాన్ని ఆవాహన చేసుకుంటున్నది. ఆ చదువే ఇప్పుడు పరమాయుధం. చదువే ఇప్పుడు పాశుపతాస్త్రం. చదువే ఇప్పుడు నారాయణాస్త్రం. చదువే ఇప్పుడు బ్రహ్మాస్త్రం!

కాలంతోపాటు నడిపించే ఇంగ్లిషు మీడియం చదువు శ్రీమంతుల కుటుంబాలకే పరిమితం కావడం అన్యాయం కాదా? కాలాన్ని శాసించే కంప్యూటర్ చదువు వారి గుప్పిట్లోనే బందీ కావడం సామాజిక దోపిడీ కాదా? నిరుపేదల బిడ్డలు వసతుల్లేని బడుల్లో అరకొర అక్షర జ్ఞానంతో ఇంకెన్నాళ్లు వెనకబాటుతనాన్ని దిద్దుకుంటూనే ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడీ దుర్నీతికి సంకెళ్లు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విప్లవదీక్షతో ప్రభుత్వ బడుల స్వరూప స్వభావాలను మార్చివేసింది. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా పేదబిడ్డల చేతికి ట్యాబ్‌లను అందజేస్తున్నది. కేవలం ట్యాబ్‌లే కాదు సుమా! అత్యంత ఆధునికంగా ఆడియో విజువల్ బోధనా పద్ధతులు మేళవించిన బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లవి.

ఆ పెట్టెలో శస్త్ర సంధాన మంత్రోపదేశం ఉన్నది. అర్జునుడి చెవిలో ద్రోణాచార్యుడు చెప్పిన విలువిద్యా రహస్యం ఇక ఏకలవ్యులకు కూడా వినబడబోతున్నది. డిజిటల్ డివైడ్ అంతం కానున్నది. అక్షర పెత్తందారీతనానికి తెరపడబోతున్నది. సాంకేతిక దోపిడీకి చరమగీతం పాడే సమయం ఆసన్నమవుతున్నది. అదిగో ఈ ఫోటోలోని బాలిక పరవశాన్ని చూడండి. ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌ను అపురూపమైన ఆయుధంగా భావించి ముద్దాడుతున్న ఆ బాలిక స్పందన చూడండి. పద్మవ్యూహ చక్రబంధంలో అభిమన్యుని ఇరికించిన కురువీరులు అధర్మ యుద్ధంతో అతడిని నిరాయుధునిగా మార్చినప్పుడు... ఏ అదృశ్యశక్తో అతడి చేతికి ధనుర్బాణాలను అందజేస్తే స్పందన ఎలా ఉండేదో?... ఈ ఏకలవ్యుల స్పందన కూడా అలాగే ఉన్నది. చేతికందిన విల్లంబుల్ని ఎక్కుపెట్టడానికి వారు సిద్ధపడుతున్నారు. చేప యంత్రాలను కొట్టడానికో, చెట్టుమీదున్న పిట్ట కన్నును పొడవడానికో వారు పరిమితం కాబోరు. ఈ లోకపు వెలుగుల్ని దిగంతాల దాకా మండించగల విలుకాళ్లవుతారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు వర్గపోరాటం (క్లాస్ వార్) నడుస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. నిజమే ఇప్పుడిక్కడ స్పష్టమైన వర్గ విభజన ఏర్పడుతున్నది. పేదలంతా ఒకవైపు సమీకృతమవుతున్నారు. సంపన్నవర్గ ప్రయోజనాన్ని కాంక్షించే వారంతా ఒకవైపునకు కదులుతున్నారు. పేదవర్గాల ప్రజలందరికీ సమానావకాశాలు లభిస్తే, అవకాశాలను అందిపుచ్చుకోగల నైపుణ్యాన్ని ఆ వర్గాలు సంతరించుకుంటే సంపన్నుల పెత్తందారీతనానికి సవాల్ ఎదురౌతుంది. సహజ వనరులపై, రాజకీయ, ఆర్థిక రంగాలపై వారికి ఉన్న పట్టు సడలుతుంది. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు హామీ ఇచ్చింది కేవలం రాజకీయ ప్రజాస్వామ్యం మాత్రమే కాదు. ఆర్థిక ప్రజాస్వామ్యం, సామాజిక ప్రజాస్వామ్యం కూడా. ఈ ప్రజాస్వామ్యాలు విస్తృతమవుతున్న కొద్దీ పేదవర్గాలు అదే నిష్పత్తిలో సాధికారతను సాధిస్తాయి. ఇది మౌలిక సూత్రం. అందువల్లనే ప్రజాస్వామ్యం విస్తృతమవడానికి పెత్తందారీ వ్యవస్థ ఇచ్ఛగించదనే సంగతి మనందరికీ తెలిసిన సత్యమే. రాజ్యాంగం కల్పించిన అవకాశాలను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న కారణంగానే ఇప్పుడు రాష్ట్రంలో వర్గపోరాటం అనివార్యమయ్యే పరిస్థితి నెలకొన్నది.

పెత్తందారీ వ్యవస్థ వేయిచేతుల కార్తవీర్యార్జునుడి లాంటిది. ఏకకాలంలో ఐదువందల బాణాలను వివిధ లక్ష్యాల పైకి ప్రయోగించగలదు. మనం ఏం తింటే రైటు? ఎప్పుడు పడుకుంటే రైటు? సంప్రదాయాలేమిటి? ఆచారాలేమిటి? వగైరా వ్యక్తిగత విషయాలను కూడా కట్టుబాట్ల పేరుతో పెత్తందారీ వ్యవస్థ నిర్దేశిస్తుంది. ఏది న్యాయం? ఏది ధర్మం? ఏది అభివృద్ధి? ఏది అరాచకం? అనే విషయాలను ఈ వ్యవస్థ తన

ఆ పెట్టెలో శస్త్ర సంధాన మంత్రోపదేశం ఉన్నది. అర్జునుడి చెవిలో ద్రోణాచార్యుడు చెప్పిన విలువిద్యా రహస్యం ఇక ఏకలవ్యులకు కూడా వినబడబోతున్నది. డిజిటల్ డివైడ్ అంతం కానున్నది. అక్షర పెత్తందారీ తనానికి తెరపడబోతున్నది. సాంకేతిక దోపిడీకి చరమగీతం పాడే సమయం ఆసన్నమవుతున్నది. అదిగో ఈ ఫోటోలోని బాలిక పరవశాన్ని చూడండి. ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌ను అపురూపమైన ఆయుధంగా భావించి ముద్దాడుతున్న ఆ బాలిక స్పందన చూడండి. పద్మవ్యూహ చక్రబంధంలో అభిమన్యుని ఇరికించిన కురువీరులు అధర్మ యుద్ధంతో అతడిని నిరాయుధునిగా మార్చినప్పుడు... ఏ అదృశ్యశక్తో అతడి చేతికి ధనుర్బాణాలను అందజేస్తే స్పందన ఎలా ఉండేదో?... ఈ ఏకలవ్యుల స్పందన కూడా అలాగే ఉన్నది. చేతి కందిన విల్లంబుల్ని ఎక్కుపెట్టడానికి వారు సిద్ధపడుతున్నారు. చేప యంత్రాలను కొట్టడానికో, చెట్టుమీదున్న పిట్ట కన్నును పొడవడానికో వారు పరిమితం కాబోరు. ఈ లోకపు వెలుగుల్ని దిగంతాల దాకా మండించగల విలుకాళ్లవుతారు.

వేయిబాహువుల ద్వారా వెల్లడి చేస్తుంది. దీన్నే మనం ఆధిపత్య భావజాలం అంటున్నాము. దాన్ని మనం నమ్మాలి. సేవ్ డెమోక్రసీ పేరుతో హఠాత్తుగా విజయవాడలో ఒక మీటింగ్ జరుగుతుంది. పెత్తందారీ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేస్తుంది. దానికి జనసేనతోపాటు కమ్యూనిస్టు పార్టీలు రెండూ హాజరవుతాయి. పీపుల్స్ డెమోక్రసీ (జనతా ప్రజాస్వామ్యం) పేరుతో జాతీయ అధికార పత్రికను నడుపుతున్న రాజకీయ పార్టీ ఈ హెజిమోనిక్ డెమోక్రసీ (పెత్తందారీ ప్రజాస్వామ్యం) సమావేశానికి హాజరు కావడం విచిత్రం. అదే పెత్తందారీ కార్తవీర్యార్జునుడి ప్రత్యేకత.

అదే విజయవాడలో అసందర్భంగా ప్రపంచ తెలుగు రచయితల సభ జరుగుతుంది. ఆ సభలోని వక్తలంతా తెలుగు భాష ప్రాచుర్యంపైన కాకుండా ఇంగ్లిష్ మీడియం బోధనపైన దాడిని ఎక్కుపెడతారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఇంగ్లిష్ మీడియం బోధనను ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశపెట్టిన తర్వాత తెలుగుదేశం పార్టీ, ఎల్లో మీడియా వ్యతిరేకించాయి. కానీ ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో తోక ముడిచాయి. పొలిటికల్ ఫ్రంట్‌లో కాల్పుల విరమణ ప్రకటించి ఇప్పుడు కల్చరల్ వార్ ఫ్రంట్‌ను ఓపెన్ చేశాయన్నమాట. పొలిటికల్ పార్టీ చేతికి మట్టి అంటకుండా ఆధిపత్య భావజాలం ద్వారా సంస్కృతి పేరుతో కొన్ని మెదళ్లనయినా కలుషితం చేయడమన్నమాట.

మన పెత్తందారీ వర్గం చెప్పుచేతల్లోనే సినిమా రంగం కూడా ఉన్నదనే విషయం అందరికీ తెలిసిందే. చంద్రబాబు నాయుడు బామ్మర్ది, ప్రసిద్ధ నటుడైన బాలయ్య షో ఒకటి నడుస్తున్నది. ఆ షోలో అతిథిగా చంద్రబాబు పాల్గొన్నారు. చంద్రబాబు చేసిన వెన్నుపోటు మహాపాతకంపై పసుపునీళ్లు చల్లి ప్రక్షాళన చేసే ప్రయత్నం ఆ షోలో చేశారు. ఒకరినొకరు ద్వేషించుకునే చరిత్ర ఉన్న నటులంతా కడుపులో కత్తులు దాచుకొని కౌగిలింతలు ప్రదర్శించడాన్ని ఈ షో ద్వారా జనం వింతగా చూస్తున్నారు. మేమంతా ఒక్కటే, పెత్తందారీ వ్యవస్థకు ప్రమాదం ఏర్పడితే ఒక్కటిగా కదులుతామనే సందేశాన్ని ఇవ్వడానికి ఈ షోను వాడేస్తున్నారని అర్థమవుతున్నది. పైన పేర్కొన్న మూడు దృష్టాంతాలు దేనికవే యథాలాపంగా జరిగినవి కావు. ఇవన్నీ పేద ప్రజల సాధికారత ఉద్యమానికి వ్యతిరేకంగా, వారికి స్ఫూర్తిగా నిలబడిన వైఎస్ జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన బాణాలే. మూడు విషయాలనే మనం చర్చించుకున్నాము. కానీ పెత్తందారీ కార్తవీర్యార్జునుడికి వేయి చేతులు, వేయి కుంపట్లను రాజేస్తూనే ఉంటాడు. వాటి లక్ష్యం మాత్రం ఒకటే.

సాధారణ ప్రజలను, మర్మం తెలియని కొందరు మేధావులను బోల్తా కొట్టించడానికి అభివృద్ధి అనే పాచికను ప్రయోగించడం పెత్తందారీ ప్రతినిధులకు అలవాటుగా మారింది. తెలుగుదేశం పార్టీ నగ్నదేహం మీద ఒక దేవతా వస్త్రాన్ని కప్పి దాన్నే అభివృద్ధిగా ప్రచారం చేసుకోవడం చాలామందికి తెలిసిన విషయమే. అభివృద్ధి అంశంపైన అర్థవంతమై చర్చకు సిద్ధపడితే ఈ ప్రతినిధులు తోక ముడవడం ఖాయం. వీరి అభివృద్ధి అంకంలో మొదటిది అమరావతి ప్రస్తావన. అమరావతిలో అభివృద్ధి ఆగిపోయిందని, దాని వెనకున్న లక్షల కోట్ల స్కామ్‌ను దాచే ప్రయత్నం చేస్తారు. రాజధానే లేని అభివృద్ధి ఏమిటని ప్రశ్నిస్తారు. పల్లెపల్లెనా, వీధివీధినా వెలసిన పదిహేను వేల రాజధానులు (సెక్రటేరియట్‌లు) ఆంధ్రదేశాన్ని పరిపాలిస్తుండగా రాజధాని లేదనే ఆక్రోశమేమిటి? ఈ పదిహేను వేల రాజధానులు జనతా ప్రజాస్వామ్యానికి కొలమానాలైతే, బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి వీల్లేని అమరావతి పెత్తందారీ ప్రజాస్వామ్యానికి నిదర్శనం.

మూడున్నరేళ్ల కింద మన ఊరు ఎలా ఉన్నది? ఇప్పుడెలా ఉన్నది? పెత్తందారీ ప్రతినిధులు ఎవరైనా సరే గ్రామ చావడిలో కూర్చొని చర్చించడానికి సిద్ధమా? మండల కేంద్రానికి వెళ్లే అవసరం లేకుండానే సొంత ఊరిలోనే అన్ని వ్యవహారాలు నడిపిస్తున్న సెక్రటేరియట్. అక్కడ ఒక్క రూపాయి లంచమడగని

సాధారణ ప్రజలను, మర్మం తెలియని కొందరు మేధావులను బోల్తా కొట్టించడానికి అభివృద్ధి అనే పాచికను ప్రయోగించడం పెత్తందారీ ప్రతినిధులకు అలవాటుగా మారింది. తెలుగుదేశం పార్టీ నగ్నదేహం మీద ఒక దేవతా వస్త్రాన్ని కప్పి దాన్నే అభివృద్ధిగా ప్రచారం చేసుకోవడం చాలామందికి తెలిసిన విషయమే. అభివృద్ధి అంశంపైన అర్థవంతమైన చర్చకు సిద్ధపడితే ఈ ప్రతినిధులు తోక ముడవడం ఖాయం. వీరి అభివృద్ధి అంకంలో మొదటిది అమరావతి ప్రస్తావన. అమరావతిలో అభివృద్ధి ఆగిపోయిందని, దాని వెనకున్న లక్షల కోట్ల స్కామ్‌ను దాచే ప్రయత్నం చేస్తారు. రాజధానే లేని అభివృద్ధి ఏమిటని ప్రశ్నిస్తారు. పల్లెపల్లెనా, వీధివీధినా వెలసిన పదిహేను వేల రాజధానులు (సెక్రటేరియట్‌లు) ఆంధ్రదేశాన్ని పరిపాలిస్తుండగా రాజధాని లేదనే ఆక్రోశమేమిటి? ఈ పదిహేను వేల రాజధానులు జనతా ప్రజాస్వామ్యానికి కొలమానాలైతే, బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి వీల్లేని అమరావతి పెత్తందారీ ప్రజాస్వామ్యానికి నిదర్శనం.

కొత్త మార్పు. ఊళ్లో విలేజ్ క్లినిక్. అక్కడ ఎల్లవేళలా సిద్ధంగా ఉండే మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి టెలిమెడిసిన్ ద్వారా అందుబాటులో డాక్టర్. కొత్తగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం. ఈ ఫ్యామిలీ డాక్టర్ క్రమం తప్పకుండా మన ఊరికి వచ్చే డ్యూటీ.

ప్రతి గ్రామ పంచాయతీలో రైతు భరోసా కేంద్రం. అక్కడ అందుబాటులో వ్యవసాయ – ఉద్యానవన శాఖలకు సంబంధించిన అసిస్టెంట్లు. బ్యాంకింగ్ కరస్పాండెంట్లు. బుక్‌చేసిన 24 గంటల్లో సర్టిఫైడ్ ఎరువులు, విత్తనాలు అందజేసే కియోస్కులు. వ్యవసాయ పనిముట్లు అద్దెకిచ్చే కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు... ఇవన్నీ ఊరికి ఎప్పుడొచ్చాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఉన్నదా? శిథిలమైపోయిన బడి 'నాడు–నేడు' తర్వాత కొత్త కాంతులు పూస్తున్న వైనం మన కళ్లముందే కనిపిస్తున్నది. బడికెళ్లే పిల్లలకు యూనిఫామ్, బూట్లు, బెల్ట్, బ్యాగ్, పుస్తకాలు ... ఇలా అవసరమైనవన్నీ ప్రభుత్వం సమకూర్చుతున్న వైనం... పిల్లల్ని బడికి పంపినందుకు అమ్మఒడిలో ఏటా పదిహేను వేలు. పెద్దక్లాసుల పిల్లలకు విద్యాదీవెన, వసతి దీవెన. బీదా–బిక్కి తేడా లేకుండా రాబోయే తరం మొత్తంగా నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకున్నది. ఇవి కావా అభివృద్ధి రూపాలు?

విద్యారంగానికి సంబంధించి చంద్రబాబు హయాంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో 18వ ర్యాంకులో ఉండగా ఇప్పుడు 4వ స్థానానికి ఎగబాకినట్టు ఇండియా టుడే నివేదిక వెల్లడించింది. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్)పై ప్రధానమంత్రి ఆర్థిక సలహా కమిటీ ఇచ్చిన నివేదికలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నట్టు వెల్లడించారు. విద్యారంగంలో ఏపీని ఆదర్శంగా తీసుకోవాలని కూడా ఇతర రాష్ట్రాలకు సూచించారు. పరిశ్రమలు కొత్తవి రావడం లేదనే విషప్రచారం యెల్లో మీడియాలో తరచూ చూస్తున్నాము. ఈ మూడున్నరేళ్లలో 108 భారీ, అతిభారీ యూనిట్లు ఉత్పత్తిని ప్రారంభించాయి. వీటిద్వారా 75 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 60 వేల మందికి ఈ పరిశ్రమల్లో ఉద్యోగాలొచ్చాయి. ఈ కేటగిరీలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఏటా సగటున 11 వేల కోట్ల పెట్టుబడులు వస్తే, ఇప్పుడు మూడున్నరేళ్లలో రెండేళ్లను కరోనా కోసేసినప్పటికీ సగటున ఏటా 13 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఇవన్నీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ లెక్కలు.

సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు 2019 నాటికి ఒక లక్షా ఐదువేల యూనిట్లు ఉంటే ఈ మూడున్నరేళ్లలో వంద శాతానికి పైగా పెరిగి 2,13,826కు చేరుకున్నాయి. ఈ యూనిట్ల ద్వారా పది లక్షల మందికి కొత్తగా ఉపాధి లభించింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్స్ వెల్లడించిన గణాంకాలు ఇవి. 30 వేల కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, తొమ్మిది ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కాబోతున్నాయి. సముద్ర తీర ప్రాంత అభివృద్ధి కొత్త పుంతలు తొక్కబోతున్నది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న పద్నాలుగేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పడలేదు. మూడున్నరేళ్ల కాలంలో వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని తలకెత్తుకున్నారు. ఈ సంవత్సరం అందులో ఐదు కళాశాలలు ప్రారంభం కానున్నాయి. ఇప్పుడు చెప్పండి ఎవరు అభివృద్ధి ప్రదాత? ఎవరు విజినరీ?

కాకపోతే నిరుపేదల సాధికారతకూ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు వైఎస్ జగన్ కృషి చేస్తున్నారు. ఈ కర్తవ్యాన్ని రాజ్యాంగబద్ధ ధర్మంగా ఆయన పరిగణిస్తున్నారు. రాజ్యాంగ యంత్రాంగాన్ని ఇంతకాలంగా అదుపులో పెట్టుకున్న పెత్తందారీ వర్గాలకు ఇది సహించడం లేదు. అందుకే పేదవర్గాల మీద పెత్తందారీ వర్గాలు యుద్ధాన్ని ప్రకటించాయి. పేదవర్గాలకు దన్నుగా నిలబడి వైఎస్ జగన్ ప్రభుత్వం మీద విష రసాయనాల దాడికి పూనుకుంటున్నాయి. ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు పేద వర్గాలు సమాయత్తమవుతున్నాయి. ఈ నూతన సంవత్సరం ప్రభవించే వేళ ఆ వర్గాల ప్రజలు 'ఆయుధ పూజకు' సిద్ధపడుతున్నారు. కార్తవీర్యార్జునుడి వేయి చేతులనూ భార్గవ రాముడు ఒక్క గొడ్డలి వేటుతో నరికేశాడు. పేదవర్గాల ప్రజలు చైతన్యమనే ఆయుధాన్ని విసిరితే పెత్తందార్ల సహస్ర బాహువులూ తెగిపడక తప్పదు.

vardhelli1959@gmail.com

'భీమా కోరేగావ్' స్ఫూర్తితో పోరాడుదాం!

కుల వ్యవస్థ దుర్మార్గపు అణచివేత, వివక్ష, అంటరాని తనం నుండి విముక్తి పొందడానికి మహార్ పీడిత కులానికి చెందిన ఐదు వందలమంది సైనికులు 1818 జనవరి ఒకటవ తేదీ నాడు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున రెండవ బాజీరావు పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారు. ఈ విజయానికి సూచనగా అప్పటి బ్రిటిష్ గవర్నమెంట్ కోరేగావ్ వద్ద మహార్ అమరవీరుల స్థూపాన్ని నిర్మించి, ఆ స్థూపంపై యుద్ధంలో చనిపోయిన 22 మంది మహార్ వీరుల పేర్లను చెక్కించారు. భీమా నది ఒడ్డున నిర్మించిన మహార్ వీరుల స్మారక విజయ స్తంభాన్ని 1927లో డాక్టర్ అంబేడ్కర్ సందర్శించే వరకు భీమా కోరేగావ్ చరిత్ర... స్వతంత్ర పోరాటం పేరుతో వక్రీకరణకు గురైంది. అక్కడ జరిగిన యుద్ధం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దురాక్రమణకు వ్యతిరేకంగా మరాఠాలు చేసిన స్వాతంత్ర్య పోరాటంగా కుహనా చరిత్రకారులు చిత్రించారు.

నిజానికి చరిత్ర లోతుల్లోకి తొంగిచూస్తే... మహార్ వీరులు ఆ యుద్ధంలో తమ పట్ల పీష్వాలు అనుసరిస్తున్న అంటరానితనం, అణచివేతలకు వ్యతిరేకంగా... తమ విముక్తి కొరకే పాల్గొన్నారనేది వాస్తవం. అంబేడ్కర్ భీమాకోరేగావ్ వద్ద విజయాన్ని మరాఠా పీష్వాల రాజ్యంలో 'బ్రాహ్మణీయ అణచివేతపై దళిత ఆత్మగౌరవ ప్రతీకగా' ప్రకటించడంతో అసలు చరిత్ర వెలుగులోకి వచ్చింది. మరాఠా సామ్రాజ్యంలో నిజానికి పీష్వాలు దళితులపై చేస్తున్న కుల అణచివేత, ఆగడాలు అంతా ఇంతా కాదు. నడుముకు చీపురు, మూతికి ముంత కట్టించారు.



భీమా కోరేగావ్ స్థూపం

దళితులకు భూమి, ఆత్మగౌరవం, ఆయుధాలు నిరాకరించి పశువుల కన్నా హీనంగా చూస్తున్న పీష్వాల పాలనలో పోరాటం తప్పితే మరేమీ మిగల్లేదు. యుద్ధానికి ముందు మహార్ల నాయకుడైన సిఖ్ నాయక్... పీష్వా సైన్యాధికారిని యుద్ధం జరగకుండా ఉండాలంటే... తమను మనుషులుగా గుర్తించి, అంటరానితనం పాటించడం నిలిపివేసి కనీస హక్కులు ఇవ్వాలని అడిగాడు. 'మీరు యుద్ధం చేసి గెలిచినా కూడా అస్పృశ్యులే, మీ అంటరానితనం పోదు. మీరు ఎప్పుడూ మా కాళ్లకింద ఉండేవారే' అని కండకావరంతో సైనికాధికారి మాట్లాడటంతో యుద్ధం అనివార్యమైంది. అత్యంత బలస్థులూ, పోరాట యోధులైన మహార్ యువకులు ఆ మాటలతో ఆత్మగౌరవం కోసం పోరాటం చేశారు.

రెండు రోజులు కాలినడకన ప్రయాణం చేశారు. వెంట తెచ్చుకున్న రొట్టెలు అయిపోయాయి. అయినా ఆకలితో ఉండి కూడా భీమా నది ఒడ్డున 1818 జనవరి ఒకటవ తేదీనాడు 20 వేల అశ్వికదళం, 8 వేల పదాతిదళం కలిగినన పీష్వాల సైన్యంతో పోరాడి విజయం సాధించారు. ఇది ముమ్మాటికీ కుల పీడనపై 'ప్రతిఘటన'గానే మనం చూడాలి.

నేడు కుల వ్యవస్థ ఆధునిక రూపాలు సంతరించుకొని గ్రామాల నుండి పట్టణాల వరకూ, పాఠశాలల నుండి యూనివర్సిటీల వరకూ, చిన్న పని ప్రదేశాల నుండి కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థల వరకూ రాజ్యమేలుతోంది.

రోజురోజుకు బలోపేతం అవుతున్న హిందూత్వ ఫాసిజం మనుస్మృతిని అధికారికంగా నెలకొల్పే దిశగా పయనిస్తున్నది. దళిత బహుజనుల నీడ, గాలి సోకకుండా వారి మానవ హక్కులన్నింటినీ నిషేధించిన పీష్వాల అగ్రవర్ణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగిన భీమా కోరేగావ్ పోరాటాన్ని ఎత్తి పడుతూ అంబేడ్కర్ ఆ పోరాటాన్ని ఆత్మగౌరవ ప్రతీక అని ప్రకటించి, దానిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. అనంతరం ఈ దేశ రాజ్యాంగంలో దళితులకు హక్కులను పొందుపర్చడంతో పాటు కుల వర్గ పీడన అంతం కావాలని ఆశించి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికన మహిళలు, దళితులు, ఆదివాసులు, మైనారిటీలతో కూడిన బహుజన సమాజపు విముక్తికై వినూత్న మార్గంలో పోరాడారు. అయినా కొత్త పీష్వాలు అధికారాన్ని చలాయిస్తున్న సందర్భంలో మళ్లీ మనువాదం పూర్తి స్థాయిలో జడలు విప్పుకునే అవకాశం ఉంది. అందుకే బహుజన సమాజం అప్రమత్తతతో ఉండాలి.

– కోట ఆనంద్, కుల నిర్మూలన వేదిక రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ । 96523 57076

(నేడు భీమా కోరెగావ్ పోరాటం జరిగిన రోజు)



కొత్త ఏడాది విజయాలు సాధించాలి

నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు తమ తమ రంగాలలో విజయాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఆంగ్ల నూతన సంవత్సరం–2023 ప్రారంభం సందర్భంగా తెలంగాణ ప్రజలకు స్పీకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యమాలు, పోరాటాలు సంతృప్తినిచ్చాయి



2022లో సాగించిన ఉద్యమాలు, సాధించిన ఫలితాలు ఎంతో తృప్తినిచ్చాయి. బీఆర్ఎస్‌గా మారిన టీఆర్ఎస్‌ను అడుగడుగునా అడ్డుకుని మంచి ఫలితాలు సాధించాం. అగ్రనాయకత్వం నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాలు అందించిన సహకారం మరవలేనిది. అధికారం కోసం కాకుండా పేదలకు న్యాయం చేయాలనే ధ్యేయంతో పనిచేస్తాం.

– బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ



క్లుప్తంగా...

వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గం



ఆర్.వెంకట్రాములు



జి.నాగయ్య

ఖమ్మం మయూరి సెంటర్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు శనివారం ముగియగా నూతన కమిటీని ప్రకటించారు. 187 మందితో కమిటీని ఎన్నుకోగా, అందులో 22 మంది ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తమ్మినేని వీరభద్రం, పాత్యం వెంకటేశ్వరరావు, రాములు, ఎం.ఆంజనేయులు, పెద్ది వెంకట్రాములు, అల్వాల వీరయ్య, లంక రాములు, నర్సింహులు, సమ్మయ్య, కార్యదర్శులుగా పద్మ, నారి అయిలయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, కొండమడుగు నర్సింహ, ఎం.వెంకటయ్య, గోపాల్, వెంకటరాజు, కె.జగన్, ఆర్.శశిధర్, సాంబశివ, కో–ఆప్షన్ సభ్యురాలిగా మహిళా ప్రతినిధిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ విజ్ఞప్తిచేసింది. జూనియర్ పంచాయతీ సెక్రటరీల సర్వీస్‌ను ప్రొబేషనరీ పీరియడ్‌గా పరిగణిస్తూ వారిని వెంటనే రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీచేయాలని కోరింది. 317 జీవో ద్వారా నష్టపోయిన సెక్రటరీలకు వెంటనే క్యాడర్ స్ట్రెంత్ నిర్ణయించి వారి వారి జోన్లలో పోస్టింగ్ ఇవ్వాలని, గ్రామపంచాయతీలకు గ్రేడింగ్ ఇవ్వాలని విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు శనివారం మంత్రికి, పీఆర్ ఆర్‌డీ డైరెక్టర్ హనుమంతరావుకు అసోసియేషన్ నేతలు మధుసూదన్‌రెడ్డి, రమేశ్, సంజీవరెడ్డి, నరేశ్ వినతిపత్రం అందించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజ్ అవుతారని, 317 జీవో ద్వారా నష్టపోయిన వారికి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చా రన్నారు.

100 మ్యాథ్ టేబుల్స్‌తో వరల్డ్ రికార్డుకు శ్రీచైతన్య శ్రీకారం

సాక్షి, హైదరాబాద్: శ్రీచైతన్య స్కూల్ మరో ప్రపంచ రికార్డుకు శ్రీకారం చుట్టింది. 10 రాష్ట్రాల్లోని 1,000 మంది శ్రీచైతన్య ప్రీ ప్రైమరీ చిన్నారులు 100 రోజుల శిక్షణతో, 100 మ్యాథ్ టేబుల్స్‌ను, 100 నిమిషాల్లో అప్పజెప్పేలా ఈ రికార్డు ఉంటుంది. దీన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్–లండన్ వారు పర్యవేక్షిస్తూ, పరీక్షించి, రికార్డును నమోదు చేస్తారు. అనంతరం సర్టిఫికెట్‌ను అందజేస్తారు. కాగా, శనివారం జరిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రీ ఈవెంట్ ప్రెస్‌మీట్‌లో శ్రీచైతన్య విద్యార్థులు మ్యాథ్ టేబుల్స్ అప్పజెప్పిన తీరు చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ విలేకరులతో మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్స్ అంటేనే గొప్ప భవితకు పునాది అన్నారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలు పాల్గొనే నాసా–ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లోనూ వరుసగా 9వ సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ ప్రపంచ చాంపియన్‌గా నిలవటం శ్రీచైతన్య ఆధిపత్యానికి నిదర్శనమని ఆమె హర్షం వ్యక్తం చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థల అధి నేత బీఎస్ రావు చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

‘న్యూఇయర్’ దర్శనాలకు యాదాద్రి సిద్ధం

యాదగిరిగుట్ట: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంతోపాటు పూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో అధికారులు అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు. వేకువజామున 3 గంటలకే ఆలయాన్ని తెరవనున్నారు. వేకువజామున 3 గంటల నుంచి 3:30 గంటల వరకు సుప్రభాతం మొదలు రాత్రి 9:45 గంటల నుంచి 10 గంటల వరకు శయనోత్సవం వరకు నిత్య పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ద్వారబంధనం ఉంటుంది. ఉదయం 7 గంటల నుంచి 8:30 గంటల వరకు శ్రీసుదర్శన నారసింహ హోమం, 10 గంటల నుంచి 11:30 గంటల వరకు స్వామివారి నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం జరపనున్నారు. అనుబంధ ఆలయమైన శ్రీపూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సైతం ఆదివారం ఉదయం 4:30 గంటలకు ఆలయాన్ని తెరిచి రాత్రి 8:45 గంటల వరకు భక్తులకు దర్శనాలు కల్పించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



చర్యలు తీసుకోవాలని ఈవో గీతారెడ్డి అధికారులను ఆదేశించారు. యాదాద్రిలోని ఆలయ పరిసరాలు, క్యూలను ఎప్పటికప్పుడు శానిటైజ్ చేశాకే భక్తులను దర్శనానికి అనుమతిస్తామని అధికారులు తెలిపారు.

భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం..

ఆలయానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా లడ్డూ, పులిహోర ప్రసాదం సిద్ధం చేస్తున్నారు. ప్రసాదం కౌంటర్లను ఉదయం 5 గంటలకే తెరిచి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంచనున్నారు.

స్వర్ణ తాపడం కోసం రూ. 33 కోట్ల నగదు, 8 కిలోల బంగారం విరాళాలు..

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం కోసం ఇప్పటివరకు దాతల ద్వారా రూ. 33 కోట్ల నగదు, 8 కిలోల బంగారం వచ్చిందని ఈవో గీతారెడ్డి తెలిపారు. ప్రధానాలయం ప్రారంభానికి ముందే సీఎం కేసీఆర్ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయాలని నిర్ణయించారు. ఇందుకు దాతలు విరివిగా విరాళాలు ఇచ్చారు. మరింత బంగారం, నగదు విరాళం రూపంలో వస్తుందని చెప్పారు. ప్రస్తుతం విమాన గోపురానికి అవసరమైన పనులు జరుగుతున్నాయని, రెండు నెలల్లో ఈ పనులు పూర్తి కాగానే బంగారు తాపడం పనులు ప్రారంభిస్తామన్నారు.

జిల్లాకో న్యాయసేవాధికార సంస్థ!

23 కొత్త జిల్లాల్లో ఏర్పాటుకు నిర్ణయం • ఈ నెల 2న ప్రారంభించనున్న హైకోర్టు చీఫ్ జస్టిస్

సాక్షి, కామారెడ్డి: పేదలకు ఉచితంగా న్యాయ సలహాలు, సేవలు అందించే న్యాయసేవాధికార సంస్థలు కొత్త జిల్లాల్లోనూ ఏర్పాటు అవుతున్నాయి. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాగానే కొనసాగాయి. అయితే సేవలు మరింత చేరువ అయ్యేందుకు తెలంగాణ న్యాయసేవాధికార సంస్థ 23 కొత్త జిల్లాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నెల 2న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వర్చువల్‌గా ఏకకాలంలో అన్ని జిల్లాల్లో ప్రారంభించనున్నారు. తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.నవీన్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 23 కొత్త జిల్లాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రారంభిస్తారు. తెలంగాణ ప్రభుత్వం 2016లో పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా జిల్లాల్లో జిల్లా కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయాలను ప్రారంభించింది.



తరువాత కొత్త జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌లు, జిల్లా పోలీసు కార్యాలయాల సముదాయాలను నిర్మించింది. అయితే న్యాయస్థానాలకు సంబంధించి విభజన ప్రక్రియ కొంత ఆలస్యంగా జరిగింది. ఇటీవలే కొత్త జిల్లాల్లో జిల్లా న్యాయస్థానాలను ఏర్పాటు చేసింది. అంతేగాక కొత్త జిల్లాల్లో పోక్సో కేసుల విచారణకు కోర్టులను ఏర్పాటు చేసింది. ఇప్పుడు జిల్లా న్యాయసేవాధికార సంస్థలను ఏర్పాటు చేస్తోంది. ఇంకా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ ట్రిబ్యునళ్లు, కోర్టులు రావలసి ఉంది. అవి కూడా త్వరలోనే ఏర్పాటయ్యే అవకాశం ఉంది. కాగా కొత్త జిల్లాల్లో న్యాయస్థానాల సముదాయాల నిర్మాణానికి భూసేకరణ కూడా చేపట్టారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థల ద్వారా పేదలకు ఉచిత న్యాయసేవలు, సహాయం అందనుంది. అంతేగాక చిన్న చిన్న విషయాలకు సంబంధించిన కేసుల కోసం కోర్టుల చుట్టూ తిరిగే వారిని కౌన్సెలింగ్ చేయడం ద్వారా ఇరు వర్గాల మధ్య రాజీ కుదిర్చి కేసులను పరిష్కరిస్తారు.

ఆరో మోటార్ ట్రయల్ రన్



ఆరో మోటార్ ట్రయల్ రన్‌లో భాగంగా నీటి ఎత్తిపోతల

కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి లక్ష్మీపంపుహౌస్‌లో ఆరో మోటార్‌కు ఇంజనీరింగ్ అధికారులు శనివారం మధ్యాహ్నం ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ నెల 18 నుంచి వరుస క్రమంలో పంపుహౌస్‌లోని 2వ టీఎంసీకి సంబంధించి 11 మోటార్లలోని 1, 2, 3, 4, 5 మోటార్లను ట్రయల్‌రన్ చేసి 45 నిమిషాల పాటు నడిపించారు. ఆరో మోటార్‌ను కూడా 45 నిమిషాల పాటు నడిపించి డెలివరి సిస్టర్న్‌లో రెండు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోయగా గ్రావిటీ కాల్వ ద్వారా తరలి జలాలు వెళ్లాయి. రెండో టీఎంసీలోని 1వ నంబర్ నుంచి 6వ నంబర్ మోటార్ల వరకు రోజుకు ఒక్క టీఎంసీ నీటిని త్వరలో ఎత్తిపోయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

సర్పంచ్‌లూ అర్థం చేసుకోండి!

- కేంద్రం రూ.1,100 కోట్ల నిధులు ఆపేసింది
- అందుకే ఆర్థికంగా ఇబ్బందులు
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఎర్రబెల్లి



సాక్షి, హైదరాబాద్: ‘సర్పంచ్‌లూ అర్థం చేసుకోండి. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.1,100 కోట్ల నిధులు ఆపేశారు. అందుకే ఆర్థికంగా కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయి. రైతు కల్లాలకు రూ.150 కోట్లు ఖర్చు చేయడాన్ని తప్పుగా భావించి, ఆ డబ్బులు ఆపేశారు. ఈ విషయమై సర్పంచ్‌లకు అధికారులు అవగాహన కల్పించాలి’అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కేంద్రం కావాలనే నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఈ విధంగా నిధులు ఆపడం సరికాదని విమర్శించారు. ఈ విషయాన్ని అధికారులు, సర్పంచులు అర్థం చేసుకోవాలని చెప్పారు. కొంతమంది సర్పంచులు బీజేపీ మాయలోపడి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ఆయా గ్రామాలకు అందిన నిధుల వివరాలతో ప్రతీ పంచాయతీలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లతో తొలుత సమావేశమై, ఆ తర్వాత జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు, మండల పంచాయతీ ఆఫీసర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి రూ.5 కోట్లతో రోడ్ల నిర్మాణ ప్రతిపాదనల జాబితాలు అందజేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో మొదటి వర్షం పడేటప్పటికీ ఏ ఒక్క రోడ్డు మీద గుంత కనిపించవద్దని, దెబ్బతిన్న రోడ్లన్నీ బాగు చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది బాగా పని చేయడం వల్ల పంచాయతీరాజ్ శాఖకు మంచి పేరు వచ్చిందని, జాతీయస్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని.. ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా కొనసాగించాలని కోరారు. కొత్తగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాల పనులను వేగంగా చేయాలని సూచించారు.

రైతుల ఆత్మహత్యలు తగ్గాయి

- రైతాంగం ఎప్పుడూ లేనంత ఆనందంగా ఉంది: పల్లా



సాక్షి, హైదరాబాద్: రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న చేయూత, సాగునీటి ప్రాజెక్టులు, వనరుల కారణంగా రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు గతంతో పోలిస్తే 300 శాతం తగ్గాయని రైతు బంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతాంగం ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, వి.గంగాధర్ గౌడ్, తాత మధులతో కలిసి ఆయన బీఆర్ఎస్ఎల్‌పీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. 2014లో 1,300 రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అది ఇప్పుడు 352గా ఉందని, నీతి ఆయోగ్ వంటి సంస్థ తెలంగాణలో వ్యవసాయ స్థితిగతులు బాగున్నాయని కితాబిచ్చిందని గుర్తు చేశారు. కొన్ని పెద్ద రాష్ట్రాల్లో ఆత్మహత్యలు పది శాతంలోపు తగ్గితే తెలంగాణలో 300 శాతం తగ్గాయని, వివిధ కారణాలతో భూమి లేనివారు ఆత్మహత్యలు చేసుకుంటే కూడా రైతుల ఖాతాలో వేస్తున్నారని అన్నారు. ఎవరు ఆత్మహత్య చేసుకున్నా అది బాధాకరమే అని, తప్పుడు లెక్కలతో ఓ పత్రిక రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అసత్యాలు ప్రచారం చేస్తుందని విమర్శించారు.

ఎన్ఎఫ్‌సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా డాక్టర్ కోమల్‌కుమార్



సాక్షి, హైదరాబాద్: న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్‌సీ) కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా డాక్టర్ కోమల్ కుమార్ నియమితులయ్యారు. డాక్టర్ దినేష్ శ్రీవాత్సవ పదవీ విరమణ చేసిన నేపథ్యంలో కోమల్ కుమార్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. లోహ శాస్త్రంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన కోమల్ కుమార్ 1989లో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ నుంచి శిక్షణ పొందారు. అనంతరం ఎన్ఎఫ్‌సీలో శాస్త్రవేత్తగా చేరిన ఆయన ఇప్పటివరకూ వివిధ హోదాల్లో సేవలు అందించారు. దేశ అంతరిక్ష, రక్షణ రంగాల్లో కీలకమైన లోహ పరికరాల తయారీకి దోహదపడ్డారు.

మృత్యువై వచ్చిన గ్రానైట్ లారీ

▶ మొదటి పేజీ తరువాయి



శ్రీకాంత్



సుమన్



నవీన్

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం మంగోరుగూడెం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు బానోత్ సుమన్ (24), యాకాలపు శ్రీకాంత్(24), డెంకల నవీన్ (34), లూనావత్ వీరన్న, బొడ్డు శేఖర్, బానోత్ రాములు, లింగంపల్లి రాంబాబు, బానోత్ రమేశ్‌లు మొత్తం ఎనిమిది మంది శనివారం సాయంత్రం ఆప్పే ఆటోలో కురవి మండల కేంద్రానికి బయలుదేరారు. కురవి పోలీస్‌స్టేషన్ సమీపానికి రాగానే మహబూబాబాద్ నుంచి గ్రానైట్ లోడుతో వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో



శ్రీకాంత్‌పై గ్రానైట్ బండరాయి పడి నుజ్జునుజ్జు అయ్యాడు. తీవ్రగాయాలైన వారిని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సుమన్ మార్గమధ్యలో చనిపోగా, మిగతావారిని మహబూబాబాద్‌కు తరలించారు. వారిలో డెంకల నవీన్ పరిస్థితి విషమించడంతో వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. బొడ్డుశేఖర్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారు మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రానైట్ లారీ అదుపు తప్పడంతో అందులో ఉన్న బండరాళ్లు రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. ఒక పెద్ద రాయి కింద శ్రీకాంత్ మృతదేహం ఉండటంతో మృతదేహాన్ని తీసేందుకు ఐదు క్రేన్లు తెచ్చి మూడు గంటలపాటు శ్రమించాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎంపీ కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌లు సంఘటనా స్థలానికి వచ్చారు. శ్రీకాంత్ కుమారుడి 21వ రోజు వేడుక పూర్తయిన మూడు రోజులకే ఈ సంఘటన జరగడంతో మృతుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి.

సుప్రీంకోర్టులో త్వరలో...
ఖాళీల సంక్షోభం!

రిటైరవనున్న 9 మంది న్యాయమూర్తులు

న్యూఢిల్లీ: పెండింగ్ కేసుల భారానికి తోడు న్యాయమూర్తుల కొరత రూపంలో కొత్త సంవత్సరంలో సుప్రీంకోర్టు కొత్త సంక్షోభాన్ని ఎదుర్కొనేలా కన్పిస్తోంది. ఈ ఏడాది 9 మంది న్యాయమూర్తులు రిటైర్ కానున్నారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ పదవీకాలం జనవరి 4న, జస్టిస్ ఎంఆర్ షా మేలో, జస్టిస్ కేఎం జోసెఫ్, అజయ్ రస్తోగి, వి.రామసుబ్రమణియం జూన్‌లో, జస్టిస్ కృష్ణ మురారి జూలైలో, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్ అక్టోబర్లో, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ పదవీకాలం డిసెంబర్లో ముగియనుంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో ఆరు ఖాళీలున్నాయి. హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థపై న్యాయ వ్యవస్థకు, కేంద్ర ప్రభుత్వానికి విభేదాలు ముదురుతున్న నేపథ్యంలో ఈ ఖాళీలన్నింటినీ సకాలంలో భర్తీ చేయడం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌కు సవాలు కానుంది. సుప్రీంకోర్టులో 34 మంది న్యాయమూర్తులుండాలి. ప్రస్తుతం 28 మంది ఉన్నారు. కొలీజియం గత భేటీలో ఐదుగురి పేర్లను సిఫార్సు చేసింది. వీటిలో కొన్నింటిని కేంద్ర న్యాయ శాఖ త్వరలో ఆమోదించవచ్చని సమాచారం.

క్లుప్తంగా...

కొత్త ఏడాదిలో చైనాలో రోజుకు...
25 వేల కోవిడ్ మరణాలు

న్యూఢిల్లీ: చైనాలో కొత్త ఏడాదిలో కరోనా అత్యంత తీవ్ర స్థాయికి చేరనుంది. ఈ నెల 13వ తేదీ కల్లా రోజుకు 37 లక్షల కేసులు నమోదవుతాయని, మరో 10 రోజుల తర్వాత రోజుకు 25 వేల కరోనా మరణాలు సంభవిస్తాయని యూకేకు చెందిన అధ్యయన సంస్థ ఎయిర్ ఫినిటీ తెలిపింది. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి చైనాలో కరోనాతో రోజుకు 9 వేల మంది చొప్పున చనిపోతున్నారని తెలిపింది. జనవరి చివరి నాటికి చైనాలో 5,84,00 కోవిడ్ మరణాలు చోటుచేసుకుంటాయని పేర్కొంది. ఏప్రిల్ కల్లా కోవిడ్‌తో మృతుల సంఖ్య 17 లక్షలకు చేరుకుంటుందని తెలిపింది. మార్చి 3వ తేదీ నుంచి మరో విడత విజృంభణతో రోజుకు 42 లక్షల కేసులు నమోదవుతాయని అంచనా వేసింది.

2023లో సమస్యలతో సావాసమే: సునాక్

లండన్: బ్రిటన్‌వాసులకు ప్రధాని రిషి సునాక్ తన న్యూ ఇయర్ సందేశంలో చేదు వార్త విన్పించారు. దేశాన్ని వేధిస్తున్న పెను సమస్యలు 2023లో పూర్తిగా పరిష్కారం కాబోవని స్పష్టం చేశారు. ''నేనలాంటి డొల్ల మాటలు చెప్పబోను. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఆర్థికంగా బ్రిటన్‌తో పాటు ప్రపంచం వెన్ను విరిచింది. రుణ భారాన్ని అదుపులోకి తెచ్చే క్రమంలో కఠినమే అయినా సరైన నిర్ణయాలు తీసుకుంటున్నాం'' అంటూ చెప్పుకొచ్చారు.

గయ డిప్యూటీ మేయర్‌గా పారిశుద్ధ్య కార్మికురాలు

పట్నా: పారిశుద్ధ్య కార్మికురాలిని డిప్యూటీ మేయర్ పదవికి ఎన్నుకోవడం ద్వారా బిహార్‌లోని గయ మున్సిపాలిటీ ప్రజలు చరిత్ర సృష్టించారు. చింతాదేవి గత 40 ఏళ్లుగా మున్సిపాలిటీలో స్కావెంజర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఈమె 16వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. 1996లో కూడా గయ ప్రజలు ముసాహిర్ వర్గానికి చెందిన రాళ్లు కొట్టుకునే భగవతీదేవి అనే సాధారణ మహిళను లోక్‌సభకు పంపారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీది ఒంటరిపోరే: షా

బెంగళూరు: కర్ణాటకలో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీజేపీ బూత్ అధ్యక్షులు, ఏజెంట్లతో శనివారం అమిత్‌షా సమావేశమయ్యారు. మూడింట రెండు వంతుల మెజార్టీతో విజయం సాధించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జేడీ(ఎస్)కు ఓటేస్తే కాంగ్రెస్‌కు వేసినట్టేనన్నారు.

2022లో 186 మంది ఉగ్రవాదులు హతం

జమ్మూ: 2022లో జమ్మూకశ్మీర్‌లో 56 మంది పాకిస్తానీయులు సహా 186 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు డీజీపీ దిల్బాగ్ సింగ్ చెప్పారు. 159 మంది అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది కశ్మీర్‌కు చెందిన సుమారు 100 మంది యువత ఉగ్రవాదం బాట పట్టారని చెప్పారు. ప్రస్తుతం లోయలో 100 మంది కంటే తక్కువగానే ఉగ్రవాదులున్నారన్నారు.

వాట్సాప్ వీడియోలో తప్పుగా ఇండియా మ్యాప్

న్యూఢిల్లీ: మెసేజింగ్ వేదిక వాట్సాప్ విడుదల చేసిన నూతన సంవత్సర లైవ్‌స్ట్రీమ్ వీడియోలో భారత్ మ్యాప్‌ను తప్పుగా చూపడంపై కేంద్ర ఐటీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తీవ్రంగా స్పందించారు. భారత్‌లో వ్యాపారం చేసే లేదా వ్యాపారం కొనసాగించాలనుకునే సామాజిక మాధ్యమాలన్నీ సరైన భారతదేశ మ్యాపులనే ఉపయోగించాలని సూచించారు. వాట్సాప్ వెంటనే సంబంధిత వీడియోను వెంటనే తొలగించి క్షమాపణ కోరింది. మున్ముందు ఇలాంటి పొరపాట్లు జరక్కుండా చూసుకుంటామని తెలిపింది. వాట్సాప్ మాతృసంస్థ మెటావెర్స్ విడుదల చేసిన నూతన సంవత్సర వేడుకల గ్లోబ్ వీడియోలో భారత్‌కు సంబంధించి జమ్మూకశ్మీర్‌ను తప్పుగా చిత్రీకరించారు.



ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద కొత్త ఏడాది సంబరాలు

సంబరంగా న్యూ ఇయర్ వేడుకలు

న్యూఢిల్లీ/మెల్‌బోర్న్: 2022కు గుడ్‌బై చెబుతూ, 2023కు స్వాగతం పలుకుతూ ప్రపంచవ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కోవిడ్ ఆంక్షల బెడద తొలగిపోవడంతో ఎక్కడ చూసినా జనం పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా వేడుకల్లో మునిగిపోయారు. పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవులవాసులు అందరికంటే ముందుగా న్యూ ఇయర్‌కు ఆహ్వానం పలికారు. వారు న్యూజిలాండ్ కంటే గంట ముందే కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ స్కై టవర్ వద్ద అర్ధరాత్రికి 10 సెకన్ల ముందు నుంచి బాణసంచా వెలుగుల్లో ప్రజలు 2023కు స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు. చైనాలోని గ్రేట్ వాల్ వద్ద, షాంఘైలోని డిస్నీల్యాండ్‌లో ప్రత్యేకంగా మతాబులు కాల్చారు. ఇక ఆస్ట్రేలియాలోని విఖ్యాత సిడ్నీ హార్బర్ బ్రిడ్జిపై, సమీపంలోని ఒపెరా హౌస్ వద్ద కన్నులు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా పేల్చారు.

రాష్ట్రపతి శుభాకాంక్షలు..: దేశ విదేశాల్లోని భారతీయులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యత, సమ్మిళిత అభివృద్ధి కోసం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.



పశ్చిమబెంగాల్‌లోని నదియాలో 2022 చివరి సూర్యాస్తమయానికి వీడ్కోలు

బెనెడిక్ట్-16 అస్తమయం

- వృద్ధాప్యంతో వాటికన్‌లో తుది శ్వాస విడిచిన మాజీ పోప్
- మోదీ సహా దేశాధినేతలు తదితరుల ప్రగాఢ సంతాపం

వాటికన్ సిటీ: మాజీ పోప్ బెనెడిక్ట్-16 ఇక లేరు. 95 ఏళ్ల వయసున్న ఆయన వృద్ధాప్య సమస్యలతో శనివారం వాటికన్‌లో తుది శ్వాస విడిచారు. ''గౌరవ విశ్రాంత పోప్ ఉదయం 9.34 గంటలకు వాటికన్‌లోని మాటర్ ఎక్లెసియా ఆరామంలో పరమపదించారని చెప్పేందుకు ఆవేదనగా ఉంది'' అంటూ వాటికన్ అధికార ప్రతినిధి మటెయో బ్రూనీ ప్రకటన విడుదల చేశారు. ఆయన భౌతిక కాయాన్ని సోమవారం నుంచి అభిమానులు, విశ్వాసుల సందర్శనార్థం సెయింట్ పీటర్స్ బాసిలికాలో ఉంచుతారు. అనంతరం గురువారం సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరుగుతాయి. మాజీ పోప్‌కు ప్రస్తుత పోప్ అంతిమ సంస్కారాలు జరిపిన అరుదైన సన్నివేశంగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. బెనెడిక్ట్ కోరిన విధంగా కార్యక్రమాన్ని నిరాడంబరంగా జరపనున్నట్టు వాటికన్ పేర్కొంది. ఆయన అస్తమయం పట్ల పలువురు దేశాధినేతలు, ఇతర ప్రముఖులు సంతాపం వెలిబుచ్చారు. 'లౌకిక యూరప్‌లో క్రైస్తవాన్ని పునరుజ్జీవింపజేసేందుకు బెనెడిక్ట్-16 ఎంతగానో పాటుపడ్డారు. జీవితమంతటినీ చర్చికి, జీసస్ బోధల వ్యాప్తికే ధార పోశారు. ఆయన చేసిన సమాజ సేవ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.



పదవిని పరిత్యజించి...

బెనెడిక్ట్-16 2005లో పోప్‌గా బాధ్యతలు స్వీకరించారు. గత వెయ్యేళ్లలో ఆ పదవి చేపట్టిన తొలి జర్మన్‌గా చరిత్ర సృష్టించారు. 2013 ఫిబ్రవరి 11న ఉన్నట్టుండి పదవి నుంచి వైదొలిగి నివ్వెరపరిచారు. ''120 కోట్ల మంది విశ్వాసులైన రోమన్ క్యాథలిక్కులను ముందుకు తీసుకెళ్లే మనోబలం నాలో సన్నగిల్లింది. వయో భారం వల్ల ఇక ఈ బాధ్యతలను కొనసాగించలేను'' అంటూ ఆయన చెప్పిన కారణం అందరి మనసులూ గెలుచుకుంది. ఒక పోప్ పదవిని త్యజించడం గత 600 ఏళ్లలో ఇదే తొలిసారి. అప్పటినుంచీ వాటికన్ గార్డెన్స్‌లో పోప్ నివాసం పక్కనే నివసిస్తున్నారు.

సంచలనాలకు నెలవు...!

జోసెఫ్ అలోసియస్ రాట్జింగర్. ఇలా చెబితే ఎవరికీ పెద్దగా తెలియకపోవచ్చు. కానీ పోప్ బెనెడిక్ట్-16 అనగానే పసిపాపలను పోలిన స్వచ్ఛమైన పసిడి నవ్వులు చిందించే ఒక పవిత్ర మూర్తి కళ్లముందు కదలాడతారు. రోమన్ క్యాథలిక్కులకు పరమ పవిత్రమైన అత్యున్నత పోప్ పదవిని స్వీకరించేందుకు ససేమిరా అన్నా, తీరా బాధ్యతలు స్వీకరించాక అవి మెడకు ఉచ్చులా తోస్తున్నాయని వ్యాఖ్యలు చేసినా, కోట్లాది మందిలో భగవంతుని పట్ల సిసలైన భక్తి భావనలను ఉద్దీపింపజేసేందుకు అహరహం పాటుపడి తన వారసులకు ఆదర్శంగా నిలిచినా, చివరికి సంచలనాత్మక రీతిలో బాధ్యతల నుంచి వైదొలగినా... అడుగడుగునా అంతరాత్మ ప్రబోధానుసారమే నడుచుకున్న ఆసక్తికరమైన జీవితం ఆయనది.

సంప్రదాయవాది

బెనెడిక్ట్-16 1927 ఏప్రిల్ 16న జర్మనీలోని బవేరియాలో జన్మించారు. ఏళ్ల తరబడి తత్వశాస్త్రం బోధించారు. 1977లో మ్యూనిక్ బిషప్, మూణ్నెల్లకు కార్డినల్ అయ్యారు. 78 ఏళ్ల వయసులో శేష జీవితాన్ని బవేరియాలో తనకిష్టమైన రచనలు చేస్తూ గడపాలని ఆకాంక్షించగా విధి మరోలా తలచింది. ఫాదర్ల లైంగిక వేధింపుల వివాదం తదితరాలతో క్యాథలిక్ చర్చి సతమతమవుతున్న వేళ పోప్ బాధ్యతలను స్వీకరించాల్సి వచ్చింది. వాటన్నింటినీ మొక్కవోని స్థైర్యంతో



పరిష్కరించారు. సంప్రదాయవాదిగా పేరుబడ్డ ఆయన యూదులకు స్నేహ హస్తం చాచడమే గాక వారి ప్రార్థనా మందిరమైన సినగాగ్‌ను సందర్శించిన రెండో పోప్‌గా చరిత్ర సృష్టించారు. జీసస్ మృతికి యూదులు కారణమన్న వాదన ఆధార రహితమంటూ జీజెస్ ఆఫ్ నజరేత్ పేరుతో 2011లో పుస్తకం రాశారు! ముస్లింలపై బెనెడిక్ట్-16 చేసిన వ్యాఖ్యలు వివాదానికీ కారణమయ్యాయి. ''ఎయిడ్స్ వ్యాప్తిని కేవలం కండోముల పంపిణీ ద్వారా అడ్డుకోలేం. సరికదా, వాటివల్ల సమస్య మరింత పెరుగుతుంది'' అంటూ వ్యాఖ్యానించారు. పదవిని త్యజించినప్పటి నుంచీ ఒంటరి జీవితం గడుపుతున్నారు.

బాత్రూముల్లో కంపు

- ట్విట్టర్ సిబ్బంది గగ్గోలు
- టాయ్‌లెట్ పేపర్‌కూ కరువే
- చుక్కలు చూపుతున్న మస్క్



వాషింగ్టన్: ట్విట్టర్‌ను కొనుగోలు చేసినప్పటి నుంచీ సిబ్బందికి చుక్కలు చూపుతున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నిర్వాకాలు మరిన్ని వెలుగులోకి వస్తున్నాయి. ఓవైపు పొదుపు చర్యలకు దిగుతుంటే పారిశుద్ధ్య సిబ్బంది వేతన పెంపుకు డిమాండ్ చేయడంతో చిర్రెత్తుకొచ్చి వారందరినీ పీకిపడేశారు. దాంతో సరైన నిర్వహణ లేక బాత్రూములన్నీ భరించలేనంత కంపు కొడుతున్నాయని సిబ్బంది మొత్తుకుంటున్నారు. చివరికి వాటిలో టాయ్‌లెట్ పేపర్లకు కూడా దిక్కు లేదట! వాటిని ఇంటి నుంచి తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోతున్నట్టు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. పలు నగరాల్లోని ట్విట్టర్ కార్యాలయాల్లో సెక్యూరిటీ సిబ్బంది కూడా కరువయ్యారట! నిర్వహణ భారం తగ్గించుకునేందుకు ఉద్యోగులందరినీ రెండంతస్తుల్లోనే కుక్కి నాలుగింటిని ఖాళీ చేశారట. సియాటిల్, శాన్‌ఫ్రాన్సిస్కో కార్యాలయ భవనాలకు అద్దె చెల్లించడం కూడా ఆపేశారు. సిబ్బందిని వీలైనంత వరకూ వర్క్ ఫ్రం హోం చేయాలని చెబుతున్నారు. ట్విట్టర్ సిబ్బందిలో సగం మందిని తీసేయడం తెలిసిందే. టెస్లా, స్పేస్ ఎక్స్ తదితర సొంత కంపెనీల నుంచి సిబ్బందిని ట్విట్టర్‌కు మస్క్ తరలిస్తున్నారట!

బీజేపీపై తీవ్ర వ్యతిరేకత



ఏం చేయకూడదో ఆ పార్టీని చూసే తెలుసుకుంటున్నా: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: బీజేపీపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత ఉందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే లక్ష్యంతో ఏకతాటిపై నిలబడితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలవడం బీజేపీకి చాలా కష్టమవుతుందని జోస్యం చెప్పారు. శనివారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని జోడో యాత్రలో తెలుసుకున్నానన్నారు. ''గతంలోలా వ్యూహాత్మక రాజకీయ పోరాటం ద్వారా, కొన్ని పార్టీలు కలిసి బీజేపీని ఓడించడం అసాధ్యం. దేశమంతా ఒకే భావజాలం చేతుల్లో ఉంది. అదే దేశ రాజకీయాలపై పూర్తి ఆధిపత్యం చెలాయిస్తోంది. దాన్ని ఓడించేందుకు మరో భావజాలం కావాలి. ప్రజలకు ప్రత్యామ్నాయ జాతీయ విధానాన్ని చూపాలి. కాంగ్రెస్‌కు మినహా మిగతా ప్రాంతీయ పార్టీలకు అలాంటి విధానమేదీ లేదు'' అన్నారు.

బీజేపీయే గురువు!

ఎప్పటికప్పుడు ఏం చేయకూడదో చెప్పే బీజేపీని గురువుగా భావిస్తానని రాహుల్ అన్నారు. కాంగ్రెస్‌పై బీజేపీ ఎంతగా దాడి చేస్తే దాని భావజాలాన్ని అంతగా అర్థం చేసుకుని ఎదురొడ్డి నిలుస్తుందన్నారు. ''ప్రజలందరినీ ఏకం చేసేలా భారత్ జోడో యాత్రకు కాంగ్రెస్ రూపకల్పన చేసింది. విపక్షాలు రాజకీయ తదితర కారణాలతో యాత్రలో పాల్గొనకున్నా అవన్నీ యాత్రకు తోడుగా ఉన్నాయి. దూరంగా ఉండిపోతున్నట్లు వివరించారు. యాత్రలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరికీ తలుపులు తెరిచి ఉంటాయన్నారు.

కేంద్రం ఆరోపణలపై ధ్వజం

ఢిల్లీలో జోడో యాత్ర సమయంలో సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌ను ఉల్లంఘించారన్న కేంద్రం ఆరోపణలను రాహుల్ తోసిపుచ్చారు. ''ఇది ప్రజలతో మమేకమవుతూ చేసే పాదయాత్ర. బుల్లెట్ ప్రూఫ్ కార్లలో చేయడం అసాధ్యం. బీజేపీ నేతలు బుల్లెట్ ప్రూఫ్ కార్లలో తిరుగుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నా చర్యలే లేవు. ప్రొటోకాల్స్ ఒక్కో పార్టీకి ఒక్కోలా ఉంటున్నాయి'' అని ధ్వజమెత్తారు.

భారత్‌లోకి సూపర్ వేరియెంట్

గుజరాత్‌లో తొలి ఎక్స్‌బీబీ.1.5 కేసు
- ఆందోళన వద్దంటున్న వైరాలజిస్టులు


న్యూఢిల్లీ: చైనాలో కరోనా కేసులతో దడ పుట్టిస్తున్న బీఎఫ్.7 కంటే ప్రమాదకరమైన వేరియెంట్ భారత్‌లోకి ప్రవేశించింది. అమెరికాలో కొత్తగా పుట్టుకొచ్చి అత్యంత వేగంగా వ్యాపిస్తున్న ఎక్స్‌బీబీ.1.5 సబ్ వేరియెంట్ తొలికేసు గుజరాత్‌లో బయటపడింది! దీన్ని కేంద్ర ఆరోగ్య శాఖలోని జెనోమ్ సీక్వెన్సింగ్ సంస్థ ఇన్సాకాగ్ ధ్రువీకరించింది.

అమెరికాలో 40 శాతానికి పైగా కేసులివే

అమెరికాలో గత అక్టోబర్‌లో న్యూయార్క్‌లో ఈ వేరియెంట్ బయటపడింది. అప్పట్నుంచి కరోనాతో ఆస్పత్రిలో చేరేవారి సంఖ్య పెరిగిపోతూనే ఉంది. అమెరికాలో నమోదవుతున్న కరోనా కేసుల్లో 40% పైగా ఈ వేరియెంట్‌వే. అత్యంత తీవ్రంగా వ్యాప్తి చెందే లక్షణాలున్న ఎక్స్‌బీబీ.1.5ని సూపర్ వేరియెంట్ అని పిలుస్తున్నారు. ''ప్రపంచంలో ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన కరోనా వేరియెంట్లలో ఇది అత్యంత ప్రమాదకరమైనది. ఇప్పుడు పలు దేశాలకు విస్తరిస్తోంది'' అని మిన్నెసోటా వర్సిటీ అంటువ్యాధి నిపుణుడు మైఖేల్ హెచ్చరించారు. సింగపూర్‌లోనూ ఈ కేసులు బాగా ఉన్నాయి.

ఏమిటీ ఎక్స్‌బీబీ.1.5?

ఒమిక్రాన్‌లో బీఏ.2 నుంచి ఈ ఎక్స్‌బీబీ.1.5 సబ్ వేరియెంట్ పుట్టుకొచ్చింది. బీక్యూ, ఎక్స్‌బీబీ వేరియెంట్ల కాంబినేషన్ జన్యు మార్పులకు లోనై ఎక్స్‌బీబీ.1.5 వచ్చింది. ఎక్స్‌బీబీ కంటే 96% వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు వచ్చిన కరోనా వేరియెంట్లలో దీని విస్తరణ అత్యధికంగా ఉంది. డెల్టా తరహాలో ఇది ప్రాణాంతకం కాకపోయినా ఆస్పత్రిలో చేరాల్సిన కేసులు బాగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ వేరియెంట్‌తో అమెరికాలో వారంలో కేసులు రెట్టింపయ్యాయని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వెల్లడించింది. అమెరికా అంటు వ్యాధి నిపుణుడు ఎరిక్ ఫీగెల్ డింగ్ తన ట్విటర్‌లో ఈ వేరియెంట్ గురించి వెల్లడిస్తూ ఆర్ వాల్యూ అత్యధికంగా ఉన్న వేరియెంట్ ఇదేనని తెలిపారు. ఎక్స్‌ఎక్స్‌బీ కంటే 120% అధికంగా ఈ వేరియెంట్ సోకుతోందని తెలిపారు. కరోనా సోకి సహజ ఇమ్యూనిటీ, టీకాల ద్వారా వచ్చే ఇమ్యూనిటీని కూడా ఎదుర్కొని మనుషుల శరీరంలో ఈ వైరస్ స్థిరంగా ఉంటోందని వివరించారు.



లక్షణాలివే..!

ఎస్‌బీబీ.1.5 సోకితే సాధారణంగా కరోనాకుండే లక్షణాలే ఉంటాయి. జలుబు, ముక్కు కారడం, గొంతు నొప్పి, జ్వరం, తలనొప్పి, పొడిదగ్గు, తుమ్ములు, గొంతు బొంగురుపోవడం, ఒళ్లు నొప్పులు, వాసన కోల్పోవడం వంటివి బయటపడతాయి.

మనకు ముప్పు ఎంత?

ఎక్స్‌బీబీ.1.5తో మనం అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైరాలజిస్ట్ గగన్‌దీప్ కాంగ్ అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఒమిక్రాన్ వేరియెంట్ ప్రబలినప్పుడు దేశ జనాభాలో దాదాపుగా 90శాతం మందికి కరోనా సోకి హెర్డ్ ఇమ్యూనిటీ వచ్చిందని దాని వల్ల రక్షణ ఉంటుందని ఆమె అంచనా వేస్తున్నారు. అయితే దేశ జనాభాలో బూస్టర్ డోసు 27% మంది మాత్రమే తీసుకున్నారని, ప్రజలందరూ మరింత ఇమ్యూనిటీ కోసం టీకా తీసుకుంటే మంచిదని సూచించారు. కోవిడ్ కేసులు పెరిగే విధానాన్ని లెక్కించే ఐఐటీ సూత్ర కోవిడ్ మోడల్‌లో భాగస్వామిగా ఉన్న ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ మణీంద్ర అగర్వాల్ అమెరికాలో మాదిరిగా మన దేశంలో కేసులు నమోదయ్యే అవకాశాల్లేవని వివరించారు. మరోవైపు దేశంలో 24 గంటల్లో 226 కేసులు నమోదు కాగా, యాక్టివ్ కేసుల సంఖ్య 3,653కి చేరుకుంది.

ఎన్నికల ఏడాది

కోటి ఆశలతో కొత్త ఆకాంక్షలతో సరికొత్త ఏడాదిలోకి అడుగు పెట్టాం.
ఈ ఏడాది ఎలా ఉంటుంది ? గతేడాదితో పోలిస్తే ఏం మార్పులొస్తాయి?
సామాన్యుల దగ్గర్నుంచి రాజకీయ నాయకుల వరకు
ప్రతి ఒక్కరి మదిలో ఇవే ఆలోచనలు సుళ్లు తిరుగుతున్నాయి.
వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీ పీఠాన్ని కొల్లగొట్టాలంటే
మోదీ చరిష్మా, రాహుల్ గాంధీ పాదయాత్ర, కేజ్రీవాల్ క్రేజ్ కీలకంగా మారాయి...

త్రిపుర నుంచి తెలంగాణ దాకా...
- తొమ్మిది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు
- 116 లోక్‌సభ స్థానాల పరిధిలో
- పార్టీలకు అగ్నిపరీక్షగా సెమీ ఫైనల్స్

ఇది ఎన్నికల ఏడాది. ఈ ఏడాది మొత్తం తొమ్మిది రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. 2024లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలు ఫైనల్ అనుకుంటే ఇవి సెమీఫైనల్స్‌గా భావించవచ్చు. 2022లో ఏడు రాష్ట్రాలకు ఎన్నికలు జరిగితే బీజేపీ అత్యంత కీలకమైన యూపీ, గుజరాత్‌తో పాటు ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో తిరుగులేని విజయం సాధించి ఆధిక్యం ప్రదర్శించింది. కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్‌తో సరిపెట్టుకుంటే, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్‌ఆద్మీ పార్టీ పంజాబ్‌లో ఘన విజయం సాధించడంతో పాటు గోవా (2 స్థానాలు), గుజరాత్ (5 సీట్లు)లో ఖాతా ప్రారంభించి జాతీయ స్థాయిలో ఒక కొత్త శక్తిగా ఎదిగింది. దీంతో రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ ఆధిక్యం ప్రదర్శిస్తుంది ? వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి రాజకీయాలు ఎలా మారుతాయన్న చర్చ వేడెక్కిస్తోంది. త్రిపుర నుంచి తెలంగాణ వరకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలు 116 లోక్‌సభ స్థానాల పరిధిలో జరుగుతూ ఉండడంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ సారి త్రిపుర, మేఘాలయాలో తృణమూల్ కాంగ్రెస్ పోటీకి దిగుతూ ఉండడంతో మమతా బెనర్జీ కూడా జాతీయ స్థాయిలో చక్రం తిప్పడానికి సిద్ధమవుతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, పెరిగిపోతున్న ధరలు, సైద్ధాంతికపరమైన విభేదాలు, మత పరమైన విభజనలు,, సామాజిక అస్థిరతలు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఎన్నికల్ని ఎలాంటి మలుపు తిప్పుతాయో చెప్పలేని పరిస్థితులున్నాయి.

బీజేపీ వ్యూహాలు ఇలా..!

కేంద్రంలో అధికార బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకున్న వ్యక్తిగత చరిష్మానే నమ్ముకుంది. వివిధ రాష్ట్రాల్లో స్థానిక అంశాలే కీలకంగా మారినప్పటికీ కమలనాథులు మరోసారి మోదీ మ్యాజిక్‌నే పరీక్షకు నిలబెడుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే కేంద్రం ప్రతీ నిర్ణయం తీసుకోనుంది. అన్నింటికి మించి ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్రబడ్జెట్ ఈ ఎలక్షన్ ఏడాదిలో సలక్షణంగా ఉండే అవకాశాలే ఉన్నాయి. విదేశీ వ్యవహారాలను సమర్థంగా నడిపిస్తున్న మోదీ సర్కార్ వచ్చే సెప్టెంబర్‌లో ఢిల్లీలో జరిగే జీ-20 సదస్సు ద్వారా భారత్ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టామన్న నినాదంతో వచ్చే ఎన్నికల్ని ఎదుర్కోవచ్చంటున్నారు. సదస్సుకు ముందే జమ్ము కశ్మీర్‌లో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని మోదీ, అమిత్ షా ద్వయం భావిస్తోంది. డిసెంబర్ నాటికి అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని పూర్తి చేస్తే మత పరంగా ఓట్లను ఏకీకృతం చేసే వ్యూహం ఫలించి ఢిల్లీ పీఠం మరోసారి తమకే దక్కుతుందన్న ఆత్మ విశ్వాసం అధికార పార్టీలో కనిపిస్తోంది.



కాంగ్రెస్‌కి పూర్వ వైభవం వస్తుందా ?

కాంగ్రెస్ పార్టీకి కొత్త జవసత్వాలు కల్పించే రెండు ఘటనలు 2022లో జరిగాయి. గాంధీ కుటుంబానికి చెందని వ్యక్తి మల్లిఖార్జున్ ఖర్గేకి పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగించడం ద్వారా ఒక కొత్త చరిత్ర నెలకొల్పితే, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మరో చరిత్రగా మారుతోంది. రాహుల్ పాదయాత్రకి వస్తున్న ప్రజాదరణని చూస్తుంటే తనపైనున్న పప్పు ముద్రను తొలగించుకొని రాహుల్ సరికొత్త రాజకీయ నాయకుడిగా ఎదిగే రోజు ఎంతో దూరం లేదనే అనిపిస్తోంది. పార్లమెంటు వేదికగా బీజేపీని ఇరుకున పెట్టేలా మాటల తూటాలు విసురుతూ, వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంతర్గత పోరుల్ని చక్కదిద్దుతూ మల్లికార్జున ఖర్గే తన కొత్త బాధ్యతల్ని సమర్థంగా నిర్వహిస్తూ ఉండడం కాంగ్రెస్‌కి కలిసొచ్చే అంశం. రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్‌లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాటిని నిలబెట్టుకుంటూనే, తమకు అనుకూలంగా ఉన్న కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో విజయం సాధిస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి ప్రధాని మోదీని ఎదుర్కొనే నాయకుడిగా రాహుల్ అవతరిస్తారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

ప్రతిపక్షాల ఐక్యత సాధ్యమా?

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి 2022 తీపి జ్ఞాపకాలనే అందించి వెళ్లింది. జాతీయ పార్టీగా కొత్త హోదా రావడంతో ప్రధాని మోదీ చరిష్మాకు దీటుగా నిలబడే వ్యక్తిగా కేజ్రీవాల్ నిలబడతారని ఆ పార్టీలో కొత్త ఆశలు చిగురించాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 2025లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు తేజస్వి యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతాయని ప్రకటించడం ద్వారా తాను పూర్తిగా రేసు నుంచి తప్పుకున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ సీఎం కేసీఆర్ మరిన్ని రాష్ట్రాలకు తమ పార్టీలని విస్తరించి జాతీయ స్థాయిలో పట్టు బిగించాలని చూస్తున్నారు. ప్రాంతీయ పార్టీల నాయకులందరూ ఢిల్లీ పీఠంపైనే గురి పెట్టడంతో అధికార బీజేపీని ఎదుర్కోవడానికి వీరంతా కలసికట్టుగా ఉండే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో కాంగ్రెస్‌ని కలుపుకుంటూ పోతూ విపక్షాలన్నీ ఒక్కతాటిపైకి వస్తేనే ప్రధాని మోదీని ఎదుర్కొని నిలబడగలరు. ప్రతిపక్షాలు చేతులు కలిపి బీజేపీకి సవాల్ విసురుతారో లేదో ఈ ఏడాదిలోనే తేలిపోనుంది.

2023 కేలండర్

- **ఫిబ్రవరి-మార్చి:** త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలు
- **మే:** కర్ణాటకలో శాసనసభ ఎన్నికలు
- **జూలై- ఆగస్టు:** 10 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు, పశ్చిమ బెంగాల్ నుంచి అత్యధిక సీట్లు
- **నవంబర్-డిసెంబర్:** హిందీ బెల్ట్ రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం తో పాటుగా తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు

సాక్షి హైదరాబాద్

ఆదివారం ၊ 1 ၊ జనవరి ၊ 2023





కంట్రీ క్లబ్‌లో..



ఎఫ్ఎన్‌సీసీలో మంగ్లీ సిస్టర్స్



మాదాపూర్ ఎన్ కన్వెన్షన్‌లో..

2023 తీన్మార్

సిటీ గ్రాండ్ వెల్‌కమ్

యువత కేరింతలు...అదిరిపోయే నృత్యాలు...డీజే మోతలు..

హ్యాపీ న్యూ ఇయర్ కేకలతో శనివారం రాత్రి నగరం దద్దరిల్లింది. 2023 సంవత్సరానికి నగరవాసులు గ్రాండ్‌గా వెల్‌కం చెప్పారు. నగరవ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు ఫుల్ జోష్ తో సాగాయి. వండర్ లా లో సన్ బర్న్ అంతర్జాతీయ డీజేల హంగామాతో ఉర్రూతలూగించింది. కంట్రీ క్లబ్‌లో డీజే ఇక్బాల్ సంగీతం ..నటి స్నేహా గుప్తా నృత్యం కేక పుట్టించింది. పలు చోట్ల ఈవెంట్స్‌లో టాప్ డీజేలు, తారలు తళుక్కుమన్నారు. గేటెడ్ కమ్యూనిటీల్లో కుటుంబ సమేతంగా కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. బాలీవుడ్, టాలీవుడ్ మ్యూజిక్ కూడా ఈవెంట్స్‌లో బాగా వినిపించడం విశేషం. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంట్రల్‌లో గాయని మంగ్లీ తన పాటలతో అలరించారు. ఇక ట్యాంక్‌బండ్‌పై జనం సందడి చేశారు. - సాక్షి, సిటీబ్యూరో



బంజారాహిల్స్ రాక్ క్యాసిల్‌లో..



ట్యాంక్‌బండ్ వద్ద..



చిరాన్ ఫోర్ట్ క్లబ్‌లో..



హైటెక్ సిటీలో..



మాదాపూర్‌లోనో ఓ క్లబ్‌లో..



హైటెక్ సిటీలో డ్రంకన్ డ్రైవ్

ఆస్వాదిద్దాం.. ఆనందం పంచుదాం

కొత్త సంవత్సరం వేళ సరికొత్త పంథా

- సమయాన్ని బట్టి సరైన నిర్ణయాలు తీసుకోవాలి...
- కుటుంబం, స్నేహితులకు కాసింత సమయం..
- అంకితభావంతో కష్టపడితే విజయాలు మన సొంతం
- పలువురు ప్రముఖుల 'కొత్త' మాట..

కొత్త సంవత్సరం అంటేనే మరో ఆశ.., నూతనోత్సాహం, కొంగొత్త ఆశలతో మరో ఏడాదిలోకి అడుగులేసే వేడుక. గడిచిన సంవత్సరం ఇచ్చిన అనుభవాలతో, భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు సాగే ఆనంద కేళి.., జీవితంలో సంతోషం, బాధ, సంతృప్తి, ఆత్మవిశ్వాసం అన్నీ సమపాళ్లలో ఉంటేనే సంపూర్ణమవుతుంది. ఈ సందర్భంగా 2022 ఇచ్చిన అనుభవాలతో పాటు రాబోయే కొత్త ఏడాదిలో ఆశిస్తున్న మార్పులు, ఆలోచనలను 'సాక్షి'తో పంచుకున్నారు పలువురు ప్రముఖులు. వారి అనుభవాలు, ఆకాంక్షలు వారి మాటల్లోనే...!! – సాక్షి, సిటీబ్యూరో

సాహిత్య సంవత్సరం అవ్వాలి...



ప్రకృతి, సమాజం సుభిక్షంగా ఉన్నప్పుడే సంతోషమైనా, ఆనందమైనా. సామాన్యుడు సైతం సగౌరవంగా బతికినప్పుడే ఏ సంబరమైనా. ఈ కొత్త ఏడాది అందరికీ అనువైన అవకాశాలను అందించాలి. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతో గత సంవత్సరం ముగించడం ఆనందంగా ఉంది. అవార్డు వచ్చినా రాకున్నా రచయిత తన పని తాను చేసుకుంటూ వెళతాడు. కానీ అవార్డులు ప్రోత్సాహంతో పాటు యువ రచయితలకు మరింత ఆసక్తిని అందిస్తాయి. కలం ప్రయాణానికి గౌరవాన్ని అందిస్తాయి. సాహిత్యం ప్రజల గొంతుకగా కొనసాగినప్పుడు, సామాన్య ప్రజల కోసం మాట్లాడినప్పుడు ఫలితాలు ఉన్నతంగా ఉంటాయి. వీటితో పాటు రచయితకు వాక్‌స్వాతంత్రం అవసరం. అధికార యంత్రాంగం సాహిత్యం సూచించే మార్పులను ఆహ్వానించగలగాలి. ఈ ఏడాది ఇలాంటి అంశాలతో పాటు తెలుగు భాష ఉన్నతికి అన్నివర్గాల నుంచి ఆదరణ లభిస్తుందని ఆశిస్తున్నా. తెలుగు పత్రికల ప్రాధాన్యం మరింత పెరగాలి.

– మధురాంతకం నరేంద్ర, రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

సరైన నిర్ణయాలతో మంచి భవిష్యత్...



ఎప్పుడైనా సరే...కొత్త సంవత్సరం అందించే ప్రోత్సాహం విభిన్నంగా ఉంటుంది. జీవితంలో ఆటుపోట్లు అతి సహజం. గత అనుభవాలను బట్టి మరింత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటాం. నా సినీ జీవితంలో 2022 ఏడాది చాలా ప్రత్యేకమైనది. కార్తికేయ–2, 18 పేజెస్ వంటి వరుస హిట్‌లతో మరిచిపోలేని అనుభవాలను అందించింది. సమయాన్ని బట్టి సరైన నిర్ణయాలు తీసుకుంటే సగం విజయం సాధించినట్టే అని నమ్ముతాను. యువతకు అతి ప్రామాణికమైన విషయం ఇది. అందరికి వినోదాన్ని పంచడమే నా బాధ్యత. దానికోసం అంకితభావంతో పనిచేస్తాను. ఏ స్థాయిలో ఉన్నా కుటుంబం, స్నేహితులకు సమయం ఇవ్వడం అతిముఖ్యం. ఈ కొత్త సంవత్సరాన్ని వారితోనే గడుపుతాను. నా తదుపరి పాన్ ఇండియా చిత్రం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. ఇప్పుడు నాపైన బాధ్యత మరింత పెరిగింది.

–నిఖిల్ సిద్ధార్థ, టాలీవుడ్ సినీ హీరో

కొంగొత్త సౌకర్యాలు...కొత్త ఆశలు





గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడచిన సంవత్సరంలో జీహెచ్ఎంసీ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. నూతన సంవత్సరంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశం, మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు. కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. కమిషనర్ లోకేశ్‌కుమార్,అధికారులు, సిబ్బంది సమన్వయ కృషితో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలందించగలమన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. – మేయర్, డిప్యూటీ మేయర్


ఆశాజనక ఏడాదికి స్వాగతం



అత్యంత ఆశాజనకంగా ప్రారంభమవుతున్న సంవత్సరం 2023. దీనికి ఘనంగా స్వాగతం పలుకుతున్నా. ప్రస్తుతం 'బటర్‌ఫ్లై' అందించిన విజయాన్ని ఆస్వాదిస్తున్నాను. 2022లో ప్రేక్షకులు వరుసగా మూడు సూపర్ హిట్‌లను అందించారు. సంతృప్తిగా ఈ ఏడాదిని ముగిస్తున్నాను. వారి అభిమానాన్ని కాపాడుకోవడం కోసం ఎంతైనా శ్రమించవచ్చు. నేను ఎలాంటి సెలవులను ప్లాన్ చేసుకోలేదు. చాలా కష్టపడి పని చేసిన తర్వాత కాస్త ఖాళీ సమయం దొరికింది. నా కుటుంబంతో గడపడానికి ఇంటికి (కేరళ) వెళ్తున్నా. నా కుటుంబంతో కలిసి నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకొంటాను.

– అనుపమా పరమేశ్వరన్, సినీనటి

లైట్ తీస్కో.. బట్ నో రిలాక్స్!



మన కష్టాన్ని, కృషిని మళ్లీ ఒకసారి గుర్తు చేసుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవడానికి కొత్త ఏడాది మంచి సమయం. లక్ష్యాల కోసం అంకిత భావంతో కష్టపడటం, తద్వారా వచ్చిన విజయాలను ఆస్వాదించడం నా లక్షణం. ఫలితాలు అనుకూలంగా లేనప్పుడు లైట్ తీసుకుని మళ్లీ ప్రయత్నం చేస్తుంటా. ఆత్మస్థైర్యాన్ని కోల్పోవడం, రిలాక్స్ అవ్వడం నా డైరీలో ఉండవు. జీవితాన్ని ఆస్వాదించడం ఒక కళ.., అదే దారిలో మరో నూతన సంవత్సరాన్ని మొదలుపెడుతున్నా. –పారుపల్లి కశ్యప్, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు

న్యూస్‌రీల్

విజిబుల్ పోలీసింగ్ పెంచుతాం

- రాచకొండ నూతన సీపీ డీఎస్ చౌహాన్
- మహేశ్ భగవత్ నుంచి బాధ్యతల స్వీకరణ



సాక్షి, సిటీబ్యూరో: 'విస్తీర్ణంలో దేశంలోనే అతి పెద్ద పోలీసు కమిషనరేట్ రాచకొండ. ఇందులో అర్బన్, గ్రామీణ ప్రాంతాలు రెండు మిళితమై ఉంటాయి. కాబట్టి ఒకే తరహా పోలీసింగ్ అంటే కుదరదు. ప్రాంతం, సమస్యలకు తగ్గట్టు పోలీసింగ్ చేయాల్సి ఉంటుంది' అని రాచకొండ పోలీసు కమిషనరేట్ నూతన కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ అన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో మాజీ సీపీ మహేశ్ భగవత్ నుంచి అయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా 'సాక్షి' తో మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచి ప్రజలకు రక్షణ, భద్రత కల్పిస్తామని తెలిపారు. అర్బన్ ప్రాతాల్లో సైబర్ నేరాలు, ఒక ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు, మరికొన్ని ప్రాంతాలలో నేరాలు, ఇంకొన్ని చోట్ల మానవ అక్రమ రవాణా, ఇతరత్రా నేరాలు జరుగుతున్నాయని, వీటన్నిటినీ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం రాచకొండలోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలీసులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ సుధీర్ బాబు, డీసీపీలు సన్ ప్రీత్ సింగ్, రక్షితా కృష్ణమూర్తి, నారాయణ రెడ్డి, మురళీధర్, సలీమా, శ్రీ బాలా దేవి, అదనపు డీసీపీ నర్మద తదితరులు పాల్గొన్నారు.

ఐటీ కారిడార్‌కు మరో మణిహారం

కొత్త సంవత్సర కానుకగా కొత్తగూడ ఫ్లై ఓవర్ ప్రారంభం నేడు

ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

- ఐటీ కారిడార్‌లో ప్రయాణం మరింత ఈజీ
- ప్రాజెక్టు వ్యయం రూ.263 కోట్లు



కొత్తగూడలో ప్రారంభానికి సిద్ధమైన ఫ్లైఓవర్

సాక్షి, సిటీబ్యూరో/గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి.. సిగ్నల్ లేని ప్రయాణానికి మార్గం సుగమమం చేసేందుకు మరో ఫ్లైఓవర్ కొత్త సంవత్సర కానుకగా ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఐటీ కారిడార్‌కు మరో మణిహారంగా కొత్తగూడలో నిర్మాణం పూర్తయిన ఫ్లైఓవర్, అండర్‌పాస్‌లను ఆదివారం మునిసిపల్ ఐటీ శాఖల మంత్రి కె.తారక రామారావు ప్రారంభించనున్నారు. దీనిద్వారా ఆల్విన్‌కాలనీ నుంచి గచ్చిబౌలి కూడలి వరకు సిగ్నల్ లేని ప్రయాణం సాధ్యం కానుంది.

ఫ్లై ఓవర్ వివరాలు..

- రూ.263.09 కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ నిర్మాణం
- ఫ్లై ఓవర్‌తోపాటు 470 మీటర్ల పొడవు, 11 మీటర్ల వెడల్పుతో అండర్‌పాస్
- ఫ్లైఓవర్ పొడవు దాదాపు 3 కి.మీ.
- 2, 3, 4, 5 లేన్లుగా గ్రేడ్ సెపరేటర్‌గా నిర్మాణం
- ఎస్సార్‌డీపీ ద్వారా చేపట్టిన పనుల్లో ఇది 18వ ఫ్లైఓవర్
- ప్రత్యేక ఆకర్షణగా ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

ఉపయోగాలు..

- గచ్చిబౌలి వైపు నుంచి ఆల్విన్‌కాలనీ జంక్షన్ వైపు వన్‌వే ఫ్లైఓవర్‌గా ఇది అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి వైపు నుంచి వచ్చే వాహనాలు, మసీద్‌బండ, బొటానికల్ గార్డెన్ నుంచి వచ్చే వాహనాలు ఫ్లైఓవర్ పైకి వెళ్తాయి. మాదాపూర్ లేదా హఫీజ్‌పేట్ వైపు వెళ్లవచ్చు. హఫీజ్‌పేట్ నుంచి వచ్చే గచ్చిబౌలి, బొటానికల్ గార్డెన్ వైపు వెళ్లే వాహనాలు అండర్ పాస్ ద్వారా వెళ్తాయి. దీంతో శరత్ సిటీ క్యాపిటల్ మాల్, కొత్తగూడ జంక్షన్‌లపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గనుంది.
- కొండాపూర్, మాదాపూర్, కొత్తగూడ, హఫీజ్‌పేట్, బొటానికల్ గార్డెన్, గచ్చిబౌలి ప్రాంతాలకు సులభతరంగా రాకపోకలు చేయవచ్చు.
- కొత్తగూడ, కొండాపూర్ బొటానికల్ గార్డెన్ జంక్షన్లలో వాహనదారులకు ఊరట.
- ఆల్విన్ కాలనీ నుంచి గచ్చిబౌలి కూడలి వరకు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం.
- మాదాపూర్ నుంచి బొటానికల్ గార్డెన్, గచ్చిబౌలివైపు వెళ్లే వారు ఇక సులభంగా రాకపోకలు సాగించే అవకాశం.
- గచ్చిబౌలి కూడలి నుంచి బొటానికల్ గార్డెన్, కొండాపూర్, కొత్తగూడ, ఆల్విన్‌కాలనీ, మాదాపూర్ ప్రాంతాలకు ఎలాంటి ఆటంకం లేకుండా రాకపోకలు సాగించే అవకాశం
- ట్రాఫిక్ సమస్య, సమయం, వాహనాల ఇంధనం ఖర్చు తగ్గుతాయి.

నిబద్ధతలో మార్పు లేదు

- ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్




క్యాలెండర్ తేదీలు మారవచ్చు కానీ ఎస్సార్‌డీపీ కింద రహదారుల మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి మా ప్రభుత్వం నిబద్ధత స్థిరంగా ఉందని మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. కొత్తగూడ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వ్యాఖ్యలు చేశారు. నగరంలో రెండో అతిపెద్ద మల్టీలెవెల్ ఫ్లై ఓవర్ ఇది అని పేర్కొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన..

ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ, డీఈ భరద్వాజ్, ఏఈ పరమేష్, ఏఈ శివకృష్ణ, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ సురేష్, మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నవీన్, బోస్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, నర్సింహ్మసాగర్,ఖాజా, రామకృష్ణ ఆంజనేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ చిక్కులకు పరిష్కారం..



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీకారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ నాలెడ్జిసిటీ వంటివి ఏర్పాటు కావడంతో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తీర్చడానికి మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గచ్చిబౌలి, బయోడైవర్సిటీపార్కు, మాదాపూర్ వంటి ప్రాంతాలలో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం జరిగింది. తాజాగా కొత్తగూడ ఫ్లై ఓవర్, అండర్‌పాస్‌లతో ట్రాఫిక్ చిక్కులు తప్పనున్నాయి.

– ఆరెకపూడి గాంధీ, ప్రభుత్వవిప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే

Education

■ ANUDIP FOUNDATION FREE JAVA FULL STACK TRAINING & PLACEMENT SUPPORT Q: IT/Computer SCIENCE 2018-22 PASS OUT ONLY LAST DATE 7/1/23. PH: 7995554333. [H-786814]

Real Estate

■ బెంగుళూరు హైవేలో కమర్షియల్ ప్లాట్ కావాలి. షాద్‌నగర్, జడ్చర్ల, చుట్టుప్రక్కల క్లియర్ టైటిల్‌తో ల్యాండ్ కావలెను. సంప్ర : 76718 86273 [V-5587]

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6046]

■ We are Providing HMDA Approved Open Plots & Flats & Villas in Bowrampet Village, Near Oakridge International School. Ph: 9703333367, 9949979584. [H-776740]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లుకట్టి ఇవ్వబడును అతి తక్కువ Sft రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. Ph: 9676804219 [HA-90233]

■ ABR/ కన్‌స్ట్రక్షన్స్: మీ స్థలంలో మెటీరియల్ కాంట్రాక్టు పద్ధతిలో గ్రౌండ్ & 1st ఫ్లోర్ S.Ft 1,400/- కే ఇల్లు కట్టి ఇవ్వబడును. A1 స్పెసిఫికేషన్‌తో వివరాలకు. Ph: 9989826916 [H-776745]

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు క్వాలిటీ మెటీరియల్‌తో 20 సం॥ అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-792628]

FLAT FOR SALE

■ Flat for Sale 3BHK 1340 Sft, Car Parking, SR Towers, Opp. Donbosco School, Near Brigade Citadel, Moti Nagar, Hyderabad, Ph: 9394004807. [HA-091]

■ Kondapur Spring Valley : East & West Facing, HMDA, New Deluxe 3 BHK (1515 S.ft) Flats for Sale. Ready to Occupy. 100%Vastu. ✆ 85559 49100, 80084 83678 [B-2397]

■ Neredmet, Beside Rama Krishna Puram Rythu Bazar 2&3 BHK DLX Flats, Occupation 8 Months, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865 [HA-89465]

■ Sec-Bad Cantonment, Quiet Peaceful, Pollution free Location, 3BHK Flates Nearing Completion Gated Community, Clubhouse, Swimmingpool, Call Now 8247859501. [H-776640]

■ HMDA Approved Gated Community Apartment Flats @25,99,999/- only, ORR 3.5KM, Bomaraspet, Shamerpet Mandal 1110SFT, 2BHK Flat Including All Offers only Dec 31st. Ph: 9951549549 [H-776597]

■ Sale 2 BHK Deluxe flats 202, 203, Shiva residency, Sub Registrar office Moosarambagh. PH: 9892477390 [H-46575]

■ BJ's Nirvana, 2BHK & 3BHK Deluxe Flats for Sale, Panchsheel Road No. 9, Suchitra. Ph: 9502986982, 9959564064. [HA-2656]

■ Nagole Bandlaguda AP Housing Board Colony Opp: Bus Depo 1BHK, W/F, 4th Floor, Block A2, 14 Lakhs. Ph: 9502997237, 8978141868. [H-787355]

■ Ready to Occupy 2 BHK, 3 BHK Flats for Sale ZR Ivory Towers Pipe Line Road Jeedimella Kompally, Secunderabad. Cell:9177710221 [H-786771]

■ 3 BHK New Flat 1627 sft Red Brick Construction 3 side Road and 3 side ventilation 100% Vasthu Ready to occupy with all Amenities like intercom Security, GYM, KIDS Play area, Car Parking Etc. Opp: Ratnadeep super Market, Ner ShivaLayam Temple, Puppalguda, Hyd. T.S.89 PH: 6301361026/8008348325 [HA-1483]

FOR SALE

■ అతి తక్కువ ధరలో ఇబ్రహీంపట్నంకు దగ్గరలో HMDA LRS Full Paid Open Plots గజం కేవలం 3700/- మాత్రమే. ఫోన్ : 9030405854. [WB-45840]

■ ECIL-Jawahar nagar 3 Floors New Building East Facing Huda 5000 Sft 213 Sqyds Close to Dammaiguda main Road Price 2Cr Cell:9704511481 [H-786770]

HOUSE FOR SALE

■ వనస్థలిపురం FCI కాలనీలో 40" Rd. S/F 267 గజాలు Single Shop, Lift + G+3, Scm: Commercial 9000 Sft. కొత్త ఇల్లు అమ్మకం. ఫోన్: 9849688626. [HA-1482]

■ 2BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans. B.Bheem Reddy, Ph: 8885060741 / 9700974808. [HA-9587]

■ North Facing Triplex House in DD Colony, Bagh Amberpet in 500 Sq.yds with 6000 Sq.ft. Buildup Area 2 Halls & 5 Bed Rooms, No. Brokers. Pls. Ph: 9948141712, [H-792637]

■ Vasavi Constructions New Projects in Maheshwaram 60 sq.yds 1BHK Luxurious Indo House Just 13 Lakhs Limited Offer Only Loan Available. 9603040218 / 9381158733 [H-776695]

■ Old Alwal 2250 Sft. N/F Duplex House with Home Theater Room, with Fully Furnished 150 Sq. Yard. for Sale. Ph: 7285944944, 7095699699. [H-776748]

■ G+1, N/W, 150 Sq.yds / 2250 Sft, 5Yrs, Dr's Lavish 4Bhk,, near Gachibowli / Narsingi Metro-1.59cr @ 9849271323(w) 9441340044(p) [H-779929]

■ Nagole Bandlaguda Shivani Nagar Rd-2, 214 Sq. Yds., G+2 Indp. House E/F 24 Hrs. Water 100% Vastu, Car Parking, Ph: 9502997237, 8978141868 [H-787356]

■ Pragathi Nagar 213 Sq.Y, E/F G+2, Kukatpally, DSNR, Bharatnagar 297 Sq.Y., Mohan Nagar, Kothapet. Ph: 9849240270. [H-787358]

LAND FOR SALE

■ మహేశ్వరం-మన్‌సాన్‌పల్లి-నాగారం-అమీర్‌పేట్-దుబ్బచర్ల-శ్రీశైలం హైవే లోని భూములు మరియు రీ-సేల్ ప్లాట్లు కొనబడును. Ph: 9966521191 [H-776592]

■ 40 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్, నీళ్లు కలిగి క్లియర్ టైటిల్ తో అమ్మకానికి కలదు. నాగార్జునసాగర్ దగ్గర, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8499870866, 9115842234. [H-776444]

LEASE/RENT

■ కమర్షియల్ స్పేస్ లీజ్/రెంట్‌కు కలదు 1st & 3rd Floor 2524 sft B.N. రెడ్డి ENCLAVE బింగోజి గూడలో బ్యాంక్స్, సూపర్ మార్కెట్స్, ల్యాబ్స్, ఆఫీస్‌లకు అనుకూలం.సంప్ర॥ 6304967519 [H-776500]

PLOT FOR SALE

■ మల్కాజిగిరిలో 150 గజాలలో ప్లాటు, 267 గజాలలో G+1 ఇల్లు ECIL లో 1700 Sft. 3BHK & బీబీనగర్ 300 గజాలలో (24 టేకు చెట్లు) ప్లాట్ అమ్ముటకు, కొనుటకు సం॥ ఫోన్: 8074755943 [H-792562]

■ కాకినాడ భానుగుడి 80 అ॥ మిలటరీ రోడ్‌లో దక్షిణం, స్మార్ట్‌సిటీ 80 అ॥ E/F కమర్షియల్ స్థలములు డవలప్‌మెంట్‌కు/ అమ్మకము. ఉప్పాడ బీచ్‌రోడ్‌లో DTCP స్థలములు కలవు. PA స్వామి. ✆ : 98481 07949 [R-370]

■ ప్లాట్స్ @ కొత్తూరు అప్రూవ్డ్ లేఔట్స్‌లో P&G ఇళ్ల ప్రక్కనే 66/80 రోడ్ ఫేసింగ్, సిటీబస్, Rly. స్టేషన్, H/W Nr 150 రోడ్ From ORR అతి తక్కువ ధర గ॥8000/-. ఫోన్ : 9490981055. [HA-10811]

■ నాగారం ఐకాన్ ఫ్యాక్టరీ వెనుకాల గోడకు ఆనుకొని ఉన్న 543 గజాల ప్లాటు (స్థలం), సౌత్ ఫేసింగ్ 20 అడుగుల రోడ్డుతో అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. ఫోన్ : 9949751954 [H-776737]

■ కోహెడ ORR అతి దగ్గరలో ఇళ్ళ మధ్యలో Survey No. 24, 75ft Rd. E/F 200 Sq.yds. Full LRS Paid Loan Facility. ఫోన్: 9849688626. [HA-1481]

■ HMDA అప్రూవ్డ్ ప్లాట్లు @ చౌటుప్పల్, విజయవాడ, హైవే ఫేసింగ్ చ.గజం. రూ.12000/-, & యాచారం సాగర్ హైవే ఫేసింగ్ చ.గజం. రూ. 11000/- వివరాలకు సంప్ర.: 8247505892. [H-792678]

■ నారాయణఖేడ్ లో 369 ఎకరాల మెగా వెంచర్లో ఎర్ర చందనం మొక్కలతో & Free Resort తో కలిగిన 605 SQD కేవలం 5 లక్షలు, మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9000838648. [H-792718]

■ యాదగిరిగుట్ట అభివృద్ధి ఒక అద్భుతం ప్రతి కుటుంబానికి యాదాద్రి దగ్గర ఒక స్థలం ఉండాలి అన్ని డెవలప్‌మెంట్స్ గల DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. Ph: 9177151699, 9396882299 [H-776586]

■ మహేశ్వరం E-City, Wipro కి 100 MTS దగ్గరలో HMDA ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీమ్ కావలెను. జనవరి 1 లోపు ప్లాట్స్ కొన్న వారికి 10 గ్రామ్. గోల్డ్ ఉచితం. ఫోన్ : 9100048061 [H-792715]

■ Near ORR గౌరెల్లి to భద్రాచలం NH.930 ఆనుకొని New HMDA వెంచర్ తారామతిపేట్‌లో అతి తక్కువ ధరలో ప్లాట్లు అమ్మబడును. 9703220333 [HA-10814]

■ షాద్‌నగర్ DTCP లేఔట్ & జడ్చర్ల దగ్గరలో ఫాంల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ EMI సౌకర్యం కలదు. రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. ఫోన్ : 7702103049, 7013517985. [HA-10812]

■ 25 సెంట్ల భూమి కేవలం 5 లక్షలు మాత్రమే. ఎర్ర చందనం ఫామ్ ల్యాండ్స్ చరిత్రలోనే అతి తక్కు ధరకు భూమి+మొక్కలతో రిజిస్ట్రేషన్ చేస్తున్న ఏకైక సంస్థ. ✆ 90144 01479, 99598 36098 [B-722]

■ రాజాపూర్ @NH-44 దగ్గర 0% ఇంట్రెస్ట్ తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్‌తో 147 గజాల 'MUDA' లేఅవుట్ ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్ కు సంప్ర.: 9949695027. [H-792757]

■ మహేశ్వరం Opp: SEZ WIPRO MALBAR HMDA అప్రూవ్డ్ విల్లాప్లాట్లు కలవు జనవరి మొదటి వారంలో ప్లాట్లు కొన్నవారికి 7 గ్రామ్స్ గోల్డ్ ఉచితం సంప్ర: 9000373867 [H-792684]

Launching Offer
Bongloor ORR Exit No.12 On Sagar Road
100 Feet Road Facing
Adibatla Municipality
hmda TS RERA
LP No.000121/LO/PLG/HMDA/2022 P. 024005164
Registration Free, Bank Loan
SRI GURUDATTA DEVELOPERS
SGD 9848475375 9848868351

■ Step In To The New Your Witha A New Plot: In Your Live's HMDA Approved Open Villa Plot @ Maheshwaram Opp: SEZ Wipro, Malbar Gold Call: 8143655442 / 7032272726 [H-792685]

■ Plot for Sale 267 Sq. yds at Dullapally, Beside Ashoka La Mansion Petrol Bunk, Ph: 9397939899. [H-787357]

■ ORR Exit No. 4 Sulthanpur Near Bheeramguda HMDA Approved 273 Sq. Yards Plot For Sale. Contact: 9652006827. [H-792763]

■ LAUNCHING OFFER 23Acres Mega Gated Community DTCP/RERA Approved Plot LP-0003/2022, Shad Nagar Municipality, Ph: 7306267567. [HA-036]

■ Plot For Sale only 3.5 Lakhas For 605Sq.yds (5 Guntas) Farm @ Narayankhed with Sandalwood Plants. 9963180878@ 9182703926 [H-748346]

■ Attapur - Rajendra Nagar (Buduel) 705Sq.yds West 40ft Road Contact: 8125615976 [H-776744]

■ Malkajgiri Deendayal nagar South 300Sq.yds, East Anandbagh South 346Sq.yds Contact: 8008596333 [H-776743]

■ Thumkunta 3 Side Road.688 Sqyds, @sqyd Rs.28,000/- Neg. Clear titles, Direct Reg. Only interested Call: 9391371548, 8019698838 [H-776741]

■ HMDA-DTCP-YTDA Open Plots @ Adibatla, Aleru, Bibinagar, Janagam, Raigiri & Yadagirigutta. Cell: 9391130997 [H-792751]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-776588]

BUSINESS OFFER

■ అర్జెంట్ మంచి ప్రాఫిట్ గల బిజినెస్ కోసం (Vegetable & Fruits) ఇన్వెస్టర్స్ కావలెను. మంచి ప్రాఫిట్ రిటర్న్స్ ఇవ్వబడును. ఫోన్ : 7674990470 [H-792635]

■ Happy New Year: We Supply New Year Gifts with your logo Printing: T Shirts, Caps, Umbrellas, Silver Coins & Demo Tents. Call: 9246222211, www.demotent.in [HA-10019]

INSURANCE

■ కోటి రూ॥ల మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10016]

HOME NEEDS

PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు నివారణ, న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282 / 8333030227. [HA-10005]

■ ARG పెస్ట్ కంట్రోల్, టర్మి ట్రీట్‌మెంట్, బొద్దింకలు, తెల్ల తెలుసు పురుగులు, హ్యాండ్స్, రూ. 599/- రెజిస్, బెడ్ బాగ్స్, 2BHK రూ. 2,000/-, 3BHK రూ. 2,500/-, 10 సం॥లు గ్యారంటీ సంప్ర.: 9912808736, 9846292474. [H-792560]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Sandeep Pakanti S/o. Purushotham Reddy Pakanati, R/o. Flat no: 401, Elite Sai Srinivasa Residency, New Samathapuri Colony, Nagole, Hyd-500035, T.S. have changed my name as "SANDEEP REDDY PAKANATI. [H-776448]

■ I, T Sai Chandana alias Sai Chandana Thakur alias Chandana Singh Vaish W/o. Nitin Kumar Vaish R/o. 8-3-229/WY27, Womens Society, Rd No-11, Jubilee Hills, Hyderabad, Telangana-500033, have changed my name and shall hereafter be known as Chandana Singh Vaish. [DA-31083]

SECOND SALE

సెకండ్ సేల్
హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలకు సంబంధించిన పూర్తి ఫర్నీచర్, కంప్యూటర్స్, కిచెన్ సామాగ్రి అమ్మబడును.
Ph: 9949852911

LOST

■ I, Yadavalli Bhavani w/o Late Y.V.S Krishna Murthy R/o No:1-10-29, Ashok nagar, Musheerabad, Hyd, that I have lost my Original sale Deed Doc No:771/1970 ,Dated 22/7/1970 Which was Registered joint sub Regr Hyd West, Doc misplaced while shifting house by me after lot of searching I have Doc Beyond recovery. Iam unable to trace it & in Future I Shall Submit Joint Sub Regr Hyd West if any found it Ph: 9848316314. [H-787419]

■ I, Shaik Elahee Baba S/o. Shaik Golan Hussain Abdulla R/o. H.no.8-3-228/678/1477 Sriram nagar, Yousufguda Hyd. I Lost my Passport No. T0614244 by Traveling home to Sriram nagar. anyone find call: 8801081337. [H-776643]

OLD AGE HOME

■ శ్రీకాంత్ హోంకేర్: వృద్ధులను, పిల్లలను, పేషెంట్లను చూసుకొనుటకు M/F ఆయాలు కా. & నమ్మకం గల ఆయాలను మీ ఇంటి వద్దకే పంపబడును. Ph: 6304065417, 7780186358 [H-776628]

■ త్రివేణి హోంకేర్. వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకోవడానికి, వంట, ఇంటి పనికి వర్కర్స్‌ను మీ ఇంటికే పంపబడును. Ph: 9160900023, 9160900024 [H-784935]

TOURS & TRAVELS

■ జనవరి-18వ కర్నాటక యాత్ర * ఫిబ్రవరి-5 శ్రీలంక యాత్ర * మార్చి-5 రామేశ్వరం యాత్ర * ఏప్రిల్-8 కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర. జంగం శ్రావణ్ స్వామి. 9704841370, 9491010560. [HA-9561]

■ శ్రీ విఘ్నేశ్వరటూర్స్ ఒరిస్సా 7మార్చి, నేపాల్ ఏప్రిల్ 27, చార్‌ధాం మే 15, తమిళనాడు, కర్ణాటక, శ్రీలంక, సింగపూర్, మలేషియా గుజరాత్ కలవు. Ph: 9908116171 [H-786761]

Wanted

■ అర్జెంటుగా ప్రముఖ మ్యాట్రిమోనిలో పని చేయుటకు Fresh/Exp. గల స్త్రీలు కావలెను Q: 10th -డిగ్రీ, Sal: 6-15k, ఉప్పల్, రామాంతపూర్, అంబర్‌పేట్ వారికి ప్రాధాన్యత. ఫోన్: 8247406177. [H-787461]

■ ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729991155, 9848005286 [Y-1052631]

■ ఆఫీస్ లో పని చేయుటకు బాయ్స్ (హెల్పర్స్) కావలెను. 195 వాయుపురి, ECIL, చుట్టు పక్కల వారి ప్రాధాన్యత. ఫోన్ : 9949994362. [HA-90221]

■ పనిమనిషి కావలెను. USAలో ఇద్దరు పిల్లలను చూసుకుంటూ ఇంటి, వంటపని చేయుటకు VISA గల ఆడవారు కావలెను. ఫోన్: 9441903207 / 7207808060 [H-792717]

■ MGBS గౌలిగూడ చమన్ వద్ద హాస్పిటల్ గార్మెంట్స్ కుట్టడానికి (పీస్ వర్క్) అనుభవం గల పురుషులు / స్త్రీలు వెంటనే కావలెను. ఫోన్ : 9866519669. [H-792566]

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 - 20,000 వరకు జీతంగా సంపాదించవచ్చు. మరిన్ని వివరాలకై సంప్ర:6301728311 [G-776235]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్‌ను చూసుకోవడానికి వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9848571888. [H-786810]

■ ప్రముఖ ఆఫీస్ లో సెక్యూరిటీ గార్డ్స్, ASO, ఫీల్డ్ ఆఫీసర్స్, హౌ॥కీ. బాయ్స్, (M/F) కావలెను, 8-12 గం.లు. Age 18-40y. Qly: 0-డిగ్రీ, జీ.12-20 వేలు, జూబ్లీహిల్స్. ఫోన్: 9063239926, 9154219926. [H-779924]

■ పురుషులు మరియు మహిళ 3 వీలర్ & 2 వీలర్ డ్రైవర్లకు అవకాశం-నెలకు 20-35K వరకు సంపాదించండి. ఎలక్ట్రిక్ ఆటో/బైక్ ఉన్న లేకున్నా మాతో చేరే అవకాశం. డే డ్యూటీ. ఆసక్తి ఉన్నవాళ్లు కాల్ చేయండి: 7036018648 జాబ్ లొకేషన్: Hitech City and Uppal. [WB-46830]

■ KPHB హైదరాబాద్‌లో ఉన్న మా Cloud Care Solution's Institute నందు రిసెప్షనిస్ట్ & లేడీ టెలికాలర్స్ కావలెను. Q: Inter, Deg, జీ: 10-15 వేలు. Ph: 8179605969, 8143803801 [H-776596]

■ పంజాగుట్టలోని హాస్టల్లో మాస్టర్ కింద పని చేయుటకు అసిస్టెంట్ (ఫ్యామిలీ) కావలెను. (మంచి జీతం+వసతి+భోజనం కలదు.) Ph: 9949633117, 9848470329 [H-776631]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776222]

■ కంపెనీ M.D సరికి Good Looking పర్సనల్ సెక్రటరీ (F) కావలెను. State Travel with MD, వ: 20-30, Q: డిగ్రీ, జీ: 15K-18K కాలిమందిర్, Hyd. 9182970057 [H-779928]

■ వసుంధర Old Age Home & కేర్ లో పనిచేయుటకు హెల్పర్స్, ఆయాలు, నర్సులు (స్త్రీ / పు) కావలెను. జీ : 15,000/-నుండి 45,000/- + రూమ్ + భోజనం ఫ్రీ. ఫోన్: 95424 48844, 040-27554488. [V- 775070]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10017]

■ స్వయం ఉపాధి శిక్షణ తక్కువ పెట్టుబడితో ఇంటి వద్దనే ఉంటూ 8 రకాల బిజినెస్‌లు మరియు ప్యాకింగ్ వర్క్ చేస్తూ నెలకి 12వేలు నుండి 25వేలు వరకు. ఫ్రీ ట్రైనింగ్. ఫోన్: 80748 51049, 93478 87614 [V- 776951]

■ RS ఉత్తరిక చిట్ ఫండ్ Pvt. Ltd. తర్నాక బ్రాంచ్ లో సేల్స్ మేనేజర్స్ సాలరీ 20K.+ ఇన్సెంటివ్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్, సాలరీ 18K. + ఇన్సెంటివ్స్, (M/F) కావలెను. ఫోన్ : 9948797272. [H-792567]

■ అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ RTC కార్గో సర్వీస్ కి బాయ్స్ అటెండర్స్, సెక్యూరిటీ, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను (కన్సల్టెన్సీ కాదు) ఫోన్ 040-66366664, 9392663777, 9246663777 [H-792901]

■ 20 సం॥లోపు, యువకులు హెల్పర్లు, (హౌస్ కీపింగ్, ఎలక్ట్రికల్, కార్పెంటరీ) గా కావలెను (SSC 9000/-PM) దిల్‌సుఖ్ నగర్, Hyd. ఫోన్ : 9000779933 [HA-2656]

■ బేబీకేర్, పేషెంట్ కేర్, ఇంటి పని వంట పని చేయుటకు అర్జెంటుగా కావలెను. జీతం. 15-20 వేలు, రూం+మీల్స్ ఫ్రీ, 24/7, 12, 8, 4Hrs. ఫోన్ 7995239246, 8978503905, 7702362998, 7075052291 [HA-28457]

■ తాపి పనివారు కావలెను. శంషాబాద్ Rampalli దగ్గరలో తాపి పని చేయుటకు తాపి పని వచ్చిన వారు వెంటనే Whatsup సంప్రదించండి. Whatsup Call or Whatsup Text Ph: 9866063372 [H-776450]

■ శ్రీ శివశక్తి మ్యాన్‌పవర్ సర్వీసెస్, HYD కై హౌస్‌కీపింగ్ సెక్యూరిటీ గార్డ్ నర్సులు, టెలికాలర్స్, సూపర్‌వైజర్ కావలెను సంప్ర: 9701020520/9502160290 [H-792766]

■ ప్రపంచ ఆరోగ్యమైన - సర్వరోగ నివారిణి ప్రొడక్ట్‌ను P/F టైం. డోర్ టు డోర్ సేల్స్ కోసం స్త్రీ/పు కావాలి. నెలకు రూ. 25 వేల ఆదాయం. మిస్ కాల్ 9494949937/24 www.fitnessfoods.co [H-792569]

■ WALK-IN: Machine Trainee Opperators. 10+2/Degree/ITI/చదివిన అభ్యర్థులు కావలెను. జీతం 13500 (ESI+PF), Contact: అరుణోదయ ప్రింట్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్. Apparel Export Park దూలపల్లి, HYD-14 [H-792722]

■ WALK-IN: Machine Helpers: 10th చదివిన అభ్యర్థులు కావలెను. జీతం 11500 (ESI+PF), Contact: అరుణోదయ ప్రింట్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్. Apparel Export Park దూలపల్లి, HYD-14 [H-792721]

■ భార్యాభర్తలు ఇంట్లో పని చేయడానికి కావలెను. ఓల్డ్ బోయిన్‌పల్లి రూమ్+జీతం. బాలానగర్×రోడ్ స్టీల్ షాపులలో పని చేయుటకు లేబర్ కావలెను. 9440414786. [HA-90413]

■ Urgently Required Assistant Accountant 2 To 3 Years Exp. in Tally, ESI, PF And GST, Good Salary, @Banjara Hills, Ph: 9885124514 [HA-840]

■ 100% Job Orented Course, Learn how to earn Part-time, Full time income from Home or by getting Job, Graduate or Under Graduate, Seperate Classes for Girls. Visit Excl Digital Marketing Academy @ saidabad. Opp: Emperial Hotel. Cont.: 9866395461. [H-792686]

■ Wanted ITI Civil / Diplomo Civil Holder To Work at Bank Valuers Office Warangal Send Resume, Whatsapp No : 95057 99599 [V- 776958]

FACULTY TEACHERS

■ Req. Lecturers for Reputed IIT/ NEET Academy for foundation classes, 8th-12th for Maths, Phy. Chem & Bio Min 3yrs. Exp. Ph: 7036645108. [HA-90351]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023

GREETINGS

■ DTCP అలేరు 6500 గజం. మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్, రిటైర్డ్ హౌస్ వైఫ్ కావలెను. EMI కలదు. కమీషన్ + Inc. ఆఫీస్ నాగోల్ చెక్‌పోస్ట్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్: 7893576805. [H-787417]

■ భువనగిరి వరంగల్ హైవే కి అత్యంత దగ్గరిలో గజానికి 3999/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్: 9010212991. [H-787417]

■ Happy New Year... హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్‌టేకర్స్ ఇంటికి పంపబడును, 20-50Y స్త్రీ/పు 24/7 మా వద్దనే ఉండి, లాంగ్‌టర్మ్ డ్రైవర్స్, వర్కర్స్ కావలెను. జీ. 16-20K ఫోన్ : 6309807798. [H-776598]

■ నాజీవిత భాగస్వామి దివ్యకి మరియు నా ముద్దుల కుమారుడు అక్షిత్‌కు నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు. ప్రేమతో మీ శివకుమార్. ఫోన్ : 8523819996. [H-776600]

■ మా కస్టమర్లకు, మరియు శ్రేయోభిలాషులకు, మిత్రులకు Vishwateja Homes & Developers వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు... ఫోన్ : 9951549549 [H-776599]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు: మన్‌సాన్‌పల్లి IT SEZ & RRR దగ్గరలో 121, 242 గజలలో ఫామ్ ప్లాట్స్ కలవు క్లియర్ టైటిల్, స్పాట్ రిజి. ఫ్రీ ఫ్యామిలీ సైట్ విజిట్. ఫోన్ : 9000378124. [H-776641]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలతో: మా కార్పొరేట్ కం. "లో వర్క్ చే" రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ (F) Age: 18-40yrs. Qly. ఇంటర్ + జీతం+ INCV. డైరెక్ట్ జాబ్ సంప్ర.: 9618831719 [H-776641]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలతో: శంషాబాద్ మున్సిపాలిటీ సాతంరాయి VNR PARK LANE 600 Sq.yds. 40Ft. రోడ్ ఫేసింగ్, W/F ప్లాట్ అమ్మకానికి కలదు. M.S. Reddy 9849855599 [H-776641]

■ నిజాంపేట్ ఏరియాలో బ్యూటీపార్లర్ అమ్మకానికి కలదు మరియు లేడి బ్యూటీషియన్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర : 8019755551. [H-786813]

■ New Year Offer బెంగుళూరు హైవే @ షాద్‌నగర్ DTCP అప్రూవ్డ్ (LP No. 0003/2022) హౌసింగ్/ ఓపెన్ ప్లాట్స్ 100 Ft. రోడ్ ఫేసింగ్, స్పా. రి. Ready to Occupy. Ph: 9966752929. [H-786811]

■ నూతనసంవత్సర శుభాకాంక్షలతో: యూసుఫ్‌గూడ జవహర్‌నగర్ లో 65గజాల ఇల్లు అమ్మకమునకు కలదు 24hrs. Water. ఫోన్ : 9493015412. [H-779930]

■ ప్రముఖ ఆఫీస్‌లో సెక్యూరిటీ గార్డ్స్ గా ASO ఫీల్డ్ ఆఫీసర్స్, హౌ॥కీ॥ బాయ్స్, (M/F) కావలెను. 8-12 గం.లు Age: 18-40 సం. Qly. 0- డిగ్రీ, జీ. 12-20 వేలు, జూబ్లీహిల్స్. ఫోన్:9063239926, 9154219926. [H-779930]

■ Vedha Estates కస్టమర్లకి శ్రేయోభిలాషులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు, నారాయణఖేడ్‌లో 369 ఎకరాల మెగా వెంచర్లో 605SQD కేవలం 5 లక్షలు. 9000838648. [H-792720]

■ SJP Group కస్టమర్లకి శ్రేయోభిలాషులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు, మహేశ్వరం E-City, Wipro కి 100 MTS దగ్గరలో HMDA ప్లాట్స్ కలవు. ఫోన్ : 9000838648. [H-792720]

■ Renva Group కస్టమర్లకి శ్రేయోభిలాషులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు, హైదరాబాద్ చుట్టూ ప్రక్కల HMDA ప్లాట్స్ కలవు. ఫోన్ : 9000838648. [H-792720]

■ మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 'శుభమస్తు' మ్యారేజ్‌బ్యూరో DSNR. HYD. S. రాములు గౌడ్. ఫోన్: 8790690309. [H-776691]

■ బిల్డింగ్ లీకేజ్, సీలింగ్, వాటర్ ట్యాంక్, క్రాక్ ఫిలింగ్, సంపూ. సైడ్‌వాల్స్ సెల్లార్స్ ఎటువంటి లీకేజైనా కెమికల్‌తో 10 సం.ల గ్యారెంటీతో బాగు చేయబడును. ఫోన్ : 9948270898. [H-776691]

■ నూతనసంవత్సర శుభాకాంక్షలు 2023 మా ఒక్కరు వడ్డీ అప్పు పథకములు అమలు పరచి జీతం లేదా కమీషన్ పొందు స్త్రీ, పురుషులు వివరాలకు సంప్ర. సురభి నిలయం, షాద్ నగర్. ఫోన్ : 9502907465. [H-792565]

■ కస్టమర్ మహాశయులకు సాయిదుర్గా టూర్స్ & ట్రావెల్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు. రామేశ్వరం, కాశీ, జ్యోతిర్లింగాలు, రాజస్థాన్, ముక్తినాథ్, నేపాల్ యాత్రలకు. సంప్ర: భాస్కరరావు. 9849486847 [H-792636]

■ రావూస్ సెక్యూరిటీ & హౌస్‌కీపింగ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మేడ్చల్‌లో పని॥కు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, జీ.15K & హెల్పర్స్ జీ: 14K,8Hrs. Ph: 8686512852, 9666249852 [H-792636]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు, క్వాలిటీ మెటీరియల్ తో 20 సం॥ల అనుభవం గల ఇంజనీర్లు మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-792636]

■ "Iconic Infra Group" మా కస్టమర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. HMDA 100Ft రోడ్ ఫేసింగ్ @ చౌటుప్పల్ & 200" ఫీట్ రోడ్ సాగర్ హైవే ఫేసింగ్ DTCP @ యాచారం. ఫోన్: 9700021777. [H-792679]

■ శ్రీ సాయి పాన్ సెంటర్, శ్రీ నిఖిల్ ట్రావెల్స్ నూతన సం॥ శుభాకాంక్షలు. పాన్ కార్డు, పాస్ పోర్టు & బస్సు, రైలు, విమాన టికెట్ బుకింగ్స్ & టూర్స్ ప్యాకేజెస్. చైతన్యపురి. ఫోన్: 9963763332. [H-787353]

■ నూతన సం॥ర శుభాకాంక్షలు. మావద్ద HMDA, DTCP అప్రూవ్డ్ లేఅవుట్ Open Plots కొత్తూర్, శంకర్‌పల్లి, సదాశివపేట్, గీతం యూనివర్సిటీ దగ్గరలో కలవు. ఫోన్: 7207700305. [H-776749]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023, భార్య జామీనుతో 10000లు నుండి 100000లు అప్పు కావలసిన వారికి మా ద్వారా ఏర్పాటు చేసి జీతం లేదా కమీషన్ పొందగోరు వారి వివరాలకు సంప్ర. సురభి నిలయం, షాద్‌నగర్ : 9502907465. [H-792565]

■ పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్ "నూతన సంవత్సర శుభాకాంక్షలు". 9491996566. [H-779930]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023, అన్నపూర్ణ హోమ్‌కేర్‌లో హెల్పర్స్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను. రూమ్+ మీల్స్ ఫ్రీ జీ: 15000/- 30 వేలు. Ph : 9390427694 [H-778952]

■ ఆంధ్ర, తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023, అందరూ బాగుండాలి అందులో నేనుండాలి. ఫోన్ : 98668 68699. [H-778952]

■ Happy New Year. ఆఫీస్ లోపని చేయుటకు లేడి రిసెప్షనిస్ట్ మరియు లేడి వర్కర్స్ కావలెను మంచి జీతం ఇవ్వబడును, విద్యార్హత 7th to Degree. సంప్రదించండి Only Whatsapp. 9030916643. [H-778952]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. అబ్దుల్లాపూర్ మేట్, బాటసింగారం, కొత్తగూడెం, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, పిగ్లిపురం, తారామతి పేట్, చౌటుప్పల్ లో ప్లాట్లు కొనబడును. ఫోన్ : 9959619679. [H-787470]

■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు, వర్కర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, వృద్ధుల, పేషెంట్లు, బేబీకేర్ కొరకు వర్కర్లను పంపబడును. ఫోన్ : 8977641089 [H-787470]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్ మా కస్టమర్లకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్ : 9440671190. [H-787470]

■ అయ్యప్ప ఆశీర్వాదంతో అందరు స్వాములకు ఈ రాబోయే సంవత్సరం అందరికి ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆ స్వామిని ప్రార్థిస్తూ మీ. Gogula Karthikeya Manikanta, Gogula Jeswitha. [H-776383]

■ శబరిమల అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ఈ రాబోయే సంవత్సరం అందరికి ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆ స్వామిని ప్రార్థిస్తూ మీ. Maminadla Shivansh, [H-776383]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. బాలకృష్ణ జ్యూవెల్లర్స్ బంగారం వస్తువులు ఆర్డర్‌పై చేయబడును. బంగారం పై అప్పు ఇప్పించబడును, షరతులు వర్తిస్తాయి. సంప్ర : 9704517420 [H-792758]

■ Happy New Year Sri Raghavendra Borewells, Chintal, బోర్‌వెల్ డ్రిల్లింగ్ & అన్నిరకముల పంప్స్ సేల్స్ మరియు సర్వీసెస్‌కు సంప్ర. : 9246342981, 9849553981. [H-792759]

■ VEERA బ్యూటీ పార్లర్ & స్పా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు మరియు రిసెప్షనిస్టులు, థేరపిస్టులు, బ్యూటీషియన్లు కావలెను. (F), అమీర్‌పేట, ఫోన్: 7330791855. [H-792760]

■ Happy New Year No Caste Bar, 1,2వ, 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరుడు కావలెను ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. ఫోన్: 7794960803. [H-776383]

■ న్యూఇయర్ గ్రీటింగ్స్/రజక, డాక్టర్స్, ఇంజనీర్స్, అబ్రాడ్ ఇండియా Govt. జాబ్స్, డైవర్స్, వీడో, అన్ని సంబంధాలకై సంప్ర. కోట్ల శ్రీనివాస్ అమ్మర్‌గూడ, NR రాంపల్లి X రోడ్. ఫోన్: 9391265304. [H-776498]

■ అన్నికులాల, మతాల, రెడ్డి, డైవర్స్, విడో, దేశ, విదేశ, 1వ, 2వ, సంబంధాలు చూపబడును. కీర్తి మారేజ్ బ్యూరో L.B. నగర్, నూతనసంవత్సర శుభాకాంక్షలు. ఫోన్: 9515117629. [H-776498]

■ శ్రీ సాయిరాం ఎంటర్ ప్రైజెస్ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు, లేడి రిసెప్షనిస్ట్, హెల్పర్స్, సె॥ గార్డ్స్, క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ. 10-20 వేలు. ఫోన్: 9666529246. [H-776498]

■ శ్రీ విఘ్నేశ్వర టూర్స్ ట్రావెల్స్ మాపై నమ్మకం ఉంచి సర్వీస్ నచ్చి మాతో టూర్స్‌కి, వచ్చే కస్టమర్ దేవుళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్ : 9908116171. [H-786769]

■ Green Grass Natural Foods @ Karmanghat X Road మీ కస్టమర్ దేవుళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్ : 9618881343. [H-786769]

■ మా Best Friends అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఇట్లు మీ ప్రణతి వర్షిక, సాయికుమార్, జి. వర్షిత, కన్నయ్య (చోటు), ఫోన్:7780717965. [H-786769]

■ క్యాలెండర్ టైం, డేట్, లెక్కింపు కారణజన్ముడు యేసు క్రీస్తు రక్షణ అంగీకరించి పరలోకం చేరండి, క్రైస్తవ ధర్మ ప్రచార పరిశ్రణ సమితి, జెరుసలేము మత్తయ్య, జోసెఫ్, ఎనోషు, ఎస్తేర్, హెప్సిబ 9290761702. [H-776449]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు VEE9 న్యూస్ ఛానల్‌కు, ఫిమేల్ న్యూస్ రీడర్స్, యాంకర్స్, Management Partners కావలెను. ఫోన్ : 9493671108. [H-776449]

■ జీసస్ రిజర్వ్‌డ్ సెమెటరీ వర్క్స్ : క్రైస్తవ సమాధి సేవా కార్యక్రమాలు, సమాధి పెట్టె, డెడ్ బాడీ వెహికల్, గ్రేవ్ కన్‌స్ట్రక్షన్ విత్ సిమెంట్, టైల్స్ వైట్ మార్బుల్ బ్లాక్ గ్రానైట్ వర్క్స్, HYD & జిల్లాల్లో ఫోన్ : 9505251777 [H-776449]

■ అధికార సిద్ధి, ఐశ్వర్య సిద్ధి ఆకర్షణ సిద్ధికి, జనవరి 22 మాఘ శుద్ధ పాడ్యమి నుండి జనవరి 30 నవమి వరకు గుప్త నవరాత్రులు లో అత్యంత శాస్త్రోక్తంగా చేసే సహస్రామల సహిత రాజశ్యామల మహా యాగం వేదిక శ్రీ కామాక్షి సమేత రాజశ్యామల పీఠం మియాపూర్, యాగం లో పాల్గొనదలిచిన వారు ఈ నెంబర్ లో సంప్ర దించగలరు. 8448444356. [H-776449]

■ Villa Plots @ 21 Lakhs @ Pragnapur, Lakudaram (V) H/W Facing Venture, DTCP Aprd. 60% Bank Loan. Spot Reg. నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్: 9777499954. [H-787417]

■ Sri Agastya Mahashiva Sukshma Nadi Here you can get your thumb finger Prints for Future Benefits & Solutions for All Problems in Life. Ph: 9032360850. [H-786812]

■ "Happy New Year 2023" Work from Home: Bio Magnetic Health Products. One Time Low Investment for good health and High returns. for more Earnings (Change your life) Ph: 7416404028. [H-792681]

■ "Happy New Year 2023" Work from Home: Tailoring work Only For Ladies, No Qualification, no investment, Only profit sharing, for more Earnings call: 7386894045. [H-792680]

■ Happy New Year 2023 CRR Infra Developers Farm Lands At Narayankhed 5 Lakhs 605 Sqyds more Details Ph: 9866789128. [H-776750]

■ Dhanalaxmi Projects New Year wishes to all our Customers. Plots available @ Near Adibatla & Near Ramoji Filmcity. Ph: 7386665656, 7981709342 [H-787351]

■ Nadi Astrology Guruji A. Siva Guruswamy Head Off: Vaitheeswarankoil.(TN). Branches: Chennai, Bengaluru, Hyderabad, Pune. Happy New Year. Ph: 9963334337. www.sivanadi.com [H-7877352]

■ HAPPY NEW YEAR B. Hanumanth Rao & Son's Pooja Samagri, Unani, Pansar, Chowdapudi, Ayurvedic Medicines. Sec-bad. Ph: 9866669750, 9849439750. [H-706917]

■ Home Tuitions Home Tuitions 1-10, XI, XII, Inter, Diploma, Degree, B.Tech, Spk Eng. Pass Guarantee. New Year Wishes. Ph: 7658958595. [H-776691]

■ Happy New Year 2023 Nagole Ready to Occupy 3BHk 1585 Sft. Near Kalayana Laxmi Garden Rd. No. 03 total 6 Flats. Ph: 9848865517, 9989991313. [H-792565]

తెలంగాణ తొవ్వలో...

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం తరహాలో ఉంటాయని ప్రొఫెసర్ యశ్వంత్‌మూర్తి అన్నారు. ఈ వైవిధ్యంలో హైదరాబాద్ నగరానికి ఉండే ప్రాముఖ్యత ఎంతో విశిష్టమైనదని చెప్పారు. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో శనివారం ప్రొఫెసర్ రామోజు హరగోపాల్ రచించిన ' తెలంగాణ తొవ్వలో..' పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నగరంపై మరిన్ని పరిశోధనలు చేసేందుకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని చెప్పారు. తెలంగాణ చరిత్రను, సంస్కృతులను పరిరక్షించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని,, అందుకు ఈ పుస్తకం ఎంతో సహాయకారిగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. డెక్కన్ హెరిటేజ్ అకాడమీ నిర్వహణలో పర్యావరణ వేత్త, చరిత్ర కారుడు వేదకుమార్ అధ్వర్యంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణలో ప్రొఫెసర్ సల్మా అహ్మద్ ఫరూఖీ, ప్రొఫెసర్ అంజన్న, చరిత్ర కారుడు, హైదరాబాద్ యాదే బాతే ప్రెసిడెంట్ అనందర్ రాజ్ వర్మ, తెలంగాణ అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా డాక్టర్ కోమల్

కుషాయిగూడ: కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్‌సీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా డాక్టర్ కోమల్ కపూర్ శనివారం బాధ్యతలు స్వీకరించినట్లు సంస్థ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. పంజాబ్ యూనివర్సిటీలో మెటలర్జికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన 1989లో ముంబైలోని బార్క్ ట్రైనింగ్ స్కూల్‌లో చేరారు. అదే సమయంలో ఎన్ఎఫ్‌సీలో కూడా తన సేవలందిస్తున్నారు. ముప్పై ఏళ్లుగా ఆయన సేవలకు గాను ముంబై ఐఐటీ ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. అంతే కాకుండా ఆయన మెటలాజిస్టు, డిఏఈ ఎక్సలెన్సీ తదితర అవార్డులను అందుకున్నారు.

సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

రాయదుర్గం: అన్ని రంగాల మార్పులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్‌హసన్ అన్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేటర్స్(ఐఏటీఈ) సహకారంతో రెండు రోజుల ఐఏటీఈ 55వ జాతీయ సమావేశం 'గ్లోబల్ అండ్ నేషనల్ కన్సర్న్స్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్' అనే అంశంపై స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆడిటోరియంలో శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఐనుల్‌హసన్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా దేశంలో అనేక మార్పులు రావడం ఖాయమన్నారు. అందులోనూ ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. హెచ్‌సీయూ ప్రో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్ఎస్ సర్రాజు మాట్లాడుతూ నూతన విద్యా విధానం అమలు చేస్తున్న తరుణంలో టీచర్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముగింపు వేడుకల్లో సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ ప్రో వీసీ సంజీవ్ సానావానే, మనూ విజిటింగ్ ప్రొఫెసర్ ఘంటారమేష్, ప్రొఫెసర్ భువనేశ్వర్ లక్ష్మీ, డాక్టర్ గీత, డాక్టర్ జలంధరాచారి, డాక్టర్ టి సుమలిని, డాక్టర్ రావుల కృష్ణ ప్రసంగించారు. ఈ సమావేశాలలో 40 యూనివర్సిటీకు చెందిన 150 మంది ఫ్యాకల్టీ ప్రతినిధులు, 200 మంది పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ఈసారి ఉచిత బియ్యం 5 కిలోలు మాత్రమే.!

5 నుంచి పంపిణీ

సాక్షి, సిటీబ్యూరో: ఆహార భద్రత కార్డుదారులకు ఉచిత బియ్యం యూనిట్ ఒక్కింటికి 5 కిలోల చొప్పున మాత్రమే అందనున్నాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టం(ఎన్ఎఫ్ఎస్ఏ) కింద యూనిట్‌కు 5 కిలోల చొప్పున బియ్యం కోటాను కేటాయించిన విషయం విదితమే. అయితే ఇప్పటి వరకు కేంద్రం కోటాకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మరికొంత కోటా కలిపి ఉచితంగా పంపిణీ చేస్తూ వచ్చింది. కానీ, ఈసారి కేవలం కేంద్ర కోటాను మాత్రమే వర్తింప జేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం పౌరసరఫరాల అధికారులు నుంచి రేషన్ డీలర్లకు మొబైల్ సంక్షిప్త సందేశాలు అందాయి. ప్రభుత్వ చౌకధరల దుకాణాల నుంచి జనవరి 5 నుంచి ఉచిత బియ్యం కోటా పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది.

క్లుప్తంగా

ఓయూలో ఓపెన్ ఎయిర్ థియేటర్



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను నిర్మించనున్నారు. శనివారం వీసీ ప్రొఫెసర్ రవీందర్ థియేటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ... ఓయూ పూర్వ విద్యార్థి, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్.జి నాగయ్య ఆర్థిక సాయంతో థియేటర్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. సుమారు 3000 మందితో సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియం పక్కన థియేటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. థియేటర్ నిర్మాణానికి అయ్యే రూ. 50 లక్షల వ్యయాన్ని నాగయ్య విరాళంగా అందజేస్తున్నందున ఆ భవనానికి డాక్టర్ జి.నాగయ్య ఓపెన్ ఎయిర్ థియేటర్ అని నామకరణం చేయనున్నట్లు వీసీ వెల్లడించారు. గ్లోబల్ అలుమ్ని మీట్‌కు ముందే రూ. 50 లక్షల వ్యయంతో నాగయ్య ఓపెన్ థియేటర్ నిర్మించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

3న సావిత్రీబాయి పూలే జయంతి



కవాడిగూడ: దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు సావిత్రి బాయిపూలే, 192వ రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాలు జనవరి 3న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్ మణిమంజరి పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మణిమంజరి మాట్లాడుతూ జనవరి 3వ తేదీ ఉదయం పదిగంటల నుంచి రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఓయూ లా కోర్సుల ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో గత సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో జరిగిన వివిధ లా కోర్సుల పరీక్షల ఫలితాలను శనివారం విడుదల చేశారు. వన్‌టైం చాన్స్, ఎల్ఎల్ఎం, ఎల్ఎల్‌బీ 3 సంవత్సరాలు, బీఏఎల్ఎల్‌బీ 5 సంవత్సరాలు, ఎల్ఎల్‌బీ ఆనర్స్ స్పెషల్ పరీక్ష ఫలితాలను ఉస్మానియా వెబ్‌సైట్లో విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు అధికారులు ప్రకటించారు.

ఆరేళ్ల బాలికపై లైంగిక దాడి

పోలీసుల అదుపులో నిందితుడు?

మేడ్చల్: అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు కన్నేశాడు. తినుబండారాల ఆశచూపి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. మేడ్చల్ పోలీసుల సమాచారం మేరకు... మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లికి చెందిన షేక్ మోహిన్(35) తన పక్కింట్లో నివాసముండే ఆరేళ్ల బాలికపై కన్నేశాడు. ఆ బాలిక ఈ నెల 29వ తేదీన తాను చదవుకునే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చింది. అదే సమయంలో ఇంటి వద్ద ఉన్న మోహిన్ ఆ బాలికకు టోస్టులు ఇప్పిస్తానని ఆశ చూపి తన ఇంట్లోకి తీసుకెళ్లాడు. ఇంట్లో బాలికపై లైంగిక దాడికి ప్పాడుతుండగా బాలిక సోదరి ఆ ఇంట్లోకి వెళ్లింది. ఘాతుకాన్ని చూసిన చిన్నారి ఒక్కసారిగా బిగ్గరగా అరుస్తూ తన సోదరిని తీసుకొని ఇరువురూ బయటకు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న ఇరుగు పొరుగు వారు కామాంధుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కామాంధుడిని మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కేసు దర్యాప్తులో ఉంది.

జీస్క్వేర్ ఈడెన్ గార్డెన్ ప్లాటెడ్ కమ్యూనిటీకి అపూర్వ ఆదరణ



సాక్షి,సిటీబ్యూరో: దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ప్లాట్ ప్రమోటర్, జీస్క్వేర్ హౌసింగ్ ఇటీవల నగరంలోని బీఎన్‌రెడ్డి నగర్‌లో తమ మొదటి ప్రాజెక్ట్ జీస్క్వేర్ ఈడెన్ గార్డెన్‌ను ఆవిష్కరించింది. నగరంలో మొదటి స్పోర్ట్స్ థీమ్ ప్లాటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ తీర్చిదిద్దబడిన ఈ ప్రాజెక్ట్ 484 ప్రీమియం రెసిడెన్షియల్ ప్లాట్స్ ఉన్నాయి. వీటికి జీహెచ్ఎంసీ, రెరా అనుమతి ఉంది.

ఎంఈడీ, ఎంపీఈడీ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: టీఎస్‌సీపీజీఈసీటీ- 2022 కౌన్సిలింగ్‌లో మిలిగిపోయిన ఎంఈడీ, ఎంపీఈడీ (వ్యాయామ విద్య) కోర్సుల్లో ప్రవేశాలకు మొదటి విడత కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను శనివారం విడుదల చేశారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు జనవరి 1 నుంచి 3వ తేదీ వరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. వెబ్ ఆప్షన్ 5, 6 తేదీలలో ఇవ్వాలి. సీటు సాధించిన విద్యార్థుల మొదటి జాబితాను 8న వెల్లడించనున్నట్లు, 11 వరకు ఆయా కాలేజీల్లో అడ్మిట్ కార్డును రిపోర్టు చేయాలని కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి వివరించారు.

సాహసమే ఊపిరిగా..!

లైఫ్ ఆన్ సైక్లింగ్ వీల్స్... యాభై పదులు దాటిన వయస్సులో ఆయన సైకిల్‌పై సాహసయాత్రకు శ్రీకారం చుట్టారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. దేశం యావత్తు ఔరా... అనేలా అబ్బురపరిచారు.

- స్విమ్మింగ్, సైక్లింగ్, రన్నింగ్‌లో ప్రపంచ రికార్డు
- 22 రోజుల్లో 3700 కిలోమీటర్ల సైక్లింగ్
- అద్భుతాలు సృష్టిస్తున్న ఐరన్‌మ్యాన్ బొబ్బ రవీందర్‌రెడ్డి



భార్య శిరీషారెడ్డి, కుమారులు జ్ఞాన్‌రెడ్డి, దిలీప్‌రెడ్డిలతో రవీందర్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 3700 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 22 రోజుల్లో పూర్తి చేసిన నాగోల్ బండ్లగూడకు చెందిన బొబ్బ రవీందర్‌రెడ్డి సైక్లింగ్‌లో ప్రపంచ రికార్డును సాధించారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు సాగిన ఆయన సాహస యాత్ర ప్రాణాలను పణంగా పెట్టి సాగింది. సైక్లింగ్‌లోనే కాకుండా స్విమ్మింగ్, రన్నింగ్‌లోనూ రికార్డుల ప్రభంజనం సృష్టిస్తున్నారు. కొత్త ఏడాదిలో మరిన్ని సాహసోపేతమైన సవాళ్లను సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. గెయిల్ సంస్థలో గ్యాస్ మార్కెటింగ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌రెడ్డి సాహస క్రీడలు ఆద్యంతం ఆసక్తిదాయకం.

అస్తమాను అధిగమించేందుకు రన్నింగ్...

'అస్తవ్యస్తమైన జీవన శైలి కారణంగా అస్తమా బారిన పడ్డాను. రాత్రింబవళ్లు దగ్గు, ఆయాసంతో ఇబ్బందిగా ఉండేది. సహజ పద్ధతుల్లోనే దీని నుంచి బయటపడాలని భావించాను. అలా మొదలైన రన్నింగ్ నా జీవిత గమనాన్నే మార్చివేసింది' అని అంటారు రవీందర్‌రెడ్డి. కెమికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఎంబీఏ చదివారు. ప్రతిష్టాత్మకమైన కిషోర్ కృష్ణదాస్ సైంటిస్ట్ అవార్డును అందుకున్నారు. ప్రొఫెసర్‌గా జీవితంలో స్థిరపడాలని అనుకున్నారు. కానీ ప్రస్తుతం 'ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా నిలిచారు. అరుదైన ప్రపంచ రికార్డులను సాధించారు. అప్పటికీ రన్నింగ్‌కే పరిమితమైన రవీందర్‌రెడ్డి మొట్టమొదటిసారి 2012లో ఢిల్లీలో జరిగిన 21.1 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌ను కేవలం ఒక గంట 45 నిమిషాల్లో పూర్తి చేశారు. ''ఆరోగ్యం కోసం, దేహదారుఢ్యం కోసం, ఒత్తిడిని అధిగమించేందుకు రన్నింగ్ ఎంతో ఉపయోగపడుతుంది. వృత్తిరీత్యా ఎదురయ్యే ఒత్తిళ్లను అధిగమించేందుకు దోహదం చేస్తుంది'' అని చెబుతారు. ఇప్పటి వరకు ఆయన 9 రాష్ట్రాల్లో 268 మారథాన్‌లు పూర్తి చేశారు. 50 కిలోమీటర్ల దూరంతో కూడిన నాలుగు అల్ట్రా మారథాన్‌లు, 250 హాఫ్‌మారథన్‌లు, మరో 14 పూర్తి మారథాన్‌లు పూర్తి చేశారు. ఒక నెలలోనే 33 మారథాన్‌లు చేసి సంచలనం సృష్టించారు. ఇదో ప్రపంచ రికార్డు.





సాహసయాత్ర ఇలా...

''రక్తమే పెట్రోల్ అయింది. ఊపిరే బలమైంది. వందల మీటర్ల ఎత్తైన కొండలు, కళ్లు తిరిగే లోయలు... క్షణం ఆదమరిస్తే చాలు ప్రాణాలు గాల్లో కలుస్తాయి. అలాంటి రోడ్లపైన సాహసయాత్ర సాగింది..'' అని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నవంబర్-డిసెంబర్ నెలల్లో 22 రోజుల పాటు నిరంతరం సైక్లింగ్ చేశారు. రోజుకు 168 కిలోమీటర్లకు పైగా సైకిల్ తొక్కారు. 12 రాష్ట్రాల మీదుగా సాగిన ఈ సైక్లింగ్‌లో మొత్తం 3700 కిలోమీటర్లు పూర్తి చేసి కన్యాకుమారికి చేరుకున్నారు. ''హైవేలపైన ఎక్కడ ఏది లభిస్తే అది తిని కడుపు నింపుకొన్నాను. లాడ్జిలు లేని చోట పోలీస్ స్టేషన్లలో తలదాచుకున్నాను. కశ్మీర్, శ్రీనగర్‌లలో 18,500 మీటర్ల ఎత్తైన ప్రాంతాలకు వెళ్లి తిరిగి 20 వేల మీటర్లు కిందకు రావడం చాలా సాహసం. అలాంటి చోట ఊపిరి బిగబట్టి సైకిల్ తొక్కాను'' అని రవీందర్‌రెడ్డి చెప్పారు. ఈ క్రమంలో ఆయన మైనస్ రెండు డిగ్రీల నుంచి 25 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు వాతావరణ మార్పులను ఎదుర్కొన్నారు. చీకటి గుహలను తలపించే నస్రీటన్నెల్, చెనానా టన్నెల్స్ మీదుగా ఆయన యాత్ర సాగింది.

కొత్త ఏడాదిలో...

- 'స్విమ్మింగ్, రన్నింగ్, సైక్లింగ్ మూడు నా జీవితంలో భాగమయ్యాయి. ఇవి లేకుండా నేను లేను. కొత్త సంవత్సరంలో మరిన్ని లక్ష్యాలను సాధిస్తాను' అని చెప్పారు. ఇటలీలో 3.9 కిలోమీటర్ల స్విమ్మింగ్, 180 కిలోమీటర్ల సైక్లింగ్, 42.2 కిలోమీటర్ల రన్నింగ్ చేయనున్నట్లు వివరించారు.
- త్వరలో భారతదేశం నుంచి శ్రీలంక వరకు 40 కిలోమీటర్ల సముద్రమార్గంలో స్విమ్మింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.
- హైదరాబాద్-న్యూఢిల్లీ-కోలకతా-చెన్నై-ముంబయి-ఢిల్లీ మార్గంలో మొత్తం 6 వేల కిలోమీటర్లు సైక్లింగ్ చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.
- ''ఎలాంటి స్పోర్ట్స్ నేపథ్యం లేదు. కానీ నేను పుట్టిందే స్పోర్ట్స్ కోసం అనిపిస్తుంది. స్మైల్ ఇంప్రూవ్స్ ఫేస్ వాల్యూస్.. స్పోర్ట్స్ ఇంప్రూవ్స్ లైఫ్ వాల్యూస్.. అనేది నా నినాదం'' అంటారు రవీందర్‌రెడ్డి.

జర్నలిస్టులకు అండగా ఉంటా: మంత్రి హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

పంజగుట్ట: చదువులో రాణిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత ఇస్తున్న రూ.5 లక్షల స్కాలర్‌షిప్స్‌కు తన వంతు సాయంగా వచ్చే సంవత్సరం నుండి మరో రూ. ఐదు లక్షలు ఇస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం రాత్రి ప్రెస్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యలో ప్రతిభ కనబర్చిన జర్నలిస్టుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఆయన మాట్లాడుతూ .. జర్నలిజం అనేది ఒక గొప్ప వృత్తి అని వారు నిత్య విద్యార్థులని సమాజంలో జరుగుతున్న పరిణామాలు నిత్యం అధ్యయనం చేస్తూనే ఉంటారన్నారు. గతంలో వైద్య విద్య అంటే అందని ద్రాక్షలా ఉండేదని కాని తెలంగాణ ప్రభుత్వంలో మెడికల్ సీట్లను పెంచడమే కాకుండా బి కేటగిరీ సీట్లల్లో కూడా 85 శాతం తెలంగాణ వారికే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తద్వారా రాష్ట్రంలో బి కేటగిరీలో 1267 మెడికల్ సీట్లు ఉండగా అందులో 1071 తెలంగాణ వారికే దక్కుతాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి లక్ష జనాభాకు 19 మెడికల్ సీట్లు ఉన్నాయని ఈ విషయంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, పీజీ సీట్లల్లో రెండో స్థానంలో, మెడికల్ సర్వీసుల్లో మూడో స్థానంలో ఉండటం ఎంతో గొప్ప విషయమన్నారు. కోర్టు వివాదంలో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల సమస్య కూడా పరిష్కారం అయ్యిందని.. పాత్రికేయులకు ఇళ్ల స్థలాలిచ్చే అంశాన్ని వేగవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాలలత మాట్లాడుతూ... తన తండ్రి ఒక జర్నలిస్టు అని తనను చదివించేందుకు ఆయన పడ్డ కష్టాలు చూశానన్నారు. ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ వ్యవస్థాపక ప్రతినిధులు, మాజీ అధ్యక్ష కార్యదర్శులు అమర్, వల్లీశ్వర్, నరేందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వనజ, కె.శ్రీకాంత్ రావు, ప్రధానకార్యదర్శి రవికాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేష్ వైట్ల, చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఎ.రాజేష్, ఈసీ సభ్యులు వి.బాపూరావు, ఎ.పద్మావతి, రమాదేవి, రాఘవేందర్ రెడ్డి, ఉమాదేవి, అనీల్ కుమార్, శ్రీనివాస్ కస్తూరి, శ్రీనివాస్, రాజు, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సినీ, టీవీ పరిశ్రమలో లైంగిక వేధింపులను నిరోధించాలి

- హైలెవల్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి
- ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ



మాట్లాడుతున్న నాగలక్ష్మి

ముషీరాబాద్: తెలుగు సినీ, టీవీ పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధానికై ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి కె.నాగలక్ష్మి, అధ్యక్షురాలు ఎ.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోల్కొండ క్రాస్ రోడ్‌లోని మహిళా సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సినీ పరిశ్రమలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, వివక్షతలకు వ్యతిరేకంగా 2018లో వివిధ మహిళా సంఘాల ఐక్యవేదిక చేసిన ఆందోళనలు, సినీ పరిశ్రమలోని నటీమణుల ఆందోళనలతో ప్రభుత్వం ఈ హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. దాని ప్రకారం సినీ, టీవీ పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికై ప్రభుత్వం తక్షణం ఒక ప్రత్యేక చట్టం చేయాలని సిఫారసులో పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే సినీ కార్మికుల భర్తీ, వేతన ఒప్పందాల విషయంలో ప్రస్తుతం ఉన్న మధ్యవర్తులు, ఏజెన్సీల జోక్యం లేకుండా ఒక చట్టపరమైన రెగ్యులేటరీ సంస్థను ఏర్పాటు చేయాలన్నారు. తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యత తీసుకొని లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను ప్రతిచోటా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.


ఐటీఐలలో 'నైపుణ్యత' కోర్సులు అవసరం



డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మమత తదితరులు

చిక్కడపల్లి: ఐటీఐలలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యత కోర్సులను ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి సాధిస్తోందని.. ఈ క్రమంలో హైదరాబాద్ పలు పరిశ్రమలకు కేంద్రంగా మారిందన్నారు. త్యాగరాయగాన సభ ప్రధాన వేదికలో శనివారం తెలంగాణ ఉపాధి కల్పన, శిక్షణ, అధికారుల సంఘం రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, కేలండర్‌ల ఆవిష్కరణ సభ జరిగింది. డైరీ, కేలండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ... లక్ష ఉద్యోగాలకు ప్రకటన విడుదలైనదని, పదోన్నతి సులువుగా పొందే అవకాశం వచ్చిందన్నారు. సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో విశ్రాంత అధికారి వై.టి.నాయక్, నాగేష్, నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస రావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధనకు సిద్ధాంత నిబద్ధత ముఖ్యం



మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

చిక్కడపల్లి: బడుగు బలహీన వర్గాలు హక్కుల సాధనకోసం సిద్ధాంత ప్రాతిపదితగా ఉద్యమించాలని బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. శనివారం త్యాగరాయగానసభలోని కళలలిత కళావేదికలో నినాదం జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో సిద్ధాంత భావజాల వ్యాప్తి బీసీ ఉద్యమ స్ఫూర్తి అనే అంశంపై జాతీయ సెమినార్ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ సిద్ధాంత పునాది లేని ఉద్యమం కేవలం రాద్ధాంతంగా మారుతుందన్నారు. రామ్‌మనోహర్ లోహియా , భాగ్యరెడ్డి వర్మ, పూలే వంటి మహానీయులు నిర్దిష్టమైన లక్ష్యాలతో ఉద్యమించి లక్ష్యాలు సాధించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత సమితి ఏర్పాటు

- దక్షిణాదికి ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం
- ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్



లాలాపేట: ఉత్తర భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా దక్షిణ భారత సమితిని ఏర్పాటు చేస్తున్నట్లు దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌సహా దక్షిణాదిలో మార్వాడీ, గుజరాతీ, రాజస్థానీల వ్యాపార, వాణిజ్య ఆధిపత్యం పెరిగిపోయిందన్నారు. అన్ని రకాల కాంట్రాక్టులు, ప్రైవేట్ ఉద్యోగాలు చివరికి రోజువారీ కూలీ పనులు సైతం స్థానికులకు దక్కకుండా ఉత్తరాది వాళ్లే దోచుకుంటున్నారని తెలిపారు. దీన్ని అడ్డుకోవడమే కాకుండా దక్షిణాదిని దేశానికి రెండవ రాజధానిగా చేయడానికి తాము పోరాటం చేస్తామన్నారు. దక్షిణాదికి సుప్రీం కోర్టు బెంచ్, ఇండస్ట్రియల్ కారిడార్స్, దక్షిణాది అభివృద్ధి మండలి, ప్రత్యేక రిక్రూట్‌మెంట్ బోర్డు, ఏపీకి ప్రత్యేక హోదా, తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఉత్తరాది పార్టీలు అభివృద్ధికి పాటుపడుతుంటే, దక్షిణాది ప్రాంతీయ పార్టీలు కుటుంబాలకే పరిమితం అవుతూ అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయాయని విమర్శించారు. వాటి నుంచి దక్షిణాది ప్రజలకు విముక్తి లభించాలంటే కలిసి వచ్చే అన్ని ప్రజా, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, దక్షిణాది పార్టీలతో దక్షిణ భారత సమితి ఏర్పాటు చేసి సుపరిపాలన, సమగ్ర అభివృద్ధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పు దిశగా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

చిక్కడపల్లి: సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. అశోక్‌నగర్‌లోని కృష్ణ ప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం సివిల్స్, గ్రూప్స్ అభ్యర్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విలువలు, పారదర్శక పాలనతో సమ సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం భారీ సంఖ్యలో ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటిస్తోందని వాటిని యువత సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. అకాడమి చైర్మన్ కృష్ణప్రదీప్ అధ్యక్షతన జరిగిన సదస్సులో అధిక సంఖ్యలో సివిల్స్, గ్రూప్స్ అభ్యర్థులు పాల్గొన్నారు.

రైలులో ప్రయాణికురాలి సెల్‌ఫోన్ చోరీ

జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రైల్వే పోలీసులు

కాచిగూడ: రైలులో ప్రయాణిస్తున్న ఓ మహిళ సెల్ ఫోన్ చోరీకి గురైంది. ఈ ఘటనపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వివరాలివీ... కర్ణాటకకు చెందిన జాహ్నవి తన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో నగరానికి విహార యాత్ర నిమిత్తం వస్తోంది. ఈ క్రమంలో రైలులో ఆమె సెల్‌ఫోన్ చోరీకి గురైంది. శనివారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో జాహ్నవి ఫిర్యాదు చేశారు. సెల్‌ఫోన్ చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

హయత్‌నగర్: పేలుడు పదార్థాలను రవాణా చేస్తున్న ఇద్దరిని శనివారం హయత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... కుంట్లూర్‌కు చెందిన కందాళ అభిలాష్‌రెడ్డి, పస్మాములకు చెందిన డేరంగుల రాజు 20 డిటోనేటర్లు, 25 జిలెటిన్ స్టిక్స్ తీసుకుని కంప్రెషర్‌తో ట్రాక్టర్‌పై తీసుకెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు కొహెడాలోని బీరప్ప గుడి సమీపంలో ఆ వాహనాన్ని తనిఖీ చేశారు. దీంతో పేలుడు పదార్థాలు బయటపడ్డాయి. పోలీసులు వారిని అరెస్టు చేసి పేలుడు పదార్థాలను సీజ్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

కరువు భత్యం విడుదల చేయాలి


సీఎం కేసీఆర్‌కు పెన్షనర్ల జేఏసీ వినతి

వనస్థలిపురం: వాయిదా పడ్డ నాలుగు విడతల కరువు భత్యాన్ని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విడుదల చేయాలని తెలంగాణ పెన్షనర్ల జేఏసీ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పెన్షనర్ల జేఏసీ కోర్ కమిటీ అత్యవసర సమావేశం శనివారం వనస్థలిపురంలో జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పెరుగుతున్న జీవన వ్యయానికి ఉపశమనంగా కరువు భత్యం విడుదల కోసం లక్షలాది కుటుంబాలు ఎదురు చూస్తున్నాయన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాయాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో కో చైర్మన్‌లు సూర్యనారాయణ, పాలకుర్తి కృష్ణమూర్తి, ఎ.రాజేంద్రబాబు, ఎం.భరత్ రెడ్డి, సెక్రటరీ జనరల్ టి.సుభాకర్‌రావు, వైస్ చైర్మన్ ఎస్.జ్ఞానేశ్వర్, ఫైనాన్స్ సెక్రటరీ కృష్ణప్రసాద్, అడిషనల్ సెక్రటరీ జనరల్ ఎం.వి.నర్సింగ్‌రావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.జయభారతి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం..రగడే!

ఎన్నికల రంగస్థలానికి సిద్ధమవుతున్న పార్టీలు

- కొత్త సంవత్సరంలో జోరుగా సాగనున్న ప్రచారం
- గ్రేటర్ పొలిటికల్ సీన్ 2023



సాక్షి, సిటీబ్యూరో: 2023 కొత్త సంవత్సరంలో నగర రాజకీయం రసకందాయంగా సాగనుంది. అసెంబ్లీ ఎన్నికలకు 11 నెలల గడువున్నప్పటికీ, ముందస్తుగా జరిగే అంచనాలు సైతం ఉన్నాయి. ఈలోగా ఆయా రాజకీయపార్టీలు ఎత్తులు పైఎత్తులతో వైరి పక్షాలను చిత్తు చేసేందుకు తగిన వ్యూహాలను రచిస్తున్నాయి. కొత్త సంవత్సరం ఆరంభం నుంచే కార్యాచరణకు సిద్ధమయ్యాయి. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన అధికార పార్టీ త్వరలో నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులకు దశ, దిశ చూపించనుంది. డివిజన్.. బూత్‌స్థాయి కమిటీలు సైతం పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి ఎన్నికల వరకు ఆయా కమిటీలు ప్రజలకు టచ్‌లో ఉండేలా ప్రణాళికలున్నాయి. మునుగోడు వ్యూహాన్ని నగరంలోనూ అమలు చేసే అవకాశం ఉంది. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పలు సంక్షేమ, రాయితీల కార్యక్రమాలు సైతం ఎక్కువమందికి అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

తప్పని గోడ దూకుళ్లు..

సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు, ఎమ్మెల్యేలకు ఎర వంటి అంశాలతో 2022లో రగిలిన రాజకీయ వేడి ఎన్నికల సంవత్సరంలో మరింత రగడగా మారనుంది. ఆయా నియోజకవర్గాల్లో టిక్కెట్లపై ఆశలు పెట్టుకున్న ఆయా పార్టీల్లోని నేతలు తమకు అవకాశం దక్కకపోతే పార్టీలు మారే అవకాశాలున్నాయి. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కొందరికి టిక్కెట్ల హామీలున్నాయి. ఈ నేపథ్యంలో వాటినాశించిన నేతలతోపాటు టికెట్ కోల్పోయే పక్షంలో సిట్టింగ్‌లు సైతం గోడదూకుళ్లకు పాల్పడే అవకాశాలున్నాయి. ఖైరతాబాద్, ముషీరాబాద్, అంబర్‌పేట, కంటోన్మెంట్, ఎల్‌బీ నగర్, ఉప్పల్, కుత్బుల్లాపూర్, మహేశ్వరం, తదితర నియోజకవర్గాల్లో ఈ పరిస్థితులున్నాయి. అన్ని పార్టీలూ ఇతర పార్టీల నేతలను తమవైపు తిప్పుకునేందుకు వేటి వ్యూహాలు అవి అమలు చేయనున్నాయి.

మిషన్- 90తో బీజేపీ..

రాష్ట్రంలో 90 సీట్ల టార్గెట్‌తో బీజేపీ ఇప్పటికే ఎన్నికల కేలండర్‌ను రూపొందించుకుంది. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 5 వరకు అసెంబ్లీ స్థాయి సమావేశాలతో పాటు జిల్లాస్థాయి సమావేశాలు, మేధావులతో సమావేశాలు తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. పార్టీ బలోపేతానికి విస్తారక్,కన్వీనర్, ప్రభారీ, పాలక్‌లను నియమించింది. బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి వీరు పనిచేయనున్నారు.

పాదయాత్రతో కాంగ్రెస్..

హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా జనవరి 26 నుంచి ప్రారంభం కానున్న కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రతో నగరంలోనూ పార్టీకి ఊపు తేవాలనే లక్ష్యంతో ఆ పార్టీ ఉంది. పార్టీలోని అసమ్మతులను తొలగించి పార్టీ శ్రేణుల్లో విశ్వాసం కల్పించే దిశగా చర్యలు చేపట్టనుంది. పార్టీ లుకలుకలు బయటకు రాకుండా ఎన్నికల్లో గెలుపు కోసం కార్యాచరణ రూపొందించనున్నారు.

బూత్‌స్థాయి నుంచే..

అన్ని పార్టీలూ బూత్, డివిజన్ స్థాయిలపై పూర్తి దృష్టి సారించాయి. డివిజన్,నియోజకవర్గ స్థాయిల్లోనూ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. బూత్‌స్థాయి నుంచి నేరుగా ప్రజలను కలిసే విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.

బహిరంగ సభలతో సత్తా..

భారీ బహిరంగ సభల నిర్వహణ ద్వారా తమ పార్టీ సత్తా ప్రదర్శించేందుకు బీఆర్ఎస్, బీజేపీలు సిద్ధమవుతున్నాయి. బీఆర్ఎస్ నిజాంకాలేజ్ గ్రౌండ్స్ వేదికగా బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది.

ప్రధాని రాకతో పెరగనున్న కాక ..

బీజేపీ ఫిబ్రవరిలో నిర్వహించనున్న బూత్‌కమిటీల సమ్మేళనానికి ప్రధాని మోదీ రానున్నారు. బీఎల్ సంతోష్‌తో సహ పలువురు జాతీయనేతలు తరచూ నగరానికి వచ్చే అవకాశముందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో రాజకీయ కాక పెరగనుంది.

ఇతరపార్టీలు వేటి దారిలో అవి..

ఎంఐఎం, సీపీఎం,సీపీఐలు బీఆర్ఎస్‌తో సమన్వయంతోనే పనిచేసే పరిస్థితులున్నాయి.వైఎస్సార్‌టీపీ, బీఎస్పీ, తదితర పార్టీలు వాటి ఆలోచనల కనుగుణంగా అవి పనిచేయనున్నాయి. మొత్తానికి కొత్త సంవత్సరం ఆరంభం నుంచే నగరంలో రాజకీయ వాతావరణం అలముకోనుంది.

యుద్ధాన్ని మించి ప్రచారం..

ఈసారి ప్రచారయుద్ధం మరింత తీవ్రం కానుంది. ఈ దిశగా ఇప్పటికే ఆయా పార్టీలు దృష్టి సారించాయి. ముఖ్యంగా బీఆర్ఎస్, బీజేపీలు తమ పార్టీ చేసిన అభివద్ధిపైన, ప్రతిపక్ష పార్టీ చేతకాని తనంపైనా కొత్త తరహా ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. జంక్షన్ల నుంచి హోర్డింగ్స్ దాకా , సోషల్ మీడియాతో సహ వివిధ రూపాల్లో అసలు యుద్ధాన్ని మించి ప్రచార యుద్ధం జరిగే అవకాశాలున్నాయి. నగరంలో ఫ్లెక్సీల ఏర్పాటుకు బీఆర్ఎస్‌కు ఎక్కువ అవకాశాలున్నాయి. అధికారపార్టీ అయినందున బస్‌షెల్టర్లు, హోర్డింగులు, మెట్రో పిల్లర్ల వంటి వాటిపై సహజంగానే ప్రభావం ఉంటుంది. నేరుగా ప్రచారం చేయకుండా చేసిన అభివృద్ధి, మారిన నగర రూపురేఖలపై వార్తాకథనాలు, స్పెషల్ ప్రోగ్రామ్స్‌తోనూ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రజల మనసుల్లో నిలబడాలనే ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. బీజేపీ సైతం జంక్షన్ల వద్ద ఫ్లెక్సీల ద్వారా, సోషల్‌మీడియా ద్వారా, ఇతరత్రా రూపాల్లోనూ కేంద్ర పథకాలపై ముమ్మర ప్రచారాలకు సిద్ధమవుతోంది.

డ్రగ్స్ తీసుకొచ్చి.. పోలీసులకు చిక్కి!

- గోవా నుంచి నగరానికి సరఫరా..
- న్యూ ఇయర్ పార్టీ కోసం ఏర్పాట్లు
- నలుగురిని అరెస్టు చేసిన ఎల్బీనగర్ ఎస్ఓటీ
- ఇందులో ప్రముఖ ఐటీ కంపెనీ ఉద్యోగి కూడా..



సాక్షి, సిటీబ్యూరో: నూతన సంవత్సరానికి మాదక ద్రవ్యాలను సేవిస్తూ స్వాగతం పలుకుదామని పక్కా ప్లానింగ్ చేశారు. నలుగురు స్నేహితులు కలిసి కారులో గోవాకు వెళ్లారు. కావాల్సిన డ్రగ్స్ కొనుగోలు చేసి తిరిగి హైదరాబాద్ వస్తుండగా రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. రూ.లక్షల్లో వేతనం వచ్చే ఐటీ ఉద్యోగి సహా మరో ముగ్గురు నిందితులను ఎల్బీనగర్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ) పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపిన మేరకు.. కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన వెంకట వినయ్ బాబు విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. జీడిమెట్లలోని సూరారానికి చెందిన పులికిరణ్ కుమార్, బిక్కనూరు బాల సతీష్, హరికృష్ణలు డ్రగ్స్‌కు బానిసలయ్యారు. న్యూ ఇయర్ పార్టీ కోసం డ్రగ్స్ వాడటంతో పాటు కస్టమర్లకు డ్రగ్స్ విక్రయించి డబ్బు సంపాదించుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో నలుగురు కలిసి గోవాకు వెళ్లారు. గోవాలో స్థిరపడిన ప్రకాశం జిల్లాకు చెందిన శివ అలియాస్ మల్లి నుంచి మాదక ద్రవ్యాలు కొనుగోలు చేశారు. తిరిగి హైదరాబాద్‌కు వస్తుండగా.. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ, నేరెడ్‌మెట్ పోలీసులు అరెస్టు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరి నుంచి 36 గ్రాముల ఎండీఎంఏ, 12 ఎల్ఎస్‌డీ, హాష్ ఆయిల్, కారు, బైక్, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని, జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. శివ పరారీలో ఉన్నాడు.

తొలగించిన 26 బీసీ కులాలను బీసీ జాబితాలో చేర్చాలి

– రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



సదస్సులో అభివాదం చేస్తున్న ఆర్ కృష్ణయ్య తదితరులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుంచి తొలగించిన 26 కులాలను వెంటనే బీసీ జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాలకు చెందిన బీసీ కులాలను బీసీ జాబితా నుంచి తొలగించడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తొలగించబడిన 26 కులాల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... రాష్ట్రం విడిపోతే బీసీలు ఓసీలు అవుతారా అని ప్రశ్నించారు. గత 45 సంవత్సరాలుగా బీసీ జాబితాలో ఉన్న సెట్టి బలిజ, తూర్పుకాపు, గాజుల బలిజ, బైరి వైశ్యా తదితర 26 కులాలను తొలగించడం అన్యాయం అన్నారు. బీసీ జాబితా నుంచి తొలగించడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించబడిన కులాలు విద్యా ఉద్యోగాలలో అవకాశాలు రాక కొట్టుమిట్టాడుతున్నారు అన్నారు. మరోవైపు ఉద్యోగ నోటిఫికేషన్‌లు వస్తున్నప్పటికి బీసీ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే వీరి భవిష్యత్ దెబ్బతింటుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బీసీ జాబితాలో కలుపుతూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. బీసీ కమీషన్ సిఫార్సు లేకుండా ఈ ప్రభుత్వం కక్షపూరితంగా తొలగించిందని విమర్శించారు. తొలగించిన కులాలను కలుపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో 26 కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, బీసీ యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలి వచ్చిన పుస్తక ప్రేమికులు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ 35వ జాతీయ పుస్తక మహోత్సవం శనివారం సందర్శకులతో కిక్కిరిసింది. ఆదివారంతో ప్రదర్శన ముగియనున్న దృష్ట్యా పుస్తకప్రియులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. నచ్చిన పుస్తకం కోసం స్టాళ్లలో అన్వేషించారు. ఈ సారి అన్ని రంగాలకు చెందిన పుస్తకాలకు పాఠక సమాదరణ లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలతో పాటు నవలలు, కథలు, చరిత్ర, పరిశోధనకు సంబంధించిన పుస్తకాలు సైతం పెద్ద సంఖ్యలో అమ్ముడయ్యాయి. డిసెంబర్ 22 నుంచి 31 వరకు సుమారు 6 లక్షల మందికి పైగా సందర్శకులు వచ్చినట్లు అంచనా. చివరి రోజు ఆదివారం పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది, ఆఖరి రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రదర్శన ప్రారంభం కానుంది.

పుస్తకాల ఆవిష్కరణ...

మరోవైపు శనివారం కూడా పెద్ద సంఖ్యలో పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. పలువురు వర్ధమాన రచయితలు తమ రచనల ఆవిష్కరణలకు పుస్తక ప్రదర్శనను వేదికను చేసుకోవడం విశేషం. పిల్లల పుస్తకాలకు సైతం ఎప్పటి లాగే ఈ సారి కూడా అనూహ్యమైన స్పందన లభించిందని పలు ప్రచురణ సంస్థల నిర్వాహకులు తెలిపారు. గతేడాది కోవిడ్ హెచ్చరికల దృష్ట్యా 250 స్టాళ్లను మాత్రమే ఏర్పాటు చేయగా, ఈ సారి 300 స్టాళ్లను ఏర్పాటు చేశారు. జాతీయ, అంతర్జాతీయ ప్రచురణ సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి.

సమాజ సేవ చేసే వారికి గుర్తింపు



భారత్ సేవక్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

గోల్కొండ: రాజకీయాలకు సంబంధం లేకుండా సమాజ సేవ చేసే వారిని ప్రజలు ఆదరిస్తారని మంత్రి టి. హరీష్‌రావు అన్నారు. శనివారం ఆయన భారత్ సేవక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గతంలో తెలంగాణ సేవక్‌గా ఉన్న ఈ సంస్థ మరింత విస్తృతంగా సమాజ సేవ చేయాలనే సదుద్దేశ్యంతో భారత్ సేవక్‌గా పేరు మార్చుకోవడం అభినందనీయమన్నారు. కాగా సేవక్ జాతీయ అధ్యక్షులు మహ్మద్ ఫయాజుద్దీన్ మాట్లాడుతూ... తమది కేవలం సేవ చేయాలన్న ఏకైక ఆశయమని అన్నారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన సందర్భంగా తాము కూడా విస్తృత సేవలు అందించేందుకు తెలంగాణసేవక్‌గా ఉన్న పేరును భారతీయ సేవక్‌గా మార్చామన్నారు. సేవక్ ప్రతినిధులు మహ్మద్ ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

సందడిగా అటవీ అధికారుల స్నాతకోత్సవం



ప్రతిభ కనబరిచిన వారితో తెలంగాణ అటవీ అకాడమీ డైరెక్టర్ రాజారావు, తదితరులు

సుభాష్‌నగర్: దూలపల్లిలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీలో శనివారం 5వ బ్యాచ్ అటవీ సెక్షన్ ఆఫీసర్ల సాత్నకోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అకాడమీ డైరెక్టర్ పి.వి.రాజారావు శిక్షణ పూర్తి చేసుకున్న ఆఫీసర్లకు ఉత్తీర్ణత పత్రాలు అందజేశారు. అదే విధంగా శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బంగారు పతకాలను అందజేశారు. వికారాబాద్ అటవీ డివిజన్‌కు చెందిన రాజేందర్ రెడ్డి అత్యధిక మార్కులు సాధించి బ్యాచ్ టాపర్‌గా నిలవడంతో పాటు అల్ రౌండర్‌గా, పురుషుల మారథాన్ పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాచి 3 బంగారు పతకాలను సాధించారు. మారథాన్ పరుగు స్త్రీల విభాగంలో పూర్ణిమ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని పొందారు. అనంతరం సెక్షన్ ఆఫీసర్లను ఉద్దేశించి రాజారావు మాట్లాడుతూ శిక్షణ పొందిన సెక్షన్ అధికారుల బాధ్యతలు పెరుగుతాయని, క్షేత్ర స్థాయిలో స్వీయక్రమశిక్షణతో బాధ్యతాయుతంగా శిక్షణా జ్ఞానాన్ని, నైపుణ్యాలను వినియోగించుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అటవీ అధికారులు జి.రవీందర్, జి.నర్సయ్య, అటవీ అకాడమీ అదనపు డైరెక్టర్ ఎస్.రమేశ్, డిప్యూటీ డైరెక్టర్‌లు సి.హెచ్.గంగారెడ్డి పాల్గొన్నారు.



రాజేందర్‌రెడ్డికు ప్రశంస పత్రాన్ని అందజేజేస్తున్న అటవీ అకాడమీ డైరెక్టర్

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



మహేష్ (ఫైల్)

దుండిగల్: కుటుంబ కలహాల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన మేరకు.. దుండిగల్‌కు చెందిన తీగల మహేష్(28), సింధులకు సంవత్సరం క్రితం వివాహమైంది. కాగా మహేష్ పనిపాట లేకుండా ఉండటంతో భార్యాభర్తల మధ్య గొడవలతో ఇటీవల సింధు పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో డిసెంబరు 29న తన అక్క మీనాకు ఫోన్ చేసిన మహేష్ జీవితంపై విరక్తి కలిగిందని, ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మహేష్ మొబైల్‌కు ప్రయత్నించగా స్విచ్ఛాఫ్ రావడంతో 30వ తేదిన దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో దుండిగల్ పెద్ద చెరువు వద్ద మహేష్ బైక్, బట్టలు, చెప్పులను పోలీసులు గుర్తించగా శనివారం అతని మృతదేహం చెరువులో పైకి తేలింది. కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

కీసరగుట్టస్వామి సేవలో రాష్ట్ర గవర్నర్



కీసర: కొత్త ఏడాదిని పురస్కరించుకుని తెలంగాణలో ప్రముఖ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వర ఆలయాన్ని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో కీసరగుట్టకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్‌కు ఆలయ వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయంలో కొలువైన శ్రీరామలింగేశ్వరుడి ప్రత్యేక అభిషేకపూజల అనంతరం ఆలయ వేదపండితులు గవర్నర్‌కు స్వామివారి ఆశీర్వచనంతోపాటు, మహాప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ తటాకం ఉమాపతిశర్మ, ఈఓ సుధాకర్‌రెడ్డి, పండితులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి చిన్నారి మృతి



శాన్విక(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి: ఇంజక్షన్ వికటించి ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శేఖర్ కొంతకాలంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురంలో నివాసముంటున్నాడు. శేఖర్ కూతురు శాన్విక(4) రెండు రోజుల క్రితం సైనస్ సమస్య కారణంగా శ్రీనివాస ఆసుపత్రిలో డాక్టర్ రాఘవేందర్ పర్యవేక్షణలో చికిత్స కొసం ఆసుపత్రిలో చేర్పించారు. చిన్నారికి ఓ ఇంజక్షన్ ఇవ్వడంతో వెంటనే ఆ ఇంజక్షన్ వికటించి శాన్విక మరణించింది. దీంతో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాఘవేందర్, సిబ్బంది హుటాహుటిన చిన్నారి మృతదేహాన్ని అంబులెన్స్‌లో మెహిదీపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వదిలి వేశారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా వైరల్ కావడంతో రంగారెడ్డి జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో అధికారులు సైతం మైలార్‌దేవ్‌పల్లిలోని ఆసుపత్రి నిర్వాహకులపై చర్యలకు పూనుకున్నారు.

కాలభైరవ హనుమాన్ దేవాలయంలో చోరీ



చార్మినార్: హుస్సేనీ ఆలం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాల భైరవ హనుమాన్ దేవాలయంలో దోపిడీ జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి బిల్డింగ్ పైనుంచి మెట్ల ద్వారా లోనికి ప్రవేశించిన దొంగ దేవాలయంలోని హుండీ ధ్వంసం చేసి దాదాపు లక్ష రూపాయల వరకు చోరీ చేసినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే హుస్సేనీ ఆలం పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. దేవాలయంలోకి దొంగ ఎలా ప్రవేశించాడనే విషయాన్ని ఆరా తీస్తున్నారు. గతంలో కూడా ఇక్కడ రెండు దొంగతనాలు జరిగినట్లు దేవాలయం కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ దొంగతనంలో ఒకే దొంగ దొంగతనానికి పాల్పడి ఉండవచ్చునని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న హుస్సేనీఆలం పోలీసులు తెలిపారు.

కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి

హుస్సేనీఆలంలోని కాల భైరవ హనుమాన్ దేవాలయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని బీజేపీ గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. ఉమామహేంద్ర డిమాండ్ చేశారు. దొంగతనం జరిగిన విషయం తెలుసుకున్న ఆయన చార్మినార్ బీజేపీ కన్వీనర్ సురేందర్ దేవాలయానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మద్యం మత్తులో బస్సుకు తగిలిన వ్యక్తి మృతి

శంషాబాద్: మద్యం మత్తులో రోడ్డు దాటుతున్న వ్యక్తి బస్సును తగలడంతో గాయాలపాలై మృతిచెందాడు. ఈ సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ వె న్నచెర్ల గ్రామానికి చెందిన వంగూరి నాగరాజు(35) కూలీ పనిచేసుకుంటూ పట్టణంలో నివాసముంటున్నా డు. శనివారం సాయంత్రం బజాజ్ ఎలక్ట్రానిక్ దుకాణం సమీపంలో ఫ్లైఓవర్ కింది నుంచి మద్యంమత్తు లో రోడ్డు దాటుతున్నాడు. ఆర్‌టీసీ బస్సు వెనకభాగం బలంగా తగడంతో తీవ్ర గాయాలయ్యాయి. పరిశీలించిన 108 సిబ్బంది అతడు మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు ద్విచక్రవాహన దొంగల అరెస్ట్

విజయనగర్‌కాలనీ: ఇద్దరు ద్విచక్రవాహన దొంగలను అరెస్టు చేసి నాలుగు ద్విచక్రవాహనాలను ఆసిఫ్‌నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన మేరకు.. ఆసిఫ్‌నగర్ కుమ్మరివాడి ప్రాంతానికి చెందిన అభిషేక్ అలియాస్ బాబు (24) డెలివరీబాయ్, ఎస్.ఉదయ్‌కిరణ్ అలియాస్ బంటి (20) ఫోటోగ్రాఫర్, వీరిరువురు జల్సాలకు అలవాటుపడి ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్నారు. ఈ ఇద్దరిపై సైఫాబాద్, సంగారెడ్డి, పటాన్‌చెరు, గోపాలపురం, హాయత్‌నగర్, కొత్తూరు తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో 25 కేసులు ఉన్నాయి. వాహనాల తనిఖీలలో భాగంగా శుక్రవారం అనుమానాస్పదంగా కనిపించిన వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. శనివారం రిమాండ్‌కు తరలించి 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో డీఐ నాగేశ్వరరెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ తేజ, పాల్గొన్నారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

- పొదల్లోకి దూసుకెళ్లిన బస్సు
- 15మందికి గాయాలు



బస్సు కిటికీల నుంచి బయటకు వస్తున్న ప్రయాణికులు

మణికొండ: అతివేగంగా వస్తున్న బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన డివైడర్‌ను ఢీ కొని చెట్ల పొదల్లోకి దూసుకు వెళ్లింది. దీంతో 15 మంది గాయపడ్డారు. మెహిదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీఎస్07యుహెచ్1719) శనివారం ఉదయం మొయినాబాద్ మండలం చిన్నమంగళారం గ్రామం నుంచి మెహిదీపట్నంకు వస్తుంది. హైదర్‌షాకోట్ మిలిట్రీ స్కూల్ దాటిన తరువాత ఒక్కసారిగా రోడ్డు పక్కకు వెళ్లింది. దాంతో అందులో ప్రయాణిస్తున్న 45మంది ప్రయాణీకులు ఆందోళన చెందారు. బస్సుకు ప్రమాదం జరిగిందని కొందరు డోర్‌నుంచి.. మరికొందరు కిటికీలోంచి దూకేశారు. ఈ సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న 15మందికి గాయాలయ్యాయి. వారిని అటుగా వెలుతున్న ప్రయాణికులు లంగర్‌హౌస్, నానల్‌నగర్‌లలోని ఆసుపత్రులకు తరలించారు. నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. డ్రైవర్ అజాగ్రత్త వల్లనే బస్సు అదుపు తప్పిందని పోలీసులు అభిప్రాయపడ్డారు. మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎం.భాస్కర్‌రెడ్డి అదే బస్సులో ప్రయాణిస్తున్న తన కూతురు సంజనారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయని, నిర్లక్ష్యంగా బస్సు నడిపి పలువురికి గాయాలయ్యేందుకు కారణమైన డ్రైవర్‌పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

షీ టీమ్స్‌కు 108 ఫిర్యాదులు



సైబరాబాద్ పరిధిలో షీటీమ్స్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గం: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ మాసంలో షీటీమ్స్‌కు 108 ఫిర్యాదులు వచ్చాయి. మొత్తం 108 ఫిర్యాదులలో వాట్సప్ ద్వారా 76 ఫిర్యాదులు, నేరుగా 15, తెలంగాణ రాష్ట్ర విమెన్ సేఫ్టీ వింగ్ ద్రాఆ 15, క్యూఆర్ కోడ్ ద్వారా ఒకటి, హాక్ ఐ ద్వారా ఒకటి ఫిర్యాదులు అందాయి. అందులో ఫోన్ ద్వారా వేధింపులు 34, బ్లాక్ మేయిలింగ్‌లు 12, వివాహ చీటింగ్‌లు తొమ్మిది, వెంబండించి వేధింపులు 19, బెదిరింపులు 11, స్టాకింగ్‌లు మూడు, సోషల్ మీడియా ద్వారా నాలుగు, వాట్సప్ ద్వారా వేధింపులు నాలుగు, తప్పుడు ప్రవర్తనల నాలుగు, అసభ్య భాషలో దుర్భాషలాడడం రెండు, టీజింగ్ చేయడం ఒకటి, వీడియోలు, చిత్రాలు పంపడంపై ఒకటి, అసభ్యంగా తాకడం ఒకటి, ప్రేమ విషయం ఒకటి, బాల్య వివాహంపై రెండు ఫిర్యాదులు అందాయి. వీటన్నింటిపై పది ఎఫ్ఐఆర్ ల ద్వారా 28 పెట్టీ కేసులు నమోదు చేశారు. 523 డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి 28 మందిని రెండ్ హ్యాండెడ్‌గా పట్టుకొని 11 పెట్టీ కేసులు పెట్టారు. రాత్రి పూట నైట్ డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించిన 60 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని 56 పెట్టీ కేసులను నమోదు చేశారు. 407 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి 29,912 ప్రజలకు అవగాహన కల్పించారు. రెండు బాల్యవివాహాలను నిలిపివేయించి వాటి కుటుంబసభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. డిసెంబర్ మాసంలో కేసులు నమోదు చేసిన వారిలో మైనర్లు 26 మంది ఉండగా 19–24 వయస్సువారు 43 మంది, 25–35లో 40 మంది, 36–50 వయస్సులో 9 మంది, 50 ఏళ్ళకు పైబడిన వారిలో ఇద్దరు ఉన్నారు.

క్లుప్తంగా

కలుషిత నీటి సరఫరాను అరికడతాం

జలమండలి డీజీఎం వాహబ్



లీకేజీని పరిశీలిస్తున్న డీజీఎం వాహబ్

రహమత్‌నగర్ (బోరబండ): బోరబండ డివిజన్ వినాయకరావునగర్ బస్తీలో శనివారం జలమండలి డీజీఎం వాహబ్ పర్యటించారు. కొన్ని రోజులుగా నల్లాల్లో కలుషిత నీరు సరఫరా అవుతోందని స్థానికుల ఫిర్యాదు మేరకు బస్తీలో పర్యటించి పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించారు. కలుషిత నీటి సరఫరా సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. కలుషిత నీరు సరఫరా అయితే వెంటనే జలమండలి కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ మోహన్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, లైన్‌మెన్ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

మహితారెడ్డి.. స్ఫూర్తి చాటి..



ఇకో మ్యాట్స్, దుప్పట్లు పంపిణీ చేస్తున్న మహతిరెడ్డి

బంజారాహిల్స్: ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న అలాటి మహితారెడ్డి బృహత్తర సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటితో ఇకో మ్యాట్స్‌ను తయారు చేయించింది. శనివారం బసవతారకం కేన్సర్ ఆస్పత్రి, నీలోఫర్, నిమ్స్, ఉస్మానియా ఆస్పత్రుల వద్ద రోగులు, వారి సహాయకులకు ఇకో మ్యాట్స్‌తో పాటు దుప్పట్లను పంపిణీ చేసింది. జూబ్లీహిల్స్‌లో నివాసం ఉండే మహతి తన కాలనీతో పాటు పాఠశాల వద్ద, ఇంటి వద్ద పనికిరాని ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను సేకరించి వాటిని రీసైకిల్ చేసి ఈ మ్యాట్స్‌ను తయారు చేయించామని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



శ్రీనగర్‌కాలనీ: కంటిపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా కంటి పరీక్షలను చేసుకోవాలని వైద్యులు సూచించారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని హేమావతినగర్‌లో 'లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సనత్‌నగర్' ఆధ్వర్యంలో శ్రీనివాస్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 112 మందికి పరీక్షలు నిర్వహించగా 28 మందికి కంటి అద్దాలు అవసరమని తెలిపారు. 7 మందికి కాంటాక్ట్ లేస్ ఆపరేషన్ చేయాలని సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు ఉచితంగా అందజేసి ఆపరేషన్లు సైతం నిర్వహిస్తామని పేర్కొన్నారు. శ్రీనివాస్‌రెడ్డి, మురళీకృష్ణ, రమణారెడ్డి, కోటిరెడ్డి, తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



శ్రీనగర్‌కాలనీ: వెంగళరావునగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర కేలండర్‌ను కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో కార్పొరేటర్ దేదీప్య ఆవిష్కరించారు. డివిజన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్, విజయ్‌ముదిరాజ్, ప్రతినిధులు నాగార్జునరెడ్డి, చిలకల వెంకటేశ్వరరావు, అర్జున్, రాజశేఖర్, ధనుంజయ్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్, సంజయ్‌రావు, వెంకటరామిరెడ్డి, రామకోటయ్య, బాబురావు, అజయ్, సునీత పాల్గొన్నారు.

నాలాల సమగ్రాభివృద్ధికి కృషి

రాంగోపాల్‌పేట్: నాలాల సమగ్రాభివృద్ధికి పాటుపడుతూ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఎస్ఎన్‌డీపీ కార్యక్రమంలో భాగంగా సింధీకాలనీ నాలా పునర్నిర్మాణ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించిన నాలా వంతెనలు ప్రస్తుతం నీటి ప్రవాహానికి సరిపోవడం లేదని, దీంతో వరద ముంపు సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి రూ.20కోట్లతో వంతెన నిర్మాణ పనులు, కళాసీగూడ నాలా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 12 మీటర్ల వెడల్పు ఉన్న వంతెనను 22 మీటర్లకు విస్తరిస్తున్నామని అలాగే 20 మీటర్ల వెడల్పుతో ఉన్న రోడ్డును 30 మీటర్లకు విస్తరిస్తున్నామన్నారు.

2023లో మా లక్ష్యం

ప్రత్యేక ప్రణాళికలతో అధికారులు
మెరుగైన సేవలే లక్ష్యమంటున్న ప్రజాప్రతినిధులు
ప్రజలకు మరింత చేరువగా..

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూనే కొత్త సంవత్సరం కొత్త ఆశయాలు.. కొత్త లక్ష్యాలతో ప్రభుత్వ అధికారులు ప్రజలకు తమ శాఖల పరిధిలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇందుకోసం లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటిని అమలు చేసే దిశలో నిమగ్నమవుతున్నారు. కొత్త సంవత్సరం కొత్త ప్రణాళికలతో ముందుకు వస్తున్న అధికారులు తమ పరిధిలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించబోతున్నారో సాక్షితో పంచుకున్నారు. -బంజారాహిల్స్

మెటర్నిటీ ఆస్పత్రి నిర్మాణమే లక్ష్యం



బంజారాహిల్స్ రోడ్ నెం. 2లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మెటర్నిటీ ఆస్పత్రి ఈ ఏడాది నిర్మించేందుకు కృషి చేస్తా. ఇప్పటికే మంత్రి హరీష్‌రావు నుంచి సానుకూల స్పందన వచ్చింది. గౌరీశంకర్ కాలనీలో ఓ బస్తీ దవాఖానా ఏర్పాటు చేయిస్తాం. దేవరకొండ బస్తీ ప్రభుత్వ పాఠశాల మొదటి అంతస్తు నిర్మాణం ఈ ఏడాది పూర్తి చేస్తాం. పంజగుట్ట పడవ హైస్కూల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. పంజగుట్ట ప్రతాప్‌నగర్ సర్దార్‌జీ గల్లీలో 1800 గజాల్లో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి.

– మన్నె కవితారెడ్డి, కార్పొరేటర్

లబ్ధిదారులకు సత్వర న్యాయం..



మండల పరిధిలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో లబ్ధిదారులకు సత్వర న్యాయం చేసేందుకు విచారణ త్వరితగతిన పూర్తి చేసి వారికి చెక్కులు పంపిణీ చేసే దిశలో ఈ ఏడాది మరింత దృష్టి కేంద్రీకరిస్తున్నాం. అర్హులైన వారికి పింఛన్లు కూడా మంజూరు చేసే దిశలో దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేస్తాం. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులను గుర్తించే సత్వర విచారణపై జాప్యం లేకుండా చూస్తాం. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

– రామకృష్ణ, తహసీల్దార్, షేక్‌పేట మండలం

మెరుగైన రేషన్ పంపిణీపై దృష్టి..



మా పరిధిలో 81 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఇక్కడున్న వాహనదారులకు మరింత మెరుగైన రీతిలో రేషన్ సరుకులు అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. డీలర్లు కూడా సత్వర రేషన్ పంపిణీపై దృష్టి పెట్టేలా ఇప్పటికే సూచనలు జారీ చేశాం. ఎక్కడైనా వినియోగదారులకు ఇబ్బందులు ఎదురైతే నేరుగా మాకు ఫిర్యాదు చేయవచ్చు.

– బ్రహ్మారావు, ఏఎస్‌వో, పౌరసరఫరాల శాఖ సర్కిల్–7

కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపై దృష్టి..



నా సర్కిల్ పరిధిలో బంజారాహిల్స్ డివిజన్‌లో శ్రీరాంనగర్ బస్తీలో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. పంజగుట్ట ప్రతాప్‌నగర్, ఫిలింనగర్ బీజేఆర్‌నగర్ బస్తీలలో కూడా రెండు చోట్ల నిర్మాణం జరిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మూడు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తయితే బడుగు బలహీన వర్గాలు, మధ్య తరగతి ప్రజలు వివాహాది శుభకార్యాలు నిర్వహించేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది.

– రజినీకాంత్‌రెడ్డి, డీఎంసీ సర్కిల్–18

ఫ్రీ లెఫ్ట్, స్టాప్‌లైన్లపై దృష్టి..



ఫ్రీ లెఫ్ట్, స్టాప్‌లైన్లపై వాహనదారులకు ఇప్పటికే బాగా అవగాహన వచ్చింది. దీనిపై మరింత చైతన్యం తీసుకొచ్చి ఫ్రీ లెఫ్ట్‌లో వాహనదారులు సజావుగా వెళ్లేందుకు వీలుగా అడ్డంకులు లేకుండా చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు బాగా తగ్గాలని నిర్దేశించాం. మద్యం తాగి వాహనాలు నడిపితే వచ్చే అనర్థాలపై అవగాహన కల్పిస్తూనే ఉన్నాం.

– టి. నరసింహరాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బంజారాహిల్స్

స్వచ్ఛతపై..



ఈ ఏడాది స్వచ్ఛతపై మరింత దృష్టి పెడుతున్నాం. ఇందుకోసం పారిశుద్ధ్య అధికారులతో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశలో ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ చెత్తను రోడ్లపై వేయకుండా తమ ఇంటికే వచ్చే స్వచ్ఛ ఆటోలకు అందించాల్సి ఉంటుంది. ఇందుకోసం స్వచ్ఛ ఆటోలకు తడి, పొడి చెత్త అందించే ప్రణాళికలను మరింత మెరుగుపరుస్తాం.

– ప్రవీణ, ఏఎంహెచ్‌వో, సర్కిల్–18

వందశాతం ఫలితాలపై..



కరోనా మహమ్మారి మరోసారి విజృంభించకుండా ఇప్పటితో ఆగిపోయి తరగతులకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడటం ద్వారా ఈసారి పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించే దిశలో ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేస్తున్నాం. మా పాఠశాలలో ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మీడియంలో కలిపి 62 మంది పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. వీరంతా ఉత్తమ ప్రతిభ కనబర్చేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

– నారాయణమూర్తి, ప్రధానోపాధ్యాయుడు, బంజారాహిల్స్ గతి ప్రభుత్వ పాఠశాల



విద్యుత్ అంతరాయం లేకుండా..



విద్యుత్ అంతరాయం లేకుండా చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నాం. నూతన సంవత్సరంలో విద్యుత్ అంతరాయానికి ఏ మాత్రం అవకాశం లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. విద్యుత్ అంతరాయం ఏర్పడితే సంస్థ ఆదాయం కూడా తగ్గుతుంది. అందుకే కరెంటు సరఫరాలో లోపాలు లేకుండా ట్రీ కటింగ్ కూడా చేస్తున్నాం.

– రామశెట్టి హైమానంద, ఏడీఈ

ఘనంగా వార్షికోత్సవం



సమావేశంలో పాల్గొన్న విద్యాధర్ గార్లపాటి

బంజారాహిల్స్: అమెరికా, భారతదేశం కేంద్రంగా ప్రముఖ పునరావాస పోర్టల్ మూవర్స్ డాట్‌కామ్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం జూబ్లీహిల్స్‌లోని దసపల్లా హోటల్‌లో 20వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంది. సీఈవో విద్యాధర్ గార్లపాటి మాట్లాడుతూ.. ఎన్ఆర్ఐ సాధించిన అతి కొద్ది విజయాల్లో ఇదీ ఒకటని ప్రస్తుతం 75 మంది సిబ్బంది గల కంపెనీగా ఇది ఎదిగిందని భారతీయ కార్యకలాపాల్లో మరో 50 మంది సిబ్బందిని జోడించాలని యోచిస్తున్నామన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా తమ కార్యకలాపాలను విస్తరించాలని తలపెట్టామన్నారు. ప్రతినెలా 7 వేల మంది కస్టమర్లకు సేవలు అందిస్తున్నామని వెల్లడించారు.

కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తాం



ఆలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏసీపీ

బంజారాహిల్స్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి ఆలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు బంజారాహిల్స్ ఏసీపీ సుదర్శన్ తెలిపారు. శనివారం ఆయన సీఐ నరేందర్, ఎస్ఐ బాలరాజులతో కలిసి జూబ్లీహిల్స్‌లోని టీటీడీ ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

నల్లా కనెక్షన్లను మంజూరు చేయండి



ప్రతాప్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ కవితారెడ్డి

వెంకటేశ్వరకాలనీ: పంజగుట్ట ప్రతాప్‌నగర్‌లో పెండింగ్‌లో ఉన్న నల్లా కనెక్షన్లను సత్వరమే మంజూరు చేసి నీటి ఎద్దడిని పరిష్కరించాలని వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి సూచించారు. శనివారం ప్రతాప్‌నగర్‌లో పర్యటించి కొత్తగా ప్రారంభం కానున్న సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. సీవరేజీ, మంచినీటి పైప్‌లైన్ అవసరమని సర్దార్‌జీ గల్లీలో స్థానికులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె జలమండలి బంజారాహిల్స్ సెక్షన్ మేనేజర్ శివకుమార్‌తో సమావేశమై కొత్తగా మంజూరైన మంచినీటి, సీవరేజి పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. తాగునీటి కనెక్షన్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా సత్వరమే మంజూరు చేసి పరిష్కరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని డీఎంసీకి వినతి

రహమత్‌నగర్: డివిజన్‌లోని సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై శనివారం రహమత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి సర్కిల్–19 డీఎంసీ రమేశ్‌తో సమీక్షించారు. కార్మికనగర్ రహదారిపై పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని, వ్యర్థాల తరలింపు కేంద్రాన్ని రహదారి అవతల వైపు ఏర్పాటు చేస్తే చెత్తను రోడ్డు పై పడవేసే అవకాశం ఉండదని సూచించారు. ప్రతి గురువారం జరిగే అంగడి కారణంగా కార్మికనగర్ రహదారిపై వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకు పోతున్నాయని, వ్యాపారులకు పాలిథిన్ బ్యాగులు అందజేయాలని కోరారు. డివిజన్‌లోని పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాంకీ సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



డీఎంసీకి సమస్యలు వివరిస్తున్న సీఎన్ రెడ్డి

కేన్సర్‌పై అవగాహన కల్పించేందుకు స్క్రీనింగ్ క్యాంపులు



ఎమర్జెన్సీ వార్డును ప్రారంభిస్తున్న బాలకృష్ణ

బంజారాహిల్స్: రెండు తెలుగు రాష్ట్రాల్లో కేన్సర్‌పై అవగాహన కల్పించేందుకు స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని నటుడు బాలకృష్ణ అన్నారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం కేన్సర్ ఆస్పత్రిలో శనివారం ఆయన 14 పడకల ఎమర్జెన్సీ వార్డును ప్రారంభించి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాల మేరకు పేద ప్రజలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యాన్ని సాధించే దిశగా సాగుతున్న ప్రయాణంలో భాగంగా 14 పడకల ఎమర్జెన్సీ వార్డును అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. త్వరలోనే ఆస్పత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రేడియేషన్ యంత్రంతో పాటు రెండవ సిటీ స్కానింగ్ యంత్రాన్ని కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ట్రస్ట్ బోర్డు సభ్యులు డాక్టర్ గద్దం దశరథ రాంరెడ్డి, సీఈవో డాక్టర్ ఆర్‌వి. ప్రభాకర్‌రావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్లు టీఎస్. రావు, ఫణి కోటేశ్వర్‌రావు, కల్పనా రఘునాథ్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై దుకాణాలను తొలగించండి

జీహెచ్ఎంసీ సర్కిల్–19 డీఎంసీ రమేశ్

రహమత్‌నగర్: ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు, దుకాణాలను వెంటనే తొలగించాలని శానిటరీ ఎస్ఎఫ్ఏలను జీహెచ్ఎంసీ సర్కిల్–19 డీఎంసీ రమేశ్ ఆదేశించారు. రహమత్‌నగర్ డివిజన్‌లోని కార్మికనగర్, శ్రీరాంనగర్, రహమత్‌నగర్ ప్రాంతాల్లో ఆయన శనివారం పర్యటించి పారిశుద్ధ్య కార్మికుల పనితీరు, చెత్త డంపింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్కిల్–19లోని చాలా ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై కొంత మంది ఇష్టారాజ్యంగా చిల్లర దుకాణాలు ఏర్పాటు చేసుకుని పాదచారులను ఇబ్బంది కలిగిస్తున్నారని తమ దృష్టి వచ్చిందన్నారు. ఆయా ప్రాంతాల ఎస్ఎఫ్ఏలు ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కార్మికనగర్‌లోని వ్యర్థాల తరలింపు కేంద్రం వద్ద వ్యర్థాలను వేయనీయడం లేదని స్థానిక ఎస్ఎఫ్ఏ డీఎంసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన వ్యర్థాల తరలింపు కేంద్రం వద్ద చెత్తను వేయనీయాలని లేకపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, ఎస్ఎఫ్ఏలు రాజశేఖర్, వెంకటబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న డీఎంసీ రమేశ్

చిత్రలేఖన పోటీలు



బహుమతులు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

రహమత్‌నగర్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డీఈ సేవియర్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎస్పీఆర్‌హిల్స్ వినాయకనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శనివారం చిత్ర లేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి గోపీకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, మనిషా, శేఖర్, సాయిమనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్-2023 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలి

లిబర్టీ: మిషన్–2023 ఎన్నికల లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు సాగిస్తామని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్టు న్యాయవాది వడ్డమూరి కృష్ణస్వరూప్ వెల్లడించారు. శనివారం నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిషన్– 2023 ఎన్నికల లక్ష్యంగా ప్రత్యేక పోరాట ఎజెండాను రూపొందించి 10 నెలల్లో 33 జిల్లాలో పోరాట పంథాన్ని రూపొందించి ఉద్యమిస్తామన్నారు. గ్రామ, మండల, పట్టణ, జిల్లా స్థాయిలో సదస్సులు, సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించడంతో పాటు పార్టీ సిద్ధాంతాన్ని భావజాలాన్ని వివరిస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విఫలమయ్యాయన్నారు. అంబేడ్కర్ కలలను నిజం చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇటికాల గణేష్, వీరం సతీష్‌కుమార్, దేవుని శ్రీనివాస్ పాల్గొన్నారు.

'బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వం'



నివేదికను చూపిస్తున్న దాసు సురేష్

పంజగుట్ట: బీసీలను నోరు లేని మూగజీవాలుగా ప్రభుత్వం పరిగణిస్తుందని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జాబితా నుంచి తొలగించిన 26 కులాలను మళ్లీ బీసీలో చేర్చడం అనైతికమని, ఇది ముమ్మాటికీ బీసీ సమాజాన్ని వంచించడమే అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఈ చర్యను అడ్డుకుంటామని హెచ్చరించారు. బీజీ జాబితాలో కొత్తగా 26 కులాల చేరికతో ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్లు, భవిష్యత్‌లో తెలంగాణ బీసీ యువత, విద్యార్థులకు జరిగే నష్టం గూర్చి ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో నివేదికను సమర్పించారు. అనంతరం దాసు సురేష్ మాట్లాడుతూ .. తెలంగాణ బీసీల ప్రయోజనాల కోసం 2017లో స్వయంగా 26 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించిన ప్రభుత్వం ఇప్పుడు తమ రాజకీయ అవసరాలకోసం తిరిగి వాటిని కలిపే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో దొంత ఆనందం, చాపర్తి కుమార్ గాడ్గే తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్‌పై పీడీయాక్ట్ నమోదు చేయాలి

ఫిలింనగర్: అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని ఫిలింనగర్‌లో అయ్యప్ప స్వాములు నిరసన ర్యాలీ నిర్వహించారు. శనివారం ఫిలింనగర్‌లోని విగ్రహాల చౌరస్తా నుంచి ఫిలించాంబర్ మీదుగా సీవీఆర్ జంక్షన్‌కు చేరుకొని నినాదాలు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా కోట్లాది మంది హిందువులు పూజించే అయ్యప్ప స్వామిపై ఇష్టారీతిన మాట్లాడిన వ్యక్తిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



ఆందోళన చేస్తున్న అయ్యప్ప స్వాములు

ప్రగతిభవన్ వద్ద స్వల్ప ఉద్రిక్తత

పంజగుట్ట: ప్రగతిభవన్ వద్ద శనివారం మధ్యాహ్నం స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగ నియామకాల్లో వేర్వేరుగా ఈవెంట్స్ జరపాలని, లాంగ్ జంప్ దూరాన్ని తగ్గించాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రగతిభవన్‌లోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నిస్తుండగా అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు వారిని అరెస్టు చేసి గోషామహల్‌కు తరలించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, నగర అధ్యక్షులు మోతె రోహిత్ మాట్లాడుతూ .. పోలీస్ ఉద్యోగాల నియామక ప్రక్రియ కఠినతరం చేసి నిరుద్యోగులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును ధిక్కరిస్తూ ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెదిగే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.

వరకట్న వేధింపులకు గృహిణి బలి



భవానీ (ఫైల్)

బంజారాహిల్స్: వరకట్న వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఖమ్మం జిల్లా మధిర మండలం మల్లవరం గ్రామానికి చెందిన నెల్లూరి భవాని(26) వివాహం 2019లో నెల్లూరి సురేష్‌తో జరిగింది. ఎంబీఏ చేశానని సాఫ్ట్‌వేర్ చేస్తున్నట్లుగా నమ్మించిన సురేష్ ఆ తర్వాత పలు వ్యాపారాలు చేసి తీవ్రంగా నష్టపోయాడు. వరకట్నం కింద భవానికి ఇచ్చిన రెండెకరాల స్థలాన్ని అమ్మి తనకు ఇవ్వాలంటూ కొంత కాలంగా ఆమెపై ఒత్తిడి తీసుకొస్తున్నాడు. అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయసాగాడు. ఇది తట్టుకోలేక బాధితురాలు వెంకటగిరిలోని తన గదిలో పురుగుల మందు తాగి శనివారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి ఏలూరి ఝాన్సీ ఫిర్యాదు మేరకు సురేష్‌పై కేసు నమోదు చేశారు.

సెల్‌ఫోన్ల దొంగ రిమాండ్

పంజగుట్ట: సెల్‌ఫోన్‌లు దొంగతనం చేస్తున్న పాత నేరస్తుడిని రిమాండ్‌కు తరలించిన ఘటన పంజగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం .. కడపజిల్లాకు చెందిన పల్లె ధర్మతేజ అలియాస్ వెంగల ధర్మతేజ (25) దినసరి కూలీగా చేస్తూనే దొంగతనాలకు పాల్పడుతుండేవాడు. గత నెల 27న బి.ఎస్.మక్తాలో ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్న అరుణ్‌తేజ్ సెల్‌ఫోన్ కన్పించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న ఎ పోలీసులు సికింద్రాబాద్‌లో ఓ లాడ్జిలో ఉన్న ధర్మతేజను అరెస్టు చేసి అతని నుంచి రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఇతనిపై పంజగుట్ట, ఎస్సార్‌నగర్, చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్లలో దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు.

2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు

నేటి తరంతో అంతరాన్ని తగ్గించుకునే ప్రయత్నం చేస్తా



“ఒక తల్లిగా, ఒక పోలీస్ అధికారిగా నా ఆలోచనా విధానానికి నేటి తరంతో నాకున్న అంతరాన్ని తగ్గించుకునేలా ప్రయతి్నంచాలనుకుంటున్నాను. నేటి తరం ఆలోచనలను అర్థం చేసుకుంటూ వారి అభివృద్ధికి తగిన సూచనలు ఇస్తూ ఒక తల్లిగా ముందుకు వెళ్లాలనుకుంటున్నాను. చట్టం పరిధిలో మరింత చేరువయ్యేలా పనిచేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటాను.

– సుమతి, మహిళా భద్రత విభాగం డీఐజీ

కొత్త ఏడాదిలో ప్రాజెక్టులు పూర్తవ్వాలి

సాక్షి, హైదరాబాద్: కృష్ణా ప్రాజెక్టులను కొత్త ఏడాదిలోనైనా పూర్తి చేయాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి ఇల్లు ఆనందంగా ఉండాలి

ఏపీ సీఎం జగన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని, మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం తన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు.”



క్లుప్తంగా...

కాంగ్రెస్ నేతలకు కొత్త బాధ్యతలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్‌లో పని విభజన జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న ఏడుగురికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొత్త ఏడాదిలో కొత్త బాధ్యతలు అప్పగించారు. డాక్టర్ మల్లు రవి (సమన్వయం, నిర్వహణ), జి.నిరంజన్ (ఎన్నికల కమిషన్), టి.కుమార్‌రావు (కార్యక్రమాలు, సమాచారం), వేం నరేందర్‌రెడ్డి (సంస్థాగతం, డీసీసీలు, మండల కాంగ్రెస్ కమిటీలతో సమన్వయం), హెచ్.వేణుగోపాల్‌రావు (ప్రొటోకాల్, సంస్థాగత శిక్షణ), ఎస్.జగదీశ్వర్‌రావు (ఏఐసీసీ కార్యక్రమాల సమన్వయం), చామల కిరణ్‌కుమార్‌రెడ్డి (కమ్యూనికేషన్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, బీమా)లకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్ర అప్పులకు వడ్డీలు జనాలు కట్టాల్నా?

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర అప్పులకు వడ్డీలు జనాలు కట్టాల్నా అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. 'ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషానీ' అన్నట్లుంది రాష్ట్ర పరిస్థితి అని ఆమె ట్వీట్ చేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయం కిస్తీలకే మిగలట్లేదన్నారు. రాష్ట్రం సిద్ధించిన నాటికి సంపద 16వేల కోట్లుకాగా.. ఇప్పుడు అప్పు 4.50 లక్షల కోట్లకు చేరిందన్నారు. ఎనిమిదిన్నరేళ్లుగా చేసిన అప్పులకు కట్టిన వడ్డీ లక్ష కోట్లని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చడం దుర్మార్గమని, ఇంత అప్పు చేసినా జనానికి ఒరిగింది మాత్రంసున్నా అని షర్మిల విమర్శించారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేశానని.. ఇక బంగారు భారత్ చేస్తానంటూ దేశాన్ని దోచుకోవడానికి పోతున్నాడని షర్మిల ఆరోపించారు.

ప్రజలకు షర్మిల నూతన సంవత్సర శుభాకాంక్షలు.. రాష్ట్ర ప్రజలకు వైఎస్ షర్మిల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రజల జీవితాల్లో మరింతగా వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. 2023 ఎన్నికల ఏడాదని, కేసీఆర్ నీచ, నికృష్ట, నియంత, అవినీతి, అరాచక పాలనకు స్వస్తి పలికే సంవత్సరమన్నారు.

అసెంబ్లీ నియోజకవర్గాలకు బీజేపీ పాలక్‌లు

- తమకు కేటాయించిన సీట్లలో పార్టీ నిర్దేశం ప్రకారం కార్యక్రమాలు
- బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు, మండల కమిటీలతో భేటీలు
- 7న బూత్ కమిటీలను ఉద్దేశించి వర్చువల్‌గా జేపీ నడ్డా ప్రసంగం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు ఆ పార్టీ జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంస్థాగతంగా పార్టీ బలోపేతంతో పాటు, మెజారిటీ సీట్లలో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసేందుకు డిసెంబర్ 29న నాలుగంచెల వ్యవస్థను ప్రకటించింది. ఈ వ్యవస్థలో పార్టీకి పూర్తి సమయమిచ్చి పని చేసే ఫుల్‌టైమర్ 'విస్తారక్'తో పాటు కన్వీనర్, ప్రభారీ (ఇన్‌చార్జి), పాలక్‌లను నియమించారు. పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత, రాజకీయ సలహాలతో పాటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని రకాల వనరుల సమీకరణ బాధ్యతలను 'పాలక్'లకు అప్పగించారు. శనివారం కొందరు నాయకులు తమకు కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలు తీసుకుని పనిచేయడం ప్రారంభించారు. తమకు బాధ్యతలు అప్పగించిన సీట్లలో ఎన్నికలు ముగిసేదాకా ప్రతీనెల మూడురోజుల పాటు పూర్తి సమయమిచ్చి పనిచేయాలనే నిబంధను జాతీయ నాయకత్వం విధించింది. దీంతో నాయకులు ఆయా అసెంబ్లీసీట్లలోని పరిస్థితుల అధ్యయనంలో నిమగ్నమయ్యారు.

వర్చువల్ కుదరకపోతే వీడియో సందేశం..

ఇదిలా ఉంటే జనవరి 7న 119 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో బూత్ కమిటీలు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్‌గా ప్రసంగించనున్నారు. ఒకవేళ సమయాభావం వల్ల నడ్డా వర్చువల్‌గా ప్రసంగించే అవకాశం లేకపోతే వీడియో రికార్డింగ్ ద్వారా ఆయన సందేశం వినిపించనున్నట్టు పార్టీవర్గాల సమాచారం. పాలక్‌లుగా నియమితులైన వారిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు ఉన్నారు. జనవరి మొదటివారంలో, ముఖ్యంగా 5,6,7 తేదీల్లో వీరంతా పాలక్‌లుగా ఆయా నియోజకవర్గాల్లో పని ప్రారంభించనున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కిషన్‌రెడ్డి, మేడ్చల్‌కుడా.కె.లక్ష్మణ్, కుత్బుల్లాపూర్‌కు డీకే అరుణ, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు ఇంద్రసేనారెడ్డి, పటాన్‌చెరువు-పి.మురళీధర్‌రావు, వరంగల్ తూర్పు- ఈటల రాజేందర్, మెదక్-ధర్మపురి అర్వింద్, చేవెళ్ల-ఏపీ జితేందర్‌రెడ్డి, జుక్కల్-జి.వివేక్ వెంకటస్వామి, ఎల్లారెడ్డి-రఘునందన్‌రావు, జూబ్లీహిల్స్-కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్-కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, పరిగి-విజయశాంతి, ములుగు-సోయం బాపూరావు, రాజేంద్రనగర్-మర్రి శశిధర్‌రెడ్డి, కల్వకుర్తి-ఎస్.రామచంద్రరావు నియమితులైన విషయం తెలిసిందే. వీరంతా అసెంబ్లీ పాలక్‌లుగా తమకు అప్పగించిన విధుల నిర్వహణలో భాగంగా బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు, మండల కమిటీ అధ్యక్షులతో భేటీలు నిర్వహించనున్నారు. జనవరి 7వ తేదీలోగా సంస్థాగతంగా అన్ని కమిటీల నియామకంపై కార్యాచరణ అమలు చేయనున్నారు.

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వండి

- సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ
- క్వింటాలుకు రూ.15 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్



సాక్షి, హైదరాబాద్: పత్తి పంటకు మద్దతు ధర కావాలని రైతులు రోడ్డెక్కితే ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని, విపత్కర పరిస్థితుల్లో ఉన్న రైతుల సమస్యలను ప్రభుత్వమే పట్టించుకోకుంటే రైతులు ఎవరికి చెప్పుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆయన సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. వానలు, చీడపీడల బెడదను తట్టుకుని, పండిన పత్తిని చూసిన రైతన్న ఆనందం, మార్కెట్‌లో ధర చూడగానే ఆవిరైపోతోందని, దళారుల రాజ్యంలో గిట్టుబాట ధర రాక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తికి పెట్టిన పెట్టుబడిని పరిగణనలోకి తీసుకుంటే కనీసం రూ.15 వేలు క్వింటాలుకు వస్తేకానీ రైతుకు గిట్టుబాటు కాని పరిస్థితి ఉందని, కానీ దళారులు కేవలం రూ.6–7 వేలు మాత్రమే చెల్లించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. సరైన వ్యవసాయ విధానం, పంటల ప్రణాళిక లేకపోవడం, దిశానిర్దేశం చేసే వ్యవస్థలు కుంటుపడడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రేవంత్ పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ రుణ ప్రణాళికలు సరిగా అమలు చేయకపోవడం, విత్తనాలు, పురుగు మందుల సరఫరా చేయలేకపోవడం, ప్రకృతి విపత్తుల సమయంలో భరోసా ఇవ్వలేకపోవడం, తెగుళ్ల సోకి పంట నష్టం జరిగినప్పుడు పరిహారానికి భరోసా లేకపోవడం వంటి అనేక కారణాలు రాష్ట్రంలో వ్యవసాయాన్ని, రైతును సంక్షోభంలో పడేశాయని విమర్శించారు. ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా సగటున రోజుకు ఇద్దరు అన్నదాతలు బలవన్మరణానికి పాల్పడుతున్నారని, రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉందని జాతీయ క్రైం బ్యూరో (ఎన్సీఆర్బీ) లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం రైతుల ఆత్మహత్యల సంక్షోభంపై దృష్టి సారించాల్సిన అవసరం సూచించారు. అయితే తూతూ మంత్రపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని అన్నారు. పత్తికి క్వింటాలుకు రూ.15 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, తక్షణమే రూ.లక్ష రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల ప్రైవేటు అప్పులను వన్‌టైం సెటిల్‌మెంట్ కింద పరిష్కరించేలా ప్రభుత్వ వ్యవస్థలు చొరవ తీసుకోవాలని, కౌలు రైతులకు కూడా అన్ని పథకాలను వర్తింపజేయాలని, పంటల బీమా పథకాల అమలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో రేవంత్‌రెడ్డి కోరారు.

2022లో సర్కారు రైతుల ఉసురుపోసుకుంది

- ప్రజాకోర్టులో టీఆర్‌ఎస్‌కు శిక్ష తప్పదు: కోదండరెడ్డి



సాక్షి, హైదరాబాద్: సొంత రాష్ట్రంలోని ప్రజాసమస్యలు తీర్చకుండా సెంటిమెంట్‌గా పుట్టిన టీఆర్‌ఎస్ పేరు మార్చి ఢిల్లీ వెళ్లాలనుకుంటున్న సీఎం కేసీఆర్ ప్రయత్నాన్ని ఎవరూ హర్షించబోరని ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. ఇంట గెలవకుండా రచ్చ గెలవాలనుకోవడం అత్యాశే అవుతుందని అభిప్రాయపడ్డారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచాయతీరాజ్ సంఘటన్ వైస్ చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌రెడ్డి, అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుందని, రైతులు, రైతు కూలీలకు ఇబ్బందినామ సంవత్సరంగా మిగిలిపోయిందని చెప్పారు. కేసీఆర్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత 7,098 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీసం ఆ కుటుంబాలకు పరిహారం కూడా ఇవ్వలేదని అన్నారు.

జనవరి 2న సర్పంచుల ధర్నా

గ్రామపంచాయతీలకు వచ్చే అన్ని నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాల కోసం దారి మళ్లిస్తోందని రాచమల్ల సిద్దేశ్వర్ ఆరోపించారు. రాష్ట్రంలోని 12,750 గ్రామపంచాయతీలకు నాలుగైదు నెలలుగా ఇవ్వాల్సిన రూ.1,250 కోట్ల రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులను ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెప్రగతి పేరుతో సర్పంచ్‌లను అప్పులపాలు చేశారని అన్నారు. స్థానిక సంస్థల పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 2న ఇందిరాపార్కు వద్ద ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీజేపోడికి కల్యాణలక్ష్మి చెక్కు ఇవ్వనంటావా?

బాజిరెడ్డిపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆగ్రహం



దుబ్బాక టౌన్: 'ఆర్టీసీ చైర్మన్‌గా ఉన్న బాజిరెడ్డి గోవర్ధన్ సభలో బీజేపోడు కల్యాణలక్ష్మి చెక్కు కోసం వస్తే ఇవ్వలేదని, అంత సంస్కారహీనంగా మాట్లాడుతున్నా, వేదికమీద ఉన్న మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి నోరు మెదపకపోవడం సిగ్గుచేటని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మండిపడ్డారు. శనివారం దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా వ్యవహరిస్తానని బాజిరెడ్డి గోవర్ధన్ భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కేంద్రం కూడా అదే విధానం అవలంబిస్తే తెలంగాణకు అన్యాయం జరగదా అని మంత్రులను ప్రశ్నించారు.

మద్దతు ధర పెంపుపై కేంద్రాన్ని ప్రశ్నించవా?

రేవంత్.. ధర నిర్ణయం కేంద్ర పరిధి అని తెలియదా?: నిరంజన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ధాన్యం కొనమంటే ముఖం చాటేసిన కేంద్రం గురించి పల్లెత్తు మాట అనని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం మీద బురదజల్లడం విడ్డూరంగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయంగా వేరైనా ఈ రాష్ట్రం బిడ్డగా రేవంత్ ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలని, బీజేపీతో ఉన్న లోపాయికారి ఒప్పందం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ పత్తి గిట్టుబాటు ధర రాష్ట్రం పరిధిలో ఉంటుందా? కేంద్రం పరిధిలో ఉంటుందా? అనే విషయం కూడా తెలీదా అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇటీవల పత్తి మద్దతు ధర, రైతుల సమస్యలపై సీఎం కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి రాసిన లేఖపై నిరంజన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ గిట్టుబాటు ధర గురించి కేంద్రాన్ని ప్రశ్నించకుండా సీఎంకు లేఖ రాయడంలో రేవంత్‌రెడ్డి ఆంతర్యమేంటని ప్రశ్నించారు. మద్దతు ధరల విషయంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తానని మాటతప్పిన ప్రధాని మోదీని, బీజేపీని ఎప్పుడైనా నిలదీశావా? అని అడిగారు.

నగర వార్తలు

ముగిసిన మహాభారతోపన్యాస లహరి

మోతీనగర్: జంటనగరాల సాహితీ సాంస్కృతిక సంస్థ యువభారతి నిర్వహిస్తున్న 'మహాభారతోపన్యాస లహరి' కార్యక్రమం శనివారంతో ముగిసింది. మోతీనగర్ శంకరమఠం ప్రాంగణంలో వారం రోజులుగా కొనసాగుతున్న ఉపన్యాస కార్యక్రమాల్లో పలువురు ప్రవచనకర్తలు, మహా పండితులు మహాభారతం ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ ఏడింటితో పాటు ఎనిమిదవ అంశం భగవద్గీతను కూడా కలిపి వీరి ఉపన్యాస సారాంశాలను 'మహాభారతోపన్యాస లహరి' పేరుతో డా. వై.కృష్ణ కుమారి రచించిన 'దక్షిణ భారత వనితా వాగ్గేయ వాఙ్మయం' పుస్తకాలను రమణాచారి ఆవిష్కరించారు. ఆ పుస్తకాలను యువభారతి ప్రచురణల సంపాదకులు డా. బి.జయరాములు సమీక్షించారు. ఎల్.వి. గంగాధర శాస్త్రి మహాభారతము–భగవద్గీత అన్న అంశంపై ప్రసంగించారు. భగవద్గీత బోధించిన నాలుగు ప్రధాన అంశాలను వివరించారు. నేటి యువతకు భగవద్గీత పఠనం అత్యంత ఆవశ్యకమని, దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే అన్ని సమస్యలకు పరిష్కారం భగవద్గీతలోనే ఉన్నదని, ఎందరో ప్రముఖులకు మార్గనిర్దేశనం చేసింది భగవద్గీతే అని, ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుత వరం భగవద్గీత అన్నారు. భగవద్గీత జీవన గీతే కానీ, మరణ గీత కాదని అందరూ గ్రహించాలని సూచించారు.

క్రీడాకారులకు అభినందన



సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణ ఇంటర్ స్టేట్ ఫెన్సింగ్ (కత్తి యుద్ధం) ఛాంపియన్ పోటీలలో పతకాలు సాధించిన బాల బాలికలను ప్రభుత్వ క్రీడా శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అభినందించారు. శనివారం బి ఆర్ కే ఆర్ భవన్ లోని తన చాంబర్‌లో కలిసిన అండర్ 14 విభాగంలో వైష్ణవి (బంగారు పతకం), హర్షిత (సిల్వర్), అనన్య సారో (సిల్వర్), రిత్విక (సిల్వర్) గౌరవ్ సింగ్ (బ్రాంజ్), లక్ష్మీనారాయణ (సిల్వర్)లు వ్యక్తిగత పతకాలను సాధించడం పట్ల ఆయన ప్రశంసించారు. విజేతలు జనవరి 10 నుంచి 13 వరకు కేరళలో జరగనున్న జాతీయ స్థాయి కత్తియుద్ధం పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొననున్నారు.

నేడు ఎంజీబీఎస్‌లో నూతన సంవత్సర వేడుకలు

అఫ్జల్‌గంజ్: మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించనున్నారు. ఉ. 9.30 గంటలకు ఎంజీబీఎస్‌లో జరుగనున్న వేడుకల్లో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పాల్గొని ప్రయాణికులతో కలిసి వేడుకలు నిర్వహించనున్నట్లు రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు.

'పది' గట్టెక్కేదెలా?

- సిలబస్ పూర్తి కాని వైనం..
- ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షలకు ఆదేశాలు
- సర్కారు బడుల్లో ఎస్సీఈఆర్టీ ప్రణాళిక అమలయ్యేనా..



సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులను గటెక్కించడం విద్యాశాఖకు సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. మహానగరంలోని సర్కారు బడుల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత, మరోవైపు సిలబస్ పూర్తి కాక పోవడం వంటివి తలకు మించిన భారంగా మారాయి. తాజాగా సర్కారు బడుల్లో మంచి ఫలితాల సాధన కోసం నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షల అమలు ప్రశ్నార్థకంగా మారాయి. కరోనా నేపథ్యంలో విద్యార్థులో అభ్యసన సామర్థ్యాలు తగ్గడంతో పాటు సబ్జెక్టులపై కనీస పట్టులేకుండా పోయింది. వాస్తవంగా సబ్జెక్టు నిపుణుల కొరతతో ప్రధాన సబ్జె క్టుల్లో పాఠ్యాంశాల బోధన అంతంత మాత్రంగా తయారైంది. ఆయా పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులతోనే ప్రధానోపాధ్యాయులు బోధన కొనసాగిస్తున్నారు. కరోనా, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం పదో తరగతిలో కొత్త అడ్మిషన్లు బాగానే పెరిగాయి. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్యను విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని సాక్షాత్తు ప్రధానోపాధ్యాయులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే సర్కారు బడుల్లో వంద శాతం ఫలితాలు సాధించడానికి అధికారులు మాత్రం ఏటా మొక్కుబడిగా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నా అందుకు అనుగుణంగా టీచర్ల ఖాళీల భర్తీ ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం కావడంతో మరింత వెనుకబాటు తప్పడం లేదు.

సరికొత్త ప్రణాళిక

- సర్కారు బడుల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను అధిగమించకుండా పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాల కోసం రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) తొలిసారిగా
- సరికొత్త ప్రణాళిక రూపొందించింది. వాస్తవంగా పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తరగతులు, పరీక్షలపై ప్రణాళిక రూపొందించి అమలు చేసేవారు. అయితే సర్కారు బడుల్లో తగ్గుతున్న పదవ తరగతి ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక రూపొందించడం విశేషం.

40రోజులు ప్రత్యేక తరగతులు..

- పదవ తరగతి విద్యార్థులు సబ్జెక్టులపై మరింత పట్టు సాధించేందుకు 40 రోజుల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. జనవరి 3 నుంచి మార్చి 10వ వరకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. పాఠశాల ప్రారంభ సమయం కంటే ముందు ఉదయం 8.30నుంచి 9.30 గంటల వరకు ఒక సబ్జెక్టు, పాఠశాల సమయం అనంతరం
- సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు మరో సబ్జెక్టులో తరగతులు నిర్వహిస్తారు. రోజుకు రెండు సబ్జెక్టులు బోధిస్తారు. వాటిపైనే వారం వారం పరీక్షలు నిర్వహిస్తారు.

3 నుంచి వారాంతపు పరీక్షలు

- పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమయ్యేవిధంగా ప్రతి ఆదివారం, రెండో శనివారాల్లో వారాంతపు పరీక్షలు జరుగుతాయి. ప్రతి వారం ఒకే రోజు రెండు పరీక్షలు
- ఉదయం 9 నుంచి11 గంటల వరకు ఒక పరీక్ష, 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రెండో పరీక్ష నిర్వహించాల్సి ఉంది..

ప్రశాంత ఆత్మకు మనూభాయ్ ఎం.షా అవార్డు



అవార్డు అందుకుంటున్న డా. ప్రశాంత ఆత్మ

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. ప్రశాంత ఆత్మ ప్రతిష్టాత్మకమైన 'ప్రొఫెసర్ మనుభాయ్ ఎం.షా మెమోరియల్ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు ఇటీవల ఔరంగాబాద్‌లోని డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ మరట్వాడా యూనివర్సిటీలో డిసెంబర్ 22 నుంచి 24 వరకు జరిగిన 73వ ఆల్ ఇండియా కామర్స్ కాన్ఫరెన్స్(ఐసీఏ)లో ప్రశాంత ఆత్మకు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఆల్ ఇండియా కామర్స్ అసోసియేషన్ అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డును 2012 నుంచి ప్రొ. మనుభాయ్ ఎం.షా మెమోరియల్ కామర్స్ అండ్ బిజినెస్‌మెనేజ్‌మెంట్ అవార్డుగా పేరు మార్చారు. ప్రతి సంవత్సరం కామర్స్ అండ్ బిజినెస్ మెనేజ్‌మెంట్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డు అందజేస్తున్నారు, అవార్డు కింద రూ 2 లక్షల నగదు, సర్టిఫికెట్, ట్రోఫీను అందజేశారు. గతంలో ఐఐఎం నుంచి పలువురు అధ్యాపకులు ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకున్నారు. స్టేట్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకురాలికి ఈ అవార్డు దక్కడం గమనార్హం. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం చరిత్రలో మైలు రాయిగా నిలుస్తుందని డా. ప్రశాంత ఆత్మ పేర్కొన్నారు. సీనియర్ ప్రొఫెసర్‌గా 93 పరిశోధన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. 15 మంది పీహెచ్‌డీ పూర్తి చేశారు. తెలంగాణలోని దూర విద్యా కేంద్రం 30 పాఠ్యపుస్తకాలను రాశారు. 2022 జూన్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ డీన్‌గా పదవీ విరమణ చేశారు.

నిమ్స్‌లో దిద్దుబాటు చర్యలు..

- ఖజానాకు చేటు తెచ్చే వ్యాపార సంస్థలపై ఆగ్రహం
- పాలనాపరమైన అంశాలపై డైరెక్టర్ అజమాయిషీ



లక్డీకాపూల్ : నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) యాజమాన్యం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. పాలనాపరంగా నెలకొంటున్న అవకతవకలను చక్కదిద్దడంపై ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప దృష్టి సారించారు. గత ఏడేళ్లుగా ఆస్పత్రిలో కొరవడిన డైరెక్టర్ విజిట్‌ను అమలులోకి తీసుకువచ్చారు. దీంతో ఆస్పత్రిలో అటు రోగులు, ఇటు వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. నెల రోజుల్లో ఆయన పార్కింగ్ వ్యవస్థను క్రమబద్ధీకరించారు. ఆంధ్రాబ్యాంక్ ముందు ఏర్పాటు చేసిన టూ వీలర్ పార్కింగ్‌ను కూడా ఫోర్‌వీలర్ పార్కింగ్ ప్రాంతానికి తరలించారు. అదే విధంగా సంస్థకు నష్టం చేకూర్చే అంశాలను చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో అతి తక్కువ అద్దెతో, అసలు అద్దె లేకుండా నడుస్తున్న వ్యాపార సంస్థలను పరిశీలించారు. ఆస్పత్రి ఉన్నతాధికారుల అండదండలు, గత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిఫార్సులతోనే వ్యాపార కేంద్రాలను విస్తరించినట్లు ఆయన గుర్తించారు. నెలకు రూ. 45 వేల అద్దెకు జిరాక్స్ సెంటర్‌ను కేటాయించగా, అసలు అద్దె లేకుండా టీ స్టాల్, కిరాణా షాపులను నిర్వహించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ డైరీలో నీళ్లు, బిస్కెట్లు, కిరాణా వస్తువులు విక్రయిస్తుండటంపై నిర్వాహకుడు వెంకటేశ్వరావును నిలదీశారు. సోమవారంలోగా షాప్‌లో రోగులకు వేడి వేడి పాలను మాత్రమే సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రూ. లక్షలు అద్దె వచ్చే షాపులను కేవలం రూ. 7వేలకు కేటాయించింది వ్యాపార ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో మరుగుదొడ్ల నిర్వహణ నిమిత్తం నిర్వాహకుల నుంచి నెలకు రూ. 2లక్షలు వసూలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా డైరెక్టర్ చర్యలపై ఆస్పత్రిలో టెండర్ పద్ధతిపై కొనసాగుతున్న ఆయా క్యాంటీన్ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫుడ్ బిజినెస్‌కు ఫుల్ జోష్...

- ఫుల్ ఆర్డర్లకు న్యూ డిమాండ్.
- 15వేల కేజీల బిర్యానీలతో బావార్చీ రికార్డ్

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో పేరొందిన ఓ క్లబ్‌కు చెందిన సభ్యుడు కాల్ చేసి తనకు కొన్ని వంటకాలను ఇంటికి పంపాల్సిందిగా కోరితే... ఆర్డర్స్ ఎక్కువ కావడం వల్ల పంపలేమంటూ సమాధానం వచ్చింది. ఓ క్లబ్ తన సభ్యునికే ఈ రకమైన సమాధానం ఇవ్వాల్సి రావడం..నగరంలోని న్యూ డిమాండ్‌కు అద్దం పడుతుంది. సంవత్సరాంతంతో పాటు వారాంతపు రోజైన శనివారం పలు వ్యాపారాలు సరి కొత్త రద్దీని చవిచూశాయి. స్వీట్ షాప్స్, బేకరీల రద్దీ ఎప్పుడూ ఉండేదే అయినా, ఈసారి రెస్టారెంట్స్, హోటల్స్‌కు ఆర్డర్లు వెల్లువెత్తాయి. ఫుడ్ డెలివరీ యాప్స్ ఫుల్ జోష్‌గా నడిచాయి. పలు పేరొందిన రెస్టారెంట్స్, క్లౌడ్ కిచెన్స్ డ్రైవ్ ఇన్స్, టేక్ ఎవే పాయింట్స్...సాయంత్రం నుంచే కొత్త ఆర్డర్స్ తీసుకోలేమని చేతులెత్తేశాయి. ఇళ్లల్లో, గెస్ట్ హౌస్, ఫార్మ్ హౌస్‌లు, వంటి చోట్ల పార్టీలు చేసుకునేవారు పెరగడంతో ఫుడ్ డెలివరీకి డిమాండ్ బాగా పెరిగింది. గత ఏడాది నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అత్యధిక సంఖ్యలో బిర్యానీ ఆర్డర్స్ అందుకున్న స్విగ్గీ ఈ దఫా అంతకు రెట్టింపు వచ్చాయని అంటోంది. ఇక క్రాస్‌రోడ్స్‌లోని బావార్చీ రెస్టారెంట్ గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 15వేల కేజీల బిర్యానీలను సిద్ధం చేస్తే అవన్నీ హాంఫట్ అయిపోయాయని సమాచారం.

కమీషన్ ఏజెంట్ల సంఘంపై 'ఉచిత' ప్రేమ

- అద్దెకు తీసుకున్న స్థలం కేటాయించడంపై సంఘాల మండిపాటు
- ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక

సాక్షి, సిటీబ్యూరో: అసలే అద్దె స్థలం..తగినంత స్థలం లేకపోవడంతో వ్యాపారుల ఇబ్బందులు. వీటిని పట్టించుకోని మార్కెటింగ్ పెద్దలు మాత్రం ఉన్న స్థలంలో కొంత భాగాన్ని ఉదారంగా కమీషన్ ఏజెంట్ల కార్యాలయానికి కేటాయించారు. బాటసింగారంలో పండ్ల మార్కెట్ నిర్వహణకు ప్రభుత్వం.. అద్దెకు స్థలాన్ని తీసుకుంది. కోహెడలో శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేసే వరకు ఫ్రూట్ మార్కెట్‌ను ఇక్కడే నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు 17 ఎకరాలను లీజుకు తీసుకుంది. నిర్దేశిత ఒప్పందం ప్రకారం అద్దెలు కూడా చెల్లిస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా..అత్తెసరు స్థలంలో వ్యాపార లావాదేవీలు నిర్వహించేందుకు నానాయాతనలు పడుతున్న వ్యాపారులను పట్టించుకోని మార్కెటింగ్ శాఖ.. కమీషన్ ఏజెంట్లపై మాత్రం ఎనలేని ప్రేమను కనబరిచింది. తమ కార్యాలయాన్ని ఖాళీ చేసి కమీషన్ ఏజెంట్ల సంఘానికి అప్పగించింది. ఇది కాస్తా కమీషన్ ఏజెంట్ల సంఘాల మధ్య వివాదాన్ని రాజేసింది. ఈ వ్యవహారంపై మిగతా సంఘాలు భగ్గుమనడమేగాకుండా.. మార్కెటింగ్ శాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించాయి. అద్దెకు తీసుకున్న స్థలాన్ని అప్పనంగా కట్టబెట్టడాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాయి. ఈ స్థలం కేటాయింపు వెనుక ఉన్న మతలబు ఏమిటో అర్థం కావడం లేదని, విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇతర సంఘాలు డిమాండ్ చేశాయి.

ముగిసిన నిసర్గ వైభవం...

గన్‌ఫౌండ్రీ: ఇన్ఫోసిస్ ఫౌండేషన్(బెంగుళూరు), భారతీయ విద్యాభవన్ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులుగా కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో కొనసాగుతున్న నిసర్గ వైభవ్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా బీవీబీ బెంగుళూరు కేంద్రం చైర్మన్ కెజి రాఘవన్ మాట్లాడుతూ.. భారత దేశ సంస్కృతి పునరుజ్జీవనం, విలువైన విద్య కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతిని కాపాడుకోవాలని యువతకు సూచించారు. అనంతరం భవన్ వ్యవస్థాపకులు డాక్టర్ కెఎం మున్షీజీ 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కళాకృష్ణ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సప్త సర్వాలు-ఆంధ్ర నాట్యం నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీవీబీ బీహెచ్ఈఎల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ ఉమా చేబోలు, బీవీబీ బెంగుళూరు జాయింట్ డైరెక్టర్ నాగలక్ష్మీ, నగర కేంద్ర వైస్ చైర్మన్ ఎస్. గోపాలకృష్ణన్, సి.రమాదేవి పాల్గొన్నారు.



సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 1-1-2023

2023 - ఆకాంక్షలు



ప్రతి కుటుంబం వర్ధిల్లు గాక!

కాలం చల్లటి నీడనిచ్చే చెట్టు కావాలి. వడగాడ్పు నుంచి, ఊపి కొట్టే వాన నుంచి, గడ్డ కట్టే చలి నుంచి అది మనుషులను కాయాలి. పంటలు సమృద్ధిగా పండాలి. తియ్యటి మామిడిపండ్లు బండ్ల కొద్దీ మండీలకు చేరాలి. పూలు సలీసుగా దొరకాలి. కొలనుల్లో చేపల వీపులను తామరతూడులు తడమాలి. నదులు ఒండ్రుమట్టిని ఒడ్డుకు తోస్తూ ప్రవహించాలి. సముద్రాలు శాంత వచనాలు పలకాలి. మహమ్మారులు తోకలు ముడవాలి. ఒకటీ అరా మాత్రలతో తగ్గిపోయే రోగాలే చలామణిలో ఉండాలి. నాలుగు గోడలు లేపినవాడు పైకప్పు వేసుకోగలగాలి. గూడే లేని వాడు ఇంత జాగా సంపాదించుకోవాలి. ఉద్యోగాలు ఇబ్బడి ముబ్బడిగా చేతికందాలి. కాయకష్టం చేసేవాడు బువ్వకు లోటెరగక ఉండాలి. పాలకులు పెద్ద మనసు చేసుకోవాలి. కట్నాలు, లాంఛనాల జంజాటాలు లేక అప్పుల బెంగ ఎరగని పెళ్ళిళ్లు జరగాలి. ఆడపిల్లలు సగౌరవంగా, సురక్షితంగా ఉండాలి. స్త్రీల గెలుపు గాథలు వినిపించాలి. యువతీ యువకుల సబబైన ఇష్టాలు చెల్లుబాటు కావాలి. రహదారులు క్షేమమార్గాలుగా విలసిల్లాలి. సమాజం శాంతితో నిండాలి. అశాంతి కొరకు ప్రయత్నించే ప్రతి చర్యా చతికిలపడాలి. హేతువుకు చోటు దక్కాలి.

ప్రతి ఇల్లు పాలు తేనెల సమృద్ధితో నిండాలి. తాతయ్య, నానమ్మలు కులాసాగా ఉండాలి. అమ్మ చెప్పినట్టు అందరూ వినాలి. నాన్న జేబు ఎప్పుడూ నిండుగా ఉండాలి. పిల్లలు సదా పకపక కలాడాలి. చదువులెన్నో బుద్ధిగా చదవాలి. బంధువులందరూ బలగంగా ఉండాలి. స్నేహితులందరూ శక్తిగా మారాలి. కొత్త సంవత్సరం అందరికీ శుభాలు తేవాలి. ప్రతి కుటుంబం వర్ధిల్లాలి.

మంచిని తలుద్దాం. విశ్వం వింటుంది.
గట్టిగా అనుకుందాం. తప్పక నెరవేరుతుంది.
హ్యాపీ న్యూ ఇయర్.







* ఎంపిక

న్యూఇయర్ గిఫ్ట్

న్యూ ఇయర్ సందర్భంగా ఆత్మీయులకు కానుకలు ఇచ్చి ఆనందాన్ని పంచుకోవాలనుకుంటారు. అందుకు ఖరీదైన కానుకలనే ఎంచుకోనక్కర్లేదు. మీరిచ్చే బహుమతి ఆశ్చర్యాన్ని కలిగించనక్కర్లేదు. సానుకూలమైన ఆలోచనలు కలిగించేవిగా ఉంటే చాలు. కొన్ని నెలల తర్వాత చెత్త బుట్టలో పడేసే వాటిని ఇచ్చే బదులు తక్కువ ఖర్చుతో పర్యావరణ స్నేహపూర్వక కానుకలను ఇస్తే అన్ని చోట్లా ఆనందం రెట్టింపు అవుతుంది.

పెయింట్ వేసిన కుండీలు

ఇండోర్ లేదా అవుట్ డోర్‌లలో అందమైన పెయింట్ చేసిన మొక్కల కుండీలను కూడా అలంకరణకు వాడుతుంటారు. స్వయంగా పెయింట్ చేసిన కుండీలను కూడా కానుకకు ఎంపిక చేసుకోవచ్చు.



పచ్చని కానుక

మొక్కలను ప్రేమించనివారుండరు. అవి ఇండోర్ లేదా అవుట్ డోర్ కావచ్చు. గృహాలంకరణలోనూ మొక్కలకు కొంత ప్లేస్‌ను కేటాయిస్తుంటారు. ఇలాంటి అభిరుచి గలవారికి చిన్న చిన్న మొక్కలు ఉన్న కుండీలను కానుకగా ఇవ్వచ్చు. విత్తన ప్యాకెట్లను ఎంపిక చేసి ఇవ్వచ్చు. స్థానికంగా ఉన్న నర్సరీలో మొక్కల కొనుగోలుకు కొంత మొత్తం చెల్లించి, ఆ రసీదును కానుకగా ఇవ్వచ్చు. ఆ రసీదుతో వారే తమకు కావల్సిన మొక్కలను ఎంచుకుంటారు.



క్లే బాటిల్.. ఉడెన్ స్పూన్

పర్యావరణ హితమైన వాటిలో నిత్యం ఉపయోగపడేవి ఎన్నో అందుబాటులోకి వచ్చాయి. వాటిలో స్టోరేజీ బాస్కెట్, క్లే బాటిల్స్, ఉడెన్ స్పూన్స్, టెర్రకోట షోకేస్ లేదా కిచెన్ ఐటమ్స్, జూట్ బ్యాగ్స్.. ఇతర యాక్సెసరీస్ ఎంపిక చేసుకోవచ్చు.





రీ స్లైకింగ్..

ఫాస్ట్ ఫ్యాషన్‌లో కొట్టుకుపోతున్న ఈ రోజుల్లో మనవైన సంప్రదాయ హస్తకళలతో రూపుదిద్దుకున్న అలంకార వస్తువులను కానుకగా ఇవ్వచ్చు. వాటిలో ఫ్యాబ్రిక్, థ్రెడ్, ఉడెన్, టెర్రకోట జ్యూవెలరీ, ఎంబ్రాయిడరీ చేసిన స్కార్ఫ్స్.. వంటివి ఎంచుకోవచ్చు. **ఇలాంటి ప్రత్యేకమైన కానుకలు సందర్భానికి తగిన విధంగా ఇస్తే ఆత్మీయులను మరింత చేరువ చేస్తాయి.**

బ్యూటిప్స్

బాదం గింజల్లో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మానికి పోషణను అందిస్తుంది. అలాగే నిర్జీవంగా మారిన చర్మకణాలకు జీవం పోస్తుంది. పాలు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తాయి.

ఐదు నుంచి ఆరు బాదం గింజలను తీసుకొని వాటిని నానబెట్టాలి. బాగా నానిన తర్వాత వాటి తొక్క తీసి గింజలను పేస్ట్‌లా తయారు చేయాలి. ఆపై కొద్దిగా పాలు కలిపి ముఖానికి, మెడకు రాసి పావుగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది.

ఈ ఫేస్ ప్యాక్ చర్మానికి ఇన్‌స్టంట్ బ్రైట్ నెస్ అందించడం మాత్రమే కాకుండా చర్మాన్ని అందంగా, మృదువుగానూ మారుస్తుంది. కాబట్టి దీనిని రెగ్యులర్ ఫేస్ ప్యాక్స్ మాదిరిగానూ ఉపయోగించవచ్చు.



ముగ్గు ముచ్చట



21 చుక్కలు : 21 వరసలు



మద్దల పద్మావతి
పెండోటవారి వీధి, తెనాలి



సరస్వతి
తాండూరు

18 చుక్కలు : 18 వరసలు



ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్,
నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com
* అడ్రస్‌లో మీ ఊరి పేరుతోపాటు మీ కాలనీ పేరు కూడా రాయండి.

సంవత్సర ఫలాలు



1, 10, 19, 28 తేదీలలో జన్మించినవారికి 2023 సంవత్సరంలో సూర్య, చంద్ర, కేతు గురు గ్రహాల ప్రభావం ఉంటుంది. గురు ప్రభావం వలన ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. పరిశోధన, మైనింగ్ రాజకీయ రంగాలలో ఉన్న వారికి నూతన అవకాశాలు. బాధ్యతలు పెరుగుతాయి. దీనితోపాటు ఆర్థికవృద్ధి, అదృష్టం కలిసి వస్తాయి. కొత్త పథకాలు, వ్యాపారాల ద్వారా లాభాలు గడిస్తారు. విదేశాలలో విద్య, ఉద్యోగం కోసం ప్రయత్నించే వారికి ఇది మంచి సమయం. సంఘంలో గౌరవం పెరుగుతుంది. అవివాహితులకు వివాహ యోగం. వైవాహిక జీవితంలో ఉన్నవారికి స్పర్థలు, అపోహలు తొలగి మంచి వైవాహిక జీవితం గడుపుతారు. భార్య/భర్త ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. నైతికత, విలువలు పాటించాలి. లేకపోతే సన్నిహితులు మిత్రులు దూరం అయ్యే అవకాశం ఉంది. అహంభావం విడిచిపెట్టి గొప్పవారి సాయం తీసుకుంటే లాభదాయకంగా ఉంటుంది. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరంలో సామాజికంగా పేరు ప్రఖ్యాతులు వస్తాయి. కోర్టు కేసుల్లో అనుకూలమైన తీర్పులు వస్తాయి.

ఆరోగ్యం మెరుగుపడుతుంది. మంచి ఆలోచనలు కలిగి మీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి, విద్యలో పూర్తి చేయని కోర్స్‌లు ఉంటే అవి పూర్తి చేస్తారు. డిగ్రీ చేతికి వస్తుంది.

పరిశోధనా రంగం వైద్య రంగం జ్యోతిషం తాంత్రిక విద్యలు మొదలైన రంగాలలో ఉన్నవారికి 2023 సంవత్సరం చాలా మంచి సంవత్సరం. అధిక ఒత్తిడి తీసుకోకుండా శాంతంగా ఉంటూ అహంభావాన్ని విడిచి పెట్టి ప్రయత్నిస్తే ఈ సంవత్సరం మీ జీవితంలో నూతన అధ్యాయానికి నాంది అని చెప్పవచ్చు. దుర్గా సప్తసతి పారాయణ వలన మంచి ఫలితాలు పొందుతారు.

2, 11, 20, 29 తేదీలలో పుట్టినవారికి న్యూమరాలజీ ప్రకారం 2,7 చంద్రునికి సంబంధించిన అంకెలు. ఈ సంవత్సరంలో వీరికి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అవివాహితులకు వివాహయోగం. సృజనాత్మకత పెరుగుతుంది. రచయితలకు,నటులకు, కళాకారులకు ఇది మంచి సమయం. నటులకు, కళాకారుకి మంచి అవకాశాలు దొరికి, చిత్ర రంగంలో మంచి పేరు వచ్చే అవకాశం ఉంది. విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు ఉన్నాయి. ఈ సంవత్సరంలో సమాచార రంగం బాగుంటుంది. ఈ సంవత్సరం 23 సంఖ్య (2+3) కాబట్టి 5 బుధుడి సంఖ్య. దీనివలన స్టాక్ మార్కెట్‌లో అభివృద్ధి ఉంటుంది. సంవత్సర సంఖ్యలోని 3 గురుడుకి సంబంధించి సంఖ్య కావటం వలన పుట్టిన తేదీ (2,11,20,29) చంద్రుడికి సంబంధించినది కావటం వలన చంద్ర గురువుల కలయిక వలన రాజయోగం కలుగుతుంది. స్నేహితులు, బంధువులతో సత్సంబంధాలు ఏర్పడతాయి. పాత మిత్రులను కలుస్తారు. కార్యాలయంలో గుర్తింపు వస్తుంది. గమ్యాలను చేరుకోగలుగుతారు. చాలా కాలంగా విదేశాలలో ఉన్నవారు స్వదేశం వస్తారు. అప్పు కోసం ప్రయత్నించేవారికి అప్పు దొరుకుతుంది. ఆకర్షణ శక్తి పెరిగి స్నేహితులు ఎక్కువ అవుతారు. గృహోపకరణ, విలాస వస్తువులు కొంటారు. నగదు కోసం ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందువలన జాగ్రత్తగా ఖర్చు చెయ్యాలి. హీలింగ్ చేసేవారికి, వక్తలకు ఇది మంచి సమయం. విష్ణు సహస్ర నామం పారాయణం, శ్రవణం చేయటం, రుద్రాభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణ వలన మంచి ఫలితాలు వస్తాయి. మీ ఆదాయంలో 2 నుంచి 10 శాతం వికలాంగులకు దానం చేయటం వలన మీ వృత్తిలో ఆదాయ వృద్ధి కలుగుతుంది.

2023. ఈ సంవత్సరం అంకెలు మొత్తం కూడితే 2+0+2+3=7, వస్తుంది. 7 అంకె కేతుగ్రహానికి సంకేతం. దీని ప్రభావం వలన వైద్యం, ఆరోగ్యం, ఆధ్యాత్మికత, పురాతన గ్రంథాలు, మరుగున పడిన తాంత్రిక విద్యలు, ఆయుర్వేదం, జ్యోతిషం వంటి విద్యలలో సృజనాత్మక మార్పులు, అభివృద్ధి జరుగుతాయి. వైద్య విద్య, వైద్య పరిశోధనలపై ప్రజలకు, ప్రభుత్వానికి ఎక్కువ ఆసక్తి కలుగుతుంది. ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ రంగంపై విద్యార్థులలో ఆసక్తి ఎక్కువ అవుతుంది. స్టాక్ మార్కెట్‌పై కూడా ఆసక్తి పెరుగుతుంది. స్టాక్ మార్కెట్ ఫిబ్రవరి వరకు అస్తవ్యస్తంగా ఉంటుంది. ఫిబ్రవరి 2023 తరువాత లాభదాయకంగా ఉంటుంది.

ఈ 2023 సంవత్సరం మొత్తం అంకెలు కలపగా 7 వస్తుంది. కాబట్టి ఈ సంవత్సరం మొత్తం కేతు ప్రభావం కూడా ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా జ్యోతిషపరంగా చూసినా 2023 సంవత్సరం ఆదివారం, అశ్విని నక్షత్రం (01-01-2023)తో ప్రారంభం అయ్యి, ఆదివారం, మఖ నక్షత్రం (31-12-2023)తో ముగుస్తుంది. ఈ విధంగా ఈ సంవత్సరం కేతు నక్షత్రం (అశ్విని)తో మొదయ్యి, కేతు నక్షత్రం (మఖ)తో ముగుస్తుంది. అందువలన కేతు గ్రహ ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

ఈ 2023 శోభకృత్ నామ సంవత్సరంలో ఆధ్యాత్మికత పెరుగుతుంది. కష్టాల నుండి విముక్తి కలిగి ఆత్మజ్ఞానం, తాత్విక జ్ఞానం, ఆత్మాభిమానం కలిగి మంచి పాజిటివ్ ఆలోచనలు కలిగి ప్రజలు అభివృద్ధి పథం వైపు అడుగులు వేస్తారు.

3, 12, 21, 30 తేదీలలో జన్మించినవారికి గురు గ్రహ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వీరు నిరంతరం శక్తి సంపన్నులుగా, ఆశావాదులుగా ఉండి తమ ప్రతిభ ద్వారా ఇతరుల కంటే ఎక్కువగా రాణిస్తారు. వీరిపై బుధ, గురు, కేతు ప్రభావం ఉంటుంది. ఈ సంవత్సరంలో ఏ వయసు వారైనా కొత్త పరిజ్ఞానాన్ని పొందుతారు. వృత్తివిద్యలు, నూతన సాంకేతిక విద్యలు నేర్చుకుంటారు. విద్యార్థులకు మంచి సమయం. విదేశీ విద్య కోరిక నెరవేరుతుంది. వీరికి ఈ సంవత్సరం నూతన ఉత్సాహంతో నిర్మాణాత్మకంగా ఉంటుంది. మధ్యలో చదువు ఆపినవారు కొత్త కోర్సులు చేయాలనే కోరిక కలిగి ముందుకు వెళతారు. ఈ సంవత్సరంలో గౌరవ పట్టాలు పొందుతారు. వ్యవసాయదారులకు ఆదాయం పెరుగుతుంది. వేరుసెనగలు, కందులు, పసుపు పండించేవారికి లాభదాయకం. కొత్తకొత్త వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తారు. సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. సంతానం ఉన్నవారి పిల్లలు ఉద్యోగం వచ్చి సెటిల్ అవుతారు. భార్యాభర్తల మధ్య అన్యోన్యత పెరుగుతుంది. షేర్‌మార్కెట్‌లో లాభాలు వస్తాయి. తండ్రికి మంచి సమయం. విదేశీ పర్యటన, పుణ్యక్షేత్రాల దర్శనం జరుగుతాయి. ఈ సంవత్సరంలో తీసుకొనే నిర్ణయాల వలన వచ్చే సంవత్సరంలో లాభాలు వస్తాయి. నైతికంగా ఉండాల్సిన అవసరం ఉంది. మే నుండి పిల్లల విషయంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

దక్షిణామూర్తిని కొలవటం వలన మంచి ఫలితాలు వస్తాయి. ఆదాయంలో 2 నుంచి 10 శాతం పేద విద్యార్థులకు గురువులకు, ఇంటి పురోహితులకు దానం చేయటం వలన మంచి ఫలితాలు వస్తాయి.

4, 13, 22, 31 తేదీలలో జన్మించినవారిపై రాహు గ్రహ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. రాహు గ్రహం మీద చాలా మందికి వ్యతిరేకత, అపోహలు ఉంటాయి. కానీ రాహు సంఖ్య 4 చాలా మంచి సంఖ్య. వీరు నిర్మాణాత్మక వైఖరి, వాస్తవిక పంథా, స్థిరత్వం, నైపుణ్యం, ప్రశాంతత శాస్త్రీయమైన బాధ్యతాయుతమైన ఆలోచన, కష్టించే గుణం నిజాయితీ, విశ్వాస పాత్రత, పట్టుదల కలిగి ఉంటారు.

బుధ రాహుల కలయిక వీరిని గొప్ప నిపుణులుగా చేస్తుంది. రాహు అంటే కొత్త సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండటం. ఏ వయసులోవారైనా కొత్త టెక్నాలజీ నేర్చుకోవటం, ఆ రంగంలో ఉన్నవారు నూతన ఆవిష్కరణలు చేయటం, దాని వలన పేరు ప్రఖ్యాతులు, సంపద పొందటం జరుగుతుంది. కోర్టు కేసులలో విజయం లభిస్తుంది. వివాహం కానివారికి వివాహం జరుగుతుంది. వివాదాలలో ఉన్న వీరి స్థలం వీరికి లభిస్తుంది. కొత్త ఇల్లు కట్టుకుంటారు. పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై మంచి ఉద్యోగాలు సంపాదిస్తారు. రెండో పెళ్ళి కోసం ఎదురు చూసేవారికి ద్వితీయ వివాహం జరుగుతుంది. సంవత్సర సంఖ్యలో 3, జన్మ తేదీ రాహు సంఖ్య అవ్వటం వలన గురు ఛండాల యోగం పడుతుంది. కాబట్టి వీరు ఏ నిర్ణయమైనా తీసుకొనే ముందు ఆలోచించి విజ్ఞుల సలహాలు తీసుకొని చేస్తే మంచిది. గురు ఛండాల యోగం ఉన్నందున ప్రేమ వ్యవహారాలు, రిలేషన్ షిప్‌లో ఉండటం మంచిది కాదు. రాజకీయ నాయకులకు పదవులు లభిస్తాయి. ఎంతటి క్లిష్టమైన ఎన్నికలోనైనా గెలుస్తారు.

సర్పదోష నివారణ పూజ, దక్షిణామూర్తి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ చేయటం వలన మంచి జరుగుతుంది. పేదలకు, అనాథలకు, వికలాంగులకు అన్నదానం చేయడం మంచి ఫలితాన్ని ఇస్తుంది.

5, 14, 23 తేదీలలో జన్మించినవారు బుధ గ్రహ ప్రభావం వల్ల వీరు బహుముఖ ప్రజ్ఞాశాలురుగా ఉంటారు. క్రియాశీలత, సేచ్ఛా ప్రియత్వం, వినోదం, ఉల్లాసం, మంచి, ఆలోచనలు, తెలివి తేటలు, కార్య దక్షత కలిగి ఉంటారు. 2023 సంవత్సరం లో వీరిపై కేతుప్రభావం ఉంటుంది. సంవత్సరం 23(5) కాబట్టి బుధ ప్రభావం ఉంటుంది. వీరి జన్మతేదీ, సంవత్సర సంఖ్య రెండూ 5 కావడం వల్ల బుధ ప్రభావతో వీరి తెలివి తేటలకు, కార్య నిర్వహణకు గుర్తింపు వస్తుంది. పబ్లిక్ రిలేషన్స్, సేల్స్, పర్యాటక రంగం టీవీ, సినిమా పత్రికా రంగాలలో ఉన్నవారైతే మంచి గుర్తింపు వస్తుంది. వ్యవసాయదారులకు కూరగాయలు చెరుకు, పెసలు, మినుములు పండించేవారికి లాభదాయకంగా ఉంటుంది. వీరు కొత్త భూములు, పొలాలు కొనే అవకాశం ఉంది. పెట్టుబడులకు ఇది మంచి సమయం. వ్యాపారస్తులకు లాభాలు వస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వ్యాపార లావాదేవీలలో డాక్యుమెంట్లపై సంతకం చేసేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. విద్యార్థులకు ఇది మంచి సంవత్సరం. పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగులు వేరే మంచి ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. నోటిని అదుపులో ఉంచుకోకపోతే అవమానాలు జరుగుతాయి. ఆరోగ్యానికి సంబంధించి పంటి, కంటి పరీక్షలు చేయించుకోవాలి.

గణపతి ఆరాధన, రుద్రాభిషేకం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ఆదాయంలో రెండు నుంచి 10 శాతం దానం చేయటం మంచిది.

6, 15, 24 తేదీలలో జన్మించినవారు శుక్ర గ్రహ ప్రభావం వల్ల వీరికి కళాభిరుచి, సృజనాత్మకత, మానవ సేవ, విశ్వాస పాత్రత వంటి లక్షణాలు ఉంటాయి. త్యాగబుద్ధి, సేవాభావం కలిగి ఉంటారు. శుక్ర, బుధ సంబంధం వలన ఈ సంవత్సరం వైద్యం, జ్యోతిషం, తాంత్రిక సంబంధిత వృత్తుల వారికి చాలా మంచి కాలం. వైద్యులు నూతన వైద్యశాలలు ప్రారంభించే అవకాశం ఉంది. ఏ రంగంలో ఉన్నవారైనా ఆయా రంగాలలో పరిశోధనాత్మక వ్యాసాలు రాస్తారు. అవివాహితులకు వివాహ యోగం. ఈ సంవత్సరంలో వీరు ఎంతో ఆత్మతృప్తిని పొందుతారు. సంవత్సరమంతా చాలా రిలాక్స్‌డ్‌గా ఉంటారు. వివాహాది శుభకార్యాలు జరుగుతాయి. విదేశాలలో ఉన్నవారు స్వదేశం వచ్చి ఆనందంగా గడుపుతారు. విలాస వస్తువులు కొంటారు. ఊహించని ఆస్తి ప్రాప్తిస్తుంది. నటులు, సంగీతకారులకు, మీడియావారికి, నగల వ్యాపారులకు అనుకూలం. భాగస్వాములతో జాగ్రత్తగా ఉండాలి. రిలేషన్‌షిప్స్‌లో ఉండటం మంచిది కాదు. ప్రేమ వ్యవహారాలలో కూడా జాగ్రత్తగా ఉండాలి.

వీధి కుక్కలకు ఆహారం పెట్టడం, బీదవారికి దుప్పట్లు దానం చేయటం మంచిది. భృగు పాశుపత హోమం లేదా సుదర్శన హోమం చేయించుకోవటం మంచిది.

7, 16, 25 తేదీలలో జన్మించినవారిపై కేతు గ్రహ ప్రభావం ఉంటుంది. వీరికి తాత్విక చింతన, మానవాతీత శక్తులు ఉంటాయి. ఆధ్యాత్మికత మీద దృష్టి ఎక్కువగా ఉంటుంది. ఈ సంవత్సర సంఖ్య కూడా 2023(7) కేతు సంఖ్య. ఎవరికైనా జన్మ తేదీ, సంవత్సర సంఖ్య ఒక్కటిగా ఉన్నప్పుడు , వారిపై ఆ గ్రహ ప్రభావం సంపూర్ణంగా ఉంటుంది. వారు వారి రంగాలలో చక్కగా రాణిస్తారు. మంచి గుర్తింపు వస్తుంది. ఈ తేదీలలో పుట్టినవారు నర్సులు, వైద్యులు, డ్రగ్గిస్టులు, పురోహితులు, జ్యోతిషులుగా ఉంటారు. ఈ రంగాలలో ఉన్నవారికి ఈ సంవత్సరం అత్యంత లాభదాయకం అని చెప్పవచ్చు. విద్య, ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్ళాలనుకొనేవారి కోరిక నెరవేరుతుంది. పుణ్యక్షేత్ర దర్శనం జరుగుతుంది. వీరికి యోగా, ధ్యానం వంటి విషయాలపై మక్కువ ఎక్కువ అవుతుంది. ఈ సంవత్సరం వీరు వ్యాపారంలో రిస్క్ తీసుకోవటం మంచిది కాదు. ప్రేమ వ్యవహారాలలో తల దూర్చకుండా ఉంటే మంచిది. కోర్టులకి, పోలీస్ స్టేషన్స్‌కి వెళ్ళకుండా, సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవటం మంచిది. ఈ సంవత్సరం షేర్ మార్కెట్, స్పెక్యులేషన్‌కు దూరంగా ఉంటే మంచిది. వీరిలో అసాధారణ స్ఫురణ అధికంగా ఉండి ఆధ్యాత్మిక క్రమశిక్షణ పాటిస్తారు. వీరు వీరి రంగాలలో ప్రత్యేకమైన నైపుణ్యం సంపాదించి అందులో ప్రావీణ్యత సాధిస్తారు.

ఆంజనేయస్వామి ఆరాధన, గణపతి ఆరాధన వలన మెరుగైన ఫలితాలు పొందుతారు. దాన ధర్మాల వల్ల ఉపశమనం లభిస్తుంది.

8, 17, 26 తేదీలలో జన్మించినవారిపై శని ప్రభావం ఉంటుంది. ఇతరులకు సహాయ పడటం, అన్యాయాన్ని ఎదిరించడం వీరి లక్షణాలు. వీరిపై ఈ సంవత్సరం కేతు, బుధ, గురు గ్రహాల ప్రభావం ఉంటుంది. శని బుధ గ్రహాలు మిత్ర గ్రహాలు. అదే విధంగా శని, గురు గ్రహాలు కూడా మిత్ర గ్రహాలు. అందువలన వీరికి ఈ సంవత్సరం భౌతిక సంపదలు, అభీష్టసిద్ధి, విజయం ప్రాప్తిస్తాయి. నూతన ఉత్సాహం, శక్తి, మంచి గుర్తింపు, సంపద, కీర్తి లభిస్తాయి. ఇన్సూరెన్స్ నుంచి ధనం రావటం, ఇన్సూరెన్స్ రంగంలో ఉన్నవారికి మంచి ఆదాయం రావటం జరుగుతుంది. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆస్తులు కొంటారు. కోర్టు వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి. గొప్పవారి పరిచయాలు కలుగుతాయి. ఏ రంగంలో ఉన్నవారికైనా ఈ సంవత్సరంలో మంచి ఫలితాలు ఉంటాయి. రాజకీయ నాయకులు చాలా క్లిష్టమైన ఎన్నికలలో కూడా విజయం సాధిస్తారు.

ఈ సంవత్సరంలో వీరిపై శని, కేతు, గురు, బుధ గ్రహాల ప్రభావం ఉండటం వలన వీరు రుద్రాభిషేకం, గణపతి, ఆంజనేయ, దక్షిణామూర్తి ఆరాధన వల్ల సత్ఫలితాలను పొందవచ్చు.

9, 18, 27 తేదీలలో జన్మించినవారిపై కుజ గ్రహ ప్రభావం ఉంటుంది. 2023 సంవత్సర సంఖ్య 7, కేతు సంఖ్య. జ్యోతిష శాస్త్ర ప్రకారం కేతువు, కుజుడు రెండూ ఒకే విధమైన ఫలితాలను ఇస్తాయి. అందువలన ఈ సంవత్సరం వీరికి మంచి సంవత్సరం అని చెప్పవచ్చు. ఈ సంవత్సర సంఖ్యలో ఉన్న 2,0,3 సంఖ్యలు చంద్ర, కేతు,బుధ, గురు గ్రహ ప్రభావాలను కలుగజేస్తాయి. కుజ గురు గ్రహ ప్రభావం వలన గురు మంగళ యోగం కలుగుతుంది. దీని వల్ల రియల్ ఎస్టేట్, మైనింగ్, మిలటరీ, పోలీస్ రంగాలలో ఉన్నవారికి మంచి సంవత్సరం. నిర్మాణం మధ్యలో ఆగిపోయినవి మరల మొదలయ్యి, పూర్తి అయ్యే అవకాశం ఉంది. ఈ సంవత్సరం పెండింగ్ పనులు అన్నీ పూర్తి అయ్యే అవకాశం ఉంది. కొత్త పనులు మొదలు పెట్టడానికి ఇది మంచి సమయం కాదు.

పైకి ధైర్యంగా కనిపించినా, లోలోపల పిరికిగా ఉంటారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి. రిలేషన్‌షిప్స్‌లో ఉన్నవారికి అంత బాగోదు. మనీ మేనేజ్‌మెంట్‌లో జాగ్రత్త అవసరం. అనవసర వాద వివాదాలకు దూరంగా ఉండాలి. హనుమాన్, సుబ్రహ్మణ్య ఆరాధన చేయాలి. అంగారక పాశుపత హోమం చేయించుకుంటే మంచిది. రక్తదానం చేస్తే మంచిది.

గ్రహగతులు, వాటి ప్రభావాన్ని పరిశీలించి చూస్తే, ఈ సంవత్సరంలో అందరూ తగు ప్రయత్నంతో అభివృద్ధి పథంలో పయనిస్తారు. శుభకృత్ నామ సంవత్సరం తరువాత 2023లో వచ్చే శోభకృత్ నామ సంవత్సరం, సార్థక నామధేయంతో అందరికీ కొత్త శోభను తెచ్చి పెడుతుంది.



- మహమ్మద్ దావూద్
ఆస్ట్రో-న్యూమరో-గ్రాఫాలజిస్ట్
హైదరాబాద్.



రామ్‌కుమార్ శుభారంభం

టాటా ఓపెన్ మహారాష్ట్ర ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో భారత ప్లేయర్లు యూకీ బాంబ్రి, రామ్‌కుమార్ రామనాథన్‌లు మెయిన్ 'డ్రా'కు అర్హత పొందడానికి విజయం దూరంలో నిలిచారు. పుణేలో శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో యూకీ 6-2, 6-2తో డీగో హిడాల్గో (ఈక్వెడార్)పై గెలుపొందగా... రామ్‌కుమార్ 2-6, 7-5, 6-2తో ప్రపంచ 175వ ర్యాంకర్ ఒటో విర్టానెన్ (ఫిన్‌లాండ్)పై సంచలన విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకున్నారు.

రాఫెల్ నాదల్‌కు చుక్కెదురు

స్పెయిన్ టెన్నిస్ స్టార్ రాఫెల్ నాదల్ 2022 సంవత్సరాన్ని ఓటమితో ముగించాడు. సిడ్నీలో జరుగుతున్న యునైటెడ్ కప్ మిక్స్‌డ్ టీమ్ టోర్నీలో భాగంగా శనివారం బ్రిటన్‌తో జరిగిన మ్యాచ్‌లో స్పెయిన్ 0-2తో ఓడిపోయింది. పురుషుల సింగిల్స్‌లో రెండో ర్యాంకర్ నాదల్ 6-3, 3-6, 4-6తో 14వ ర్యాంకర్ కామెరాన్ నోరీ చేతిలో ఓడిపోయాడు. గతంలో నోరీతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో నాదల్ ఈ బ్రిటన్ ప్లేయర్ చేతిలో తొలిసారి ఓడిపోవడం గమనార్హం.



ప్రమాదంతో పంత్ కెరీర్‌కు దెబ్బ!



డెహ్రాడూన్: భారత స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ ఇప్పట్లో మళ్లీ బ్యాట్ పట్టి మైదానంలో బరిలోకి దిగే అవకాశాలు కనిపించడంలేదు. శుక్రవారం ఉదయం ఢిల్లీ-డెహ్రాడూన్ హైవేపై పంత్ కారు ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రిలో పంత్ చికిత్స తీసుకుంటున్నాడు. కారు ప్రమాదంలో 25 ఏళ్ల పంత్ కుడి కాలి లిగ్మెంట్ స్థానభ్రంశం అయింది. పంత్ నుదురు భాగంలో, కుడి చేతి మణికట్టు వద్ద, వీపు భాగంలో, చీలమండకూ గాయాలయ్యాయి. రిషికేశ్‌లోని ఎయిమ్స్‌లో క్రీడా గాయాల విభాగానికి చెందిన డాక్టర్ కమర్ ఆజమ్ మాట్లాడుతూ పంత్ గాయాల నుంచి పూర్తిస్థాయిలో కోలుకోవడానికి కనీసం మూడు నుంచి ఆరు నెలల సమయం పడుతుందని వివరించారు. కుడి కాలి లిగ్మెంట్ గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే పంత్ కోలుకోవడానికి మరింత సమయం పట్టే అవకాశముందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే నాలుగు టెస్టుల సిరీస్‌కు పంత్ దూరం కానున్నాడు. ఆ తర్వాత ఏప్రిల్-మే నెలలో జరిగే ఐపీఎల్ టి20 టోర్నీలో కూడా పంత్ ఆడేది అనుమానమే. ఐపీఎల్ టోర్నీలో పంత్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇప్పటి వరకు పంత్ 33 టెస్టులు ఆడి ఐదు సెంచరీలు, 11 అర్ధ సెంచరీల సహాయంతో 2,271 పరుగులు చేశాడు. అంతేకాకుండా 30 వన్డేల్లో, 66 టి20ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

సౌదీ అరేబియా క్లబ్‌తో రొనాల్డో ఒప్పందం

- 2025 వరకు అల్ నాసర్ క్లబ్ తరఫున బరిలోకి
- ఏడాదికి రూ. 1,755 కోట్లు ఆర్జించనున్న పోర్చుగల్ స్టార్



మాడ్రిడ్: తన 20 ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో యూరోప్‌లోని విఖ్యాత క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించిన పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తొలిసారి ఆసియాకు చెందిన ఫుట్‌బాల్ క్లబ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. ఇటీవల ఇంగ్లండ్‌కు చెందిన మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్‌తో తెగదెంపులు చేసుకున్న రొనాల్డో... తాజాగా సౌదీ అరేబియాకు చెందిన అల్ నాసర్ క్లబ్‌తో రెండున్నరేళ్ల కాలానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. రొనాల్డో ఒప్పందం మొత్తాన్ని అల్ నాసర్ క్లబ్ అధికారికంగా వెల్లడించలేదు. అయితే ఈ ఒప్పందం ద్వారా రొనాల్డో ఏడాదికి 20 కోట్ల యూరోలు (రూ. 1,755 కోట్లు) ఆర్జిస్తాడని సమాచారం. ఫలితంగా ఇది ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక ఒప్పందం కానుంది. 37 ఏళ్ల రొనాల్డో 2025 జూన్ వరకు అల్ నాసర్ క్లబ్ తరఫున సౌదీ ప్రొ లీగ్‌లో ఆడతాడు. గతంలో సౌదీ ప్రొ లీగ్ టైటిల్‌ను అల్ నాసర్ క్లబ్ తొమ్మిదిసార్లు సాధించింది. 'మరో దేశంలో కొత్త ఫుట్‌బాల్ లీగ్ ఆడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. యూరోపియన్ ఫుట్‌బాల్‌లోని అన్ని ప్రముఖ టైటిల్స్‌ను సాధించాను. ఇక ఆసియా ఆటగాళ్లతోనూ నా అనుభవాన్ని పంచుకోవడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నాను' అని రొనాల్డో వ్యాఖ్యానించాడు. మాడ్రిడ్‌లో జరిగిన కార్యక్రమంలో తాను ధరించనున్న ఏడో నంబర్ జెర్సీని అల్ నాసర్ క్లబ్ అధ్యక్షుడు ముసాలి అల్ ముమార్‌తో కలిసి రొనాల్డో ఆవిష్కరించాడు.

6 ప్రొఫెషనల్ ఫుట్‌బాల్‌లో రొనాల్డో ప్రాతినిధ్యం వహించిన క్లబ్‌ల సంఖ్య. గతంలో రొనాల్డో స్పోర్టింగ్ లిస్బన్ (పోర్చుగల్: 2002-2003), మాంచెస్టర్ యునైటెడ్ (ఇంగ్లండ్: 2003 నుంచి 2009 వరకు; 2021 నుంచి 2022 వరకు), రియల్ మాడ్రిడ్ (స్పెయిన్: 2009 నుంచి 2018 వరకు), యువెంటస్ (ఇటలీ: 2018 నుంచి 2021) తరఫున పోటీపడ్డాడు. తాజాగా అల్ నాసర్ క్లబ్‌కు ఆడనున్నాడు.

ఏడాదంతా ఆడేద్దాం!

వచ్చేసింది 2023... క్రీడాభిమానులకు ఆటల విందు మోసుకొని వచ్చేసింది.... ఆద్యంతం ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండాలని చెప్పేందుకు వచ్చేసింది... ముందుగా హాకీ ప్రపంచకప్ మెగా ఈవెంట్‌తో కొత్త ఏడాది మొదలుకానుంది... ఆ తర్వాత తొలిసారి అమ్మాయిలకు నిర్వహిస్తున్న అండర్-19 టి20 ప్రపంచకప్ కనువిందు చేయనుంది... అనంతరం మహిళల టి20 ప్రపంచకప్‌తో ధనాధాన్ ధమాకా కనిపించనుంది... మండే వేసవిలో వినోదం పంచడానికి ఐపీఎల్ టోర్నీ... శీతాకాలంలో వన్డే వరల్డ్‌కప్.... కేవలం క్రికెట్టే కాదు... పంచ్ పవర్ చాటిచెప్పడానికి ప్రపంచ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్... 'పట్టు'పట్టడానికి ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్... 'రాకెట్'తో రఫ్ఫాడించేందుకు బ్యాడ్మింటన్, టెన్నిస్ టోర్నీలు... 'రయ్ రయ్' అంటూ సాగిపోయే ఫార్ములావన్ రేసులు... ఇంకా ఎన్నో... ఎన్నెన్నో టోర్నీలు మనను అలరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరెందుకు ఆలస్యం... మీ క్యాలెండర్‌లోనూ ఈ ఈవెంట్స్‌ను జత చేయండి... తప్పకుండా చూడండి! -సాక్షి క్రీడావిభాగం

అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్
జనవరి 14 నుంచి 29 వరకు
వేదిక: దక్షిణాఫ్రికా
మొత్తం జట్లు: 16

ఐసీసీ మహిళల టి20 ప్రపంచకప్
ఫిబ్రవరి 10 నుంచి 26 వరకు
వేదిక: దక్షిణాఫ్రికా
మొత్తం జట్లు: 10



భారత పురుషుల క్రికెట్ జట్టు షెడ్యూల్
భారత్‌లో శ్రీలంక పర్యటన
జనవరి 3 నుంచి 15 వరకు
3 టి20లు, 3 వన్డేలు

భారత్‌లో న్యూజిలాండ్ పర్యటన
జనవరి 18 నుంచి ఫిబ్రవరి 1 వరకు
3 వన్డేలు, 3 టి20లు

భారత్‌లో ఆస్ట్రేలియా పర్యటన
ఫిబ్రవరి 9 నుంచి మార్చి 22 వరకు
4 టెస్టులు, 3 వన్డేలు



ఐపీఎల్ టి20 టోర్నీ
ఏప్రిల్-మే

వెస్టిండీస్‌లో భారత్ పర్యటన
జూలై-ఆగస్టు
2 టెస్టులు, 3 వన్డేలు, 3 టి20లు

మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్ టోర్నీ
జూలై 20 నుంచి ఆగస్టు 20 వరకు
వేదిక: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్
మొత్తం జట్లు: 32


ఆసియా క్రీడలు
వేదిక: హాంగ్జౌ (చైనా)
సెప్టెంబర్ 23- అక్టోబర్ 8

ప్రపంచ విశ్వవిద్యాలయాల క్రీడలు
వేదిక: చెంగ్డూ (చైనా)
జూలై 28 నుంచి ఆగస్టు 8 వరకు



ఫార్ములావన్

ఈ ఏడాది ఫార్ములావన్ (ఎఫ్1) సీజన్‌లో మొత్తం 23 రేసులు ఉన్నాయి. మార్చి 5న బహ్రెయిన్ గ్రాండ్‌ప్రితో సీజన్ మొదలవుతుంది. అనంతరం వరుసగా బహ్రెయిన్ (మార్చి 5), సౌదీ అరేబియా (మార్చి 19), ఆస్ట్రేలియా (ఏప్రిల్ 2), అజర్‌బైజాన్ (ఏప్రిల్ 30), మయామి (మే 7), ఎమిలియా రొమాగ్నా (మే 21), మొనాకో (మే 28), స్పెయిన్ (జూన్ 4), కెనడా (జూన్ 18), ఆస్ట్రియా (జూలై 2), బ్రిటన్ (జూలై 9), హంగేరి (జూలై 23), బెల్జియం (జూలై 30), డచ్ (ఆగస్టు 27), ఇటలీ (సెప్టెంబర్ 3), సింగపూర్ (సెప్టెంబర్ 17), జపాన్ (సెప్టెంబర్ 24), ఖతర్ (అక్టోబర్ 8), యూఎస్‌ఏ (అక్టోబర్ 22), మెక్సికో (అక్టోబర్ 29), సావో పాలో (నవంబర్ 5), లాస్‌వేగస్ (నవంబర్ 18) రేసులు జరుగుతాయి. నవంబర్ 26న అబుదాబి గ్రాండ్‌ప్రితో ఎఫ్1 సీజన్ ముగుస్తుంది.



పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నీ
వేదిక: భువనేశ్వర్, రూర్కెలా (భారత్)
జనవరి 13 నుంచి 29 వరకు
మొత్తం జట్లు: 16

బ్యాడ్మింటన్



ఇండియా ఓపెన్ సూపర్-750 టోర్నీ
వేదిక: న్యూఢిల్లీ
జనవరి 17 నుంచి 22 వరకు

ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ సూపర్-1000 టోర్నీ
వేదిక: బర్మింగ్‌హామ్
మార్చి 14 నుంచి 19 వరకు

సుదిర్మన్ కప్ టోర్నీ
వేదిక: సుజౌ (చైనా)
మే 14 నుంచి 21 వరకు

ఇండోనేసియా ఓపెన్ సూపర్-1000 టోర్నీ
వేదిక: జకార్తా
జూన్ 13 నుంచి 18 వరకు

చైనా ఓపెన్ సూపర్-1000 టోర్నీ
వేదిక: చెంగ్జూ
సెప్టెంబర్ 5 నుంచి 10 వరకు

ప్రపంచ చాంపియన్‌షిప్
వేదిక: కోపెన్‌హాగెన్ (డెన్మార్క్)
ఆగస్టు 21 నుంచి 27 వరకు

ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్
వేదిక: దుబాయ్ (యూఏఈ)
ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు

ఆసియా చాంపియన్‌షిప్
వేదిక: దుబాయ్ (యూఏఈ)
ఏప్రిల్ 25 నుంచి 30 వరకు

సయ్యద్ మోదీ ఓపెన్ సూపర్-300 టోర్నీ
వేదిక: లక్నో (భారత్)
నవంబర్ 28 నుంచి డిసెంబర్ 3 వరకు

ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్
వేదిక: బుడాపెస్ట్ (హంగేరి) ఆగస్టు 19 - 27



పురుషుల వన్డే ప్రపంచకప్
అక్టోబర్-నవంబర్ వేదిక: భారత్ మొత్తం జట్లు: 10

టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలు

ఆస్ట్రేలియన్ ఓపెన్
వేదిక: మెల్‌బోర్న్: జనవరి 16 - 29

ఫ్రెంచ్ ఓపెన్
వేదిక: పారిస్: మే 28 - జూన్ 11

వింబుల్డన్
వేదిక: లండన్: జూలై 3 -17

యూఎస్ ఓపెన్
వేదిక: న్యూయార్క్ : ఆగస్టు 28 -సెప్టెంబర్ 10

ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్
వేదిక: బెల్‌గ్రేడ్ (సెర్బియా):
సెప్టెంబర్ 16 -24

ప్రపంచ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్
వేదిక: న్యూఢిల్లీ
మార్చి 15 -31



ప్రపంచ పురుషుల బాక్సింగ్ చాంపియన్‌షిప్
వేదిక: తాష్కెంట్ (ఉజ్బెకిస్తాన్)
మే 1 - 14

సినిమా

స్టార్ క్యాలెండర్

కొత్త సంవత్సరం వచ్చేసింది. కొత్త సినిమా అప్‌డేట్స్ కోసం సినీ లవర్స్ ఎదురు చూస్తుంటారు. అలాగే తమ అభిమాన స్టార్ ఏయే సినిమాలు చేస్తున్నారో తెలుసుకోవాలని ఫ్యాన్స్‌కు ఉంటుంది. ఆ విశేషాలు 'స్టార్ క్యాలెండర్'లో తెలుసుకుందాం.



చిరంజీవి: ఈ సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య'గా జనవరి 13న రానున్నారు హీరో చిరంజీవి. ఇక చిరంజీవి హీరోగా మెహర్ రమేష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'భోళా శంకర్' ఏప్రిల్ 14న రిలీజ్ కానుంది. మరోవైపు చిరంజీవి హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనుందనే ప్రకటన వచ్చిన విషయం తెలిసిందే.

* * *

బాలకృష్ణ: ఈ సంక్రాంతికి 'వీరసింహా రెడ్డి'గా జనవరి 12న రానున్నారు బాలకృష్ణ. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలోని సినిమాతో బిజీగా ఉంటారు.

* * *

వెంకటేశ్: కొన్ని కథలు విన్నప్పటికీ ఏ ప్రాజెక్ట్ ఫైనలైజ్ చేయలేదు. కానీ హిందీలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన 'కిసీ కా భాయ్.. కిసీ కా జాన్'లో వెంకీ కీ రోల్ చేశారు. ఈ మూవీ రంజాన్‌కి రిలీజ్ కానుంది.

* * *

నాగార్జున: కొన్ని కథలు విన్నప్పటికీ ఇంకా ఏ ప్రాజెక్ట్‌కీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.

మోహన్‌బాబు: కుమార్తె మంచు లక్ష్మీతో కలిసి ప్రతీక్ ప్రజోష్ దర్శకత్వంలో మోహన్‌బాబు 'అగ్నినక్షత్రం' సినిమాలో నటిస్తున్నారు. సమంత టైటిల్ రోల్ చేసిన 'శాకుంతలం'లో మోహన్‌బాబు కీ రోల్ చేశారు.

* * *

రవితేజ: ఈ ఏడాది రవితేజ ఫుల్ బిజీ. ఇప్పటికే రవితేజ హీరోగా 'రావణాసుర', 'టైగర్ నాగేశ్వరరావు' సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. అలాగే 'ఈగిల్' అనే కొత్త సినిమా కమిట్ అయినట్లు వార్తలు ఉన్నాయి. సుధీర్ వర్మ దర్శకత్వంలోని 'రావణాసుర' ఏప్రిల్‌లో రిలీజ్ కానుంది. ఇక 'వాల్తేరు వీరయ్య'లో రవితేజ కీ రోల్ చేసిన విషయం తెలిసిందే.

* * *

పవన్ కల్యాణ్: క్రిష్ దర్శకత్వంలో 'హరి హర వీరమల్లు' చిత్రంలో హీరోగా టైటిల్ రోల్ చేస్తున్నారు పవన్ కల్యాణ్. అలాగే 'గబ్బర్‌సింగ్' తర్వాత హరీష్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్' అనే సినిమా చేస్తున్నారు పవన్. యువ దర్శకుడు సుజిత్ తెరకెక్కించే సినిమాలో నటించనున్న సంగతి తెలిసిందే.

* * *

గోపీచంద్: దర్శకుడు శ్రీవాస్‌తో ఓ మూవీ చేస్తున్నారు గోపీచంద్. దీనికి 'లక్ష్యం 2', 'రామబాణం' టైటిల్స్ తెరపైకి వచ్చాయి.

* * *

రాజశేఖర్: పవన్ సాధినేని దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్ 'మాన్‌స్టర్' చేస్తున్నారు రాజశేఖర్.

* * *

ప్రభాస్: ప్రభాస్ ప్రస్తుతం నాగ్ అశ్విన్‌తో ప్రాజెక్ట్ కె, 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో 'సలార్', మారుతితో 'రాజా డీలక్స్' (అధికారికంగా ప్రకటించాల్సి ఉంది) చిత్రాలు చేస్తున్నారు. అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనే చిత్రం తెరకెక్కనుంది. ఇక ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన 'ఆదిపురుష్' పూర్తయింది. ఓం రౌత్ ఈ సినిమాకు దర్శకుడు. ఈ చిత్రం జూన్ 16న రిలీజ్ కానుంది. 'సలార్' సెప్టెంబరు 28న రిలీజ్ కానుంది.

* * *

మహేశ్‌బాబు: త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఓ సినిమా రూపొందుతోంది. ఇది పూర్తి కాగానే రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఇంటర్నేషనల్ లెవల్ ఫిల్మ్‌లో హీరోగా నటిస్తారు మహేశ్.

ఎన్టీఆర్: కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా రూపుదిద్దుకోనున్న సినిమా సెట్స్‌పైకి వెళ్లాల్సి ఉంది. ఈ చిత్రం తర్వాత 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ హీరోగా ఓ సినిమా రూపొందనుంది.

* * *

రామ్‌చరణ్: శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా తర్వాత 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సనతో ఓ సినిమా చేస్తారు చరణ్. అలాగే గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా ఓ సినిమా ప్రకటన వచ్చింది.

* * *

అల్లు అర్జున్: ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప 2' చేస్తున్నారు అల్లు అర్జున్. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా రిలీజ్ కానున్నట్లుగా తెలుస్తోంది. కాగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా, వేణు శ్రీరామ్ దర్శకత్వంలో 'ఐకాన్' సినిమా అల్లు అర్జున్ కమిట్ అయిన సంగతి తెలిసిందే.

* * *

నాని: శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'దసరా' చిత్రం చేస్తున్నారు నాని. మార్చి 30న రిలీజ్ కానుంది. అలాగే తన కొత్త చిత్రాన్ని నాని ఈ రోజు ప్రకటిస్తారు.

* * *

రామ్: ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్నారు రామ్.

నాగచైతన్య: వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో 'కస్టడీ' చిత్రం చేస్తున్నారు నాగచైతన్య. ఈ సినిమా మేలో రిలీజ్ కానుంది. ఇక పరశురామ్ దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా ఓ సినిమా ప్రకటన వచ్చిన విషయం గుర్తుండే ఉంటుంది.

* * *

విజయ్ దేవరకొండ: ప్రస్తుతం 'ఖుషి' సినిమా చేస్తున్నారు విజయ్ దేవరకొండ. శివ నిర్వాణ దర్శకుడు. కాగా విజయ్ దేవరకొండ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా ఉంది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ హీరోగా 'జేజీఎమ్' (జన గణ మన) షూటింగ్ ఆరంభమైంది. ఈ సినిమాపై మరో అప్‌డేట్ రావాల్సి ఉంది.

* * *

నందమూరి కల్యాణ్‌రామ్: ప్రస్తుతం 'అమిగోస్', 'డెవిల్' చిత్రాలు చేస్తున్నారు కల్యాణ్‌రామ్. ఫిబ్రవరిలో విడుదల కానున్న 'అమిగోస్' చిత్రానికి రాజేంద్రరెడ్డి దర్శకుడు. 'డెవిల్' సినిమాకు నవీన్ మేడారం డైరెక్టర్. అలాగే కేవీ గుహన్‌తో ఓ సినిమా కమిట్ అయ్యారు.

* * *

శర్వానంద్: కృష్ణచైతన్య దర్శకత్వంలో ఓ సినిమా కమిటయ్యారు శర్వానంద్.

* * *

రానా దగ్గుబాటి: దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కించనున్న మైథలాజికల్ ఫిల్మ్ 'హిరణ్యకశ్యప'లో రానా టైటిల్ రోల్ చేయనున్నట్లు గతంలో ప్రకటించారు. అలాగే మిలింద్ రావ్ దర్శకత్వంలో రానా హీరోగా ఓ సినిమా ప్రకటించిన విషయం తెలిసిందే.

* * *

అల్లరి నరేశ్: 'నాంది' సినిమాతో తనకు మంచి హిట్ ఇచ్చిన దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్షన్‌లో అల్లరి నరేశ్ 'ఉగ్రం' అనే సినిమా చేస్తున్నారు. అలాగే 'సభకు నమస్కారం' అనే సినిమా కూడా కమిట్ అయ్యారు నరేశ్. ఈ చిత్రానికి సతీష్ దర్శకుడు.

* * *

నితిన్: వక్కంతం వంశీ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా ఫిల్మ్ షూటింగ్‌లో నితిన్ పాల్గొంటున్నారు.

* * *

వరుణ్ తేజ్: దర్శకుడు ప్రవీణ్ సత్తారుతో ఓ యాక్షన్ ఫిల్మ్, కొత్త దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్‌తో ఎయిర్‌ఫోర్స్ యాక్షన్ బేస్డ్ ఫిల్మ్ చేస్తున్నారు వరుణ్ తేజ్. శక్తి ప్రతాప్‌తో చేస్తున్నది వరుణ్‌కి హిందీలో తొలి సినిమా.

* * *

అఖిల్: సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ఏజెంట్'తో బిజీగా ఉన్నారు అఖిల్.

* * *

సుధీర్‌బాబు: 'హంట్', 'మామా మశ్చీంద్ర' సినిమాలు చేస్తున్నారు సుధీర్‌బాబు. జనవరి 26న విడుదల కానున్న 'హంట్' మూవీకి మహేశ్ సూరపనేని దర్శకత్వం వహించగా, 'మామా మశ్చీంద్ర' సినిమాకు హర్షవర్ధన్ దర్శకుడు. అలాగే జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో 'హరోం హర' అనే సినిమా చేస్తున్నారు సుధీర్‌బాబు.

* * *

నిఖిల్: ఎడిటర్ గ్యారీ బీహెచ్ మెగాఫోన్ పట్టి తెరకెక్కిస్తున్న 'స్పై' చిత్రంలో నటిస్తారు నిఖిల్. అలాగే దర్శకుడు సుధీర్ వర్మతోనూ నిఖిల్ ఓ సినిమా చేస్తున్నారు.

* * *

సాయిధరమ్ తేజ్: సాయిధరమ్ తేజ్ తాజా చిత్రం 'విరూపాక్ష'. కార్తిక్ దండు దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్‌లో రిలీజ్ కానుంది. అదే విధంగా జయంత్ అనే కొత్త దర్శకుడితో కూడా ఓ సినిమా చేస్తున్నారు సాయిధరమ్ తేజ్.

* * *

బెల్లంకొండ సాయి శ్రీనివాస్: 'ఛత్రపతి' హిందీ రీమేక్ షూటింగ్‌ను దాదాపు పూర్తి చేశారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. హిందీలో సాయి శ్రీనివాస్‌కు ఇది తొలి చిత్రం కాగా, ఈ చిత్రదర్శకుడు వీవీ వినాయక్‌కు కూడా అక్కడ దర్శకుడిగా ఇదే తొలి చిత్రం.

* * *

వైష్ణవ్ తేజ్: కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఎన్. రెడ్డి తెరకెక్కిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీలో హీరోగా నటిస్తున్నారు వైష్ణవ్ తేజ్.

* * *

అడివి శేష్: తన కెరీర్‌లో వన్నాది బెస్ట్ హిట్స్‌గా నిలిచిన 'గూఢచారి' సినిమా సీక్వెల్ 'గూఢచారి 2'లో నటిస్తున్నారు అడివి శేష్. ఈ సినిమాకు వినయ్ కుమార్ దర్శకుడు.

* * *

నాగశౌర్య: అవసరాల శ్రీనివాస్ దర్శకత్వంలో నాగశౌర్య హీరోగా చేసిన 'ఫలానా అబ్బాయి... ఫలానా అమ్మాయి' సినిమా విడుదలకు రెడీగా ఉంది. అలాగే 'పోలీసువారి హెచ్చరిక'తో పాటు మరో సినిమా చేస్తున్నారు నాగశౌర్య.

* * *

సందీప్ కిషన్: రంజిత్ జయకొడి దర్శకత్వంలో 'మైఖేల్', వీఐ ఆనంద్ దర్శకత్వంలో 'ఊరిపేరు భైరవకోన' సినిమాలు చేస్తున్నారు సందీప్ కిషన్. అలాగే ధనుష్ హీరోగా చేస్తున్న 'కెప్టెన్ మిల్లర్' చిత్రంలో ఓ కీ రోల్ చేస్తున్నారు.

* * *

సిద్ధు జొన్నలగడ్డ: హిట్ ఫిల్మ్ 'డీజే టిల్లు' సీక్వెల్ 'డీజే టిల్లు' స్క్వేర్‌లో నటిస్తున్నారు సిద్ధు జొన్నలగడ్డ. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది మార్చిలో రిలీజ్ కానుంది.

* * *

నవీన్ పొలిశెట్టి: అనుష్కా శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో పి. మహేశ్‌బాబు ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు. అలాగే నవీన్ హీరోగా నటిస్తున్న మరో చిత్రం 'అనగనగా ఒక రాజు'ను కల్యాణ్ శంకర్ తెరకెక్కిస్తున్నారు.

* * *

బెల్లంకొండ గణేష్: రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వంలో బెల్లంకొండ గణేష్ చేసిన 'నేను స్టూడెంట్ సర్' చిత్రం రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.

* * *

వీరితోపాటు మరికొందరు హీరోలు ఆన్ సెట్స్‌లో బిజీగా ఉంటారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

'మత విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు'

సాక్షి, హైదరాబాద్: సమాజంలోని ఇతర మతస్తుల నమ్మకాలను దెబ్బతీసేలా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానించడం సహించరానిదని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. అలాంటి వారిపై తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని శనివారం ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు. రెండు రోజుల క్రితం అయ్యప్ప స్వామిపై భైరి నరేష్ అనే వ్యక్తి చేసిన అనుచిత వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి మత విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారు ఎంతటి వారైనా తెలంగాణ ప్రభుత్వం వదిలిపెట్టదని పేర్కొన్నారు.

తెలంగాణలో మత విద్వేషాలకు తావులేదు

మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్

సాక్షి, హైదరాబాద్: అన్ని వర్గాలు, మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించే తెలంగాణలో మత విద్వేషాలకు తావు లేదని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ వ్యాఖ్యానించారు. శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్, నేతలు మెట్టు సాయికుమార్, భూపతిరెడ్డి నర్సారెడ్డి, నిజాం తదితరులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అయ్యప్ప స్వామిని ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడటం సరైంది కాదని, అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మిషన్ 90 పేరుతో ఓ జాతీయ పార్టీ మీటింగ్ పెట్టిన తెల్లారే ఇలాంటి మాటలు మాట్లాడటం, దాన్ని అనుకూలంగా మార్చుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నించడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రజలు గుర్తించాలని సూచించారు. మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటకలో మతకల్లోలాలు సృష్టించి లబ్ధి పొందిన ఆ పార్టీకి తెలంగాణలో వర్కవుట్ కాదని గుర్తుంచుకోవాలని అనిల్ హితవు పలికారు. 2022లో ప్రజలకు మంచి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు.

భైరి నరేశ్‌కు రిమాండ్

- హనుమకొండలో అరెస్టుచేసి కొడంగల్‌కు తీసుకొచ్చిన పోలీసులు
- నరేశ్‌తోపాటు అతని అనుచరుడికి 14 రోజుల రిమాండ్
- పరిగి జైలుకు నిందితుల తరలింపు

కొడంగల్/పరిగి/కమలాపూర్: వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలోని రావులపల్లిలో డిసెంబర్ 19న జరిగిన ఓ కార్యక్రమంలో అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు భైరి నరేశ్, అతని అనుచరుడు డోలు హన్మంతును స్థానిక పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. హనుమకొండ జిల్లాలోని నరేశ్ స్వస్థలంలో అతన్ని అరెస్టు చేసి కొడంగల్‌కు తీసుకొచ్చారు. పట్టణంలోని న్యాయస్థానంలో నిందితులను హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు నిందితులను పరిగి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో కొడంగల్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సీఐ శంకర్, ఎస్‌ఐ రవిగౌడ్‌లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితుడిని కొడంగల్ కోర్టు నుంచి బయటకు తీసుకొస్తుండగా పలువురు అతనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందువులను, హిందూ దేవుళ్లను అవమానపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. కాగా, నిందితుల అరెస్టుకు సంబంధించి వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేశ్, డోలు హన్మంతుపై కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో 153ఏ, 295ఏ, 298, 505(2) ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలోనూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నరేశ్‌పై వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట పీఎస్‌లో, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పీఎస్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయినట్లు వివరించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడినా, మతవిద్వేశాలను రెచ్చగొట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, నరేశ్‌ను పరిగి జైలుకు తీసుకురావడంతో జైలు వద్దకు అయ్యప్పస్వాములు భారీ సంఖ్యలో చేరుకున్నారు. నరేశ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



పోలీసుల అదుపులో నిందితులు

నరేశ్ ఇంటి వద్ద పోలీసు పికెట్

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రాములపల్లిలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు భైరి నరేశ్ ఇంటి వద్ద శనివారం పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి, హిందూ దేవుళ్లపై నరేశ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, అతని ఇంటి ముట్టడికి అయ్యప్పస్వామి మాలధారులు పిలుపునిచ్చిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా నరేశ్ ఇంటి వద్ద భద్రత ముమ్మరం చేశారు. దీంతో పలువురు అయ్యప్ప స్వాములు కన్నూరు గ్రామ పంచాయతీ వద్ద ధర్నా చేపట్టారు. కాగా, భైరి నరేశ్ అరెస్ట్‌ను ఖండిస్తూ, నరేశ్ చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఆయన సమీప బంధువు భైరి అగ్నితేజ సోషల్ మీడియాలో చేసిన పోస్టు మరింత దుమారం రేపింది. ఈ పోస్టు వైరల్ కావడంతో హిందూ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అగ్నితేజపై కేసు నమోదు చేసినట్లు కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు.

భైరి నరేశ్‌పై పీడీ యాక్ట్ పెట్టాల్సిందే

వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ డిమాండ్

సాక్షి, హైదరాబాద్: అయ్యప్పస్వామిని, హిందూదేవతలను అసభ్యంగా దూషించిన భైరి నరేశ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ డిమాండ్ చేశాయి. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, అయ్యప్ప స్వామి సేవాసమితుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనల కారణంగా దిగివచ్చిన ప్రభుత్వం నరేశ్‌పై తూతూమంత్రంగా కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించాయి. దేవీదేవతలను దూషించిన వీడియోలు స్పష్టంగా ఉన్నందున వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, పండరినాథ్, సహకార్యదర్శులు రాజేశ్వర్ రెడ్డి, భానుప్రసాద్, శశిధర్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్‌దళ్ రాష్ట్ర సంయోజక్ శివరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ హిందూదేవుళ్లను దూషించినవారికి వత్తాసు పలికితే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. నాస్తికత్వం పేరుతో హిందుత్వాన్ని దూషిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఈ విషయంపై స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వెంటనే భైరి నరేశ్, అతని అనుచరులపై పీడీ యాక్ట్ నమోదు చేయకపోతే ప్రగతిభవన్ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు.

నాలుగో రోజు రైతుల ఖాతాలో రూ.575.09 కోట్లు జమ

సాక్షి, హైదరాబాద్: రైతుబంధు నిధుల విడుదల ప్రక్రియ కొనసాగుతోంది. నాలుగో రోజు 4,57,697 మంది రైతుల ఖాతాల్లో రూ.575.09 కోట్ల రైతుబంధు నిధులు జమ చేశారు. 11,50191.09 ఎకరాలకు ఈ నిధులు విడుదల చేశామని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే ఎన్నికల్లో దేశ రాజకీయాలపై తెలంగాణ ముద్ర ఉంటుందని, సీఎం కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలు దేశానికి అనుసరణీయమని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు కేవలం ప్రచార ఆర్భాటానికే పరిమితమని, వ్యవసాయరంగం, రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

పోడు రైతులకు అతి త్వరలో పట్టాలు

- గిరిజనుల కోసం కొత్తగా మూడు గురుకుల పాఠశాలల ఏర్పాటు
- మంత్రి సత్యవతి రాథోడ్ వెల్లడి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు అతి త్వరలో పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర గిరిజన, మహిళాభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వెల్లడించారు. కొత్త ఏడాదిలో గిరిజనులకు విద్యావకాశాలను పెంచేందుకు మరో మూడు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాసబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో ఆధునీకరించిన ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరాన్ని శనివారం మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో ఆమె ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పోడు భూముల సాగు అంశానికి సంబంధించి దరఖాస్తుల పరిశీలన దాదాపు పూర్తయిందని, అతి త్వరలో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో విప్లవాత్మకంగా అభివృద్ధి చెందిందన్నారు. 2022 సంవత్సరం గిరిజనులకు అత్యంత కీలకమైన ఏడాదని, ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని గిరిజనులకు విద్య, ఉద్యోగావకాశాలు రెట్టింపయ్యాయని మంత్రి వివరించారు. విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్తున్న గిరిజన విద్యార్థులకు రూ.20 లక్షల ఆర్థిక సాయాన్ని ఇస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. మాతా, శిశు మరణాలు తగ్గించాలనే లక్ష్యంతో దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిడ్ వైఫరీ వ్యవస్థ పై ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యూనిసెఫ్ ప్రశంసలు కురిపించడం హర్షణీయమన్నారు. ప్రసవసమయంలో సేవలు అందించడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కొత్త ఏడాదిలో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సింగరేణి సీఎండీ పదవీకాలం

- 8 ఏళ్లుగా పదవిలో కొనసాగుతున్న ఎన్.శ్రీధర్
- పదవీకాలం పొడిగింపుపై గతేడాది కేంద్రం అభ్యంతరం
- ఈ ఏడాదీ పొడిగింపునకే రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు!



సాక్షి, హైదరాబాద్: సింగరేణి బొగ్గు గనుల సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ పదవీకాలం డిసెంబర్ 31తో ముగిసింది. ఆయన పదవీకాలం పొడిగింపు లేదా కొత్త సీఎండీ నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. 2015, జనవరి 1 నుంచి శ్రీధర్ ఆ పదవిలో కొనసాగుతున్నారు. 8 ఏళ్ల పదవీకాలంలో ఆయనకు ఆరు సార్లు పదవీకాలం పొడిగించారు. ఈ నేపథ్యంలో మరో ఏడాది పాటు ఆయన పదవీ కాలాన్ని పొడిగిస్తూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశముందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. లేదా సుదీర్ఘ విరామం తర్వాత సంస్థకు కొత్త సీఎండీని నియమించే అవకాశం ఉంది. సింగరేణి సీఎండీగా ఎన్.శ్రీధర్ పదవీకాలాన్ని పదేపదే పొడిగించడం పట్ల గతేడాది కేంద్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలిపింది. సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో శ్రీధర్ పదవీకాలం పొడిగింపునకు వ్యతిరేకంగా కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ ఆల్కా శేఖర్ గతేడాది ఓటు కూడా వేశారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాదారుల మద్దతుతో అప్పట్లో పదవీకాలం పొడిగింపు తీర్మానం ఆమోదం పొందింది. సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటాలుండటంతో మెజారిటీ ఓట్ల మద్దతుతో ఈ తీర్మానం నెగ్గింది. పదవీ కాలం పొడిగింపును వ్యతిరేకిస్తూ కేంద్ర బొగ్గు గనుల శాఖ ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అయినా, కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకతను బేఖాతరు చేస్తూ గతేడాది జనవరిలో ఆయన పదవీకాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీచేసింది.

తండ్రిగా, స్నేహితుడిగా పోలీసులు మారేలా కృషి చేస్తా

శాంతిభద్రతలకు, ప్రజల రక్షణకు ప్రాధాన్యమిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. తెలంగాణ ఏర్పడ్డాక పోలీసింగ్ చాలా మారింది. సమాజంలో ఒక తండ్రిగా, సోదరుడిగా, స్నేహితుడిగా, టీచర్‌గా ఇలా అన్నిపాత్రల్లో ఉత్తమంగా ఉండగలిగేలా పోలీసులు మారాలన్నది నా డ్రీమ్. అప్పుడు ప్రజలకు ఉత్తమ సేవలు అందించవచ్చు. క్విక్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా ప్రజలకు నిరంతరం రక్షణగా ఉండేలా ఈ ఏడాది మరింత ముందుకు వెళతాం.

– నూతన డీజీపీ అంజనీకుమార్



ఆంక్షలు వీడి.. ఆనందంగా ఆడి

రెండేళ్ల తర్వాత స్వేచ్ఛగా వేడుకలు

సాక్షి , హైదరాబాద్: రెండేళ్లపాటు పీడించిన కోవిడ్ భయాన్ని వీడారు. సుదీర్ఘ విరామం తర్వాత జనం కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆనందోత్సాహాలతో వేడుకల్ని ఆస్వాదించారు. డిసెంబరు 31వ తేదీ రాత్రి సంబరాల్లో ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా గడిపారు. ఈసారి కోవిడ్ భయం నామమాత్రమే కావటం, ఎలాంటి ఆంక్షలు లేకపోవటంతో ప్రజల్లో కొత్త జోష్ కనిపిస్తోంది. శనివారం అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికిన ప్రజలు.. కొత్త సంవత్సరం తొలిరోజు ఉత్సవాలకు సిద్ధమయ్యారు.





విద్యుద్దీప కాంతుల్లో వెలిగిపోతున్న భద్రాద్రి రామాలయం

శ్రీకృష్ణావతారంలో రామయ్య

భద్రాద్రికి ముక్కోటి శోభ ● నేడు తెప్పోత్సవం, రేపు ఉత్తర ద్వారదర్శనం

భద్రాచలం: వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో భాగంగా భద్రాచలంలో ఆదివారం సాయంత్రం తెప్పోత్సవం, సోమవారం తెల్లవారు జామున ఉత్తర ద్వార దర్శనం జరగనున్నాయి. ఈమేరకు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానాన్ని రంగురంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పూలు, చలువ పందిళ్లు, షామియానాలతో అందంగా ముస్తాబు చేశారు. గోదావరి ఒడ్డున స్వామి వారికి తెప్పోత్సవం జరిపే హంస వాహనాన్ని ఇప్పటికే తీర్చిదిద్దగా ట్రయల్ రన్‌ను పూర్తి చేశారు. దీనికి గోదావరిలో ర్యాంప్ ఏర్పాటు చేశారు. భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు, బట్టలు మార్చుకోవటానికి గదులు సిద్ధమయ్యాయి. ఉత్తర ద్వారదర్శనం టికెట్లు, వసతి గృహాలను ఆన్‌లైన్‌లో భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచారు. తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఉన్నతాధికారులు హాజరుకానున్న నేపథ్యాన పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం ఉదయం బేడా మండపంలో ఆళ్వార్లతో కూడిన స్వామి వారి ఉత్సవమూర్తులకు వేదపండితులు 200 పాశురాల దివ్యప్రబంధం పఠించారు. స్వామి వారిని కృష్ణావతారంలో ప్రత్యేకంగా అలంకరించి కనులపండువగా ఊంజల్‌సేవ జరిపారు. అనంతరం స్వామివారిని పలకీసేవలో మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల కోలాటాల నడుమ ఊరేగింపుగా మిథిలా స్టేడియం వేదికపైకి తీసుకొచ్చి భక్తుల దర్శనార్థం కొలువుదీర్చారు. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశాక, తిరువీధి సేవ జరిపారు.



శ్రీకృష్ణావతారంలో భద్రాద్రి రామయ్య

తెలంగాణ కీర్తిని పెంచేలా పనిచేస్తా..

పోలీస్ బాస్‌గా అవకాశం రావడం అదృష్టం: కొత్త డీజీపీ అంజనీకుమార్

- శనివారం మధ్యాహ్నం బాధ్యతల స్వీకరణ
- తర్వాత సీఎం కేసీఆర్‌ను కలసి కృతజ్ఞతలు
- మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు, సిబ్బంది



బాధ్యతల స్వీకరణ అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలసి పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన డీజీపీ అంజనీకుమార్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ కీర్తిని మరింత పెంచేలా, దేశానికి ఆదర్శంగా నిలిపేలా పనిచేస్తానని నూతన డీజీపీ అంజనీకుమార్ ప్రకటించారు. ఈ మేరకు పోలీస్‌శాఖ తరఫున సీఎం కేసీఆర్‌కు తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. తెలంగాణ పోలీస్‌శాఖకు బాస్‌గా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని.. ఈ బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. పోలీస్‌శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది అంతా సమాజ పరిరక్షణలో, పౌరులకు భద్రత కల్పించడంలో బాధ్యులేనని చెప్పారు. రిటైర్డ్ డీజీపీ మహేందర్‌రెడ్డి నుంచి వృత్తిపరంగా ఎన్నో అంశాలను నేర్చుకున్నానని తెలిపారు. డీజీపీ మహేందర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో శనివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో అంజనీకుమార్ పాల్గొని మాట్లాడారు.

డీజీపీగా బాధ్యతల స్వీకరణ

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా అంజనీకుమార్ శనివారం మధ్యాహ్నం 12.58 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో.. తాజాగా రిటైరైన డీజీపీ మహేందర్‌రెడ్డి సిల్వర్ బ్యాటన్‌ను అంజనీకుమార్‌కు అందించారు. తర్వాత డీజీపీగా బాధ్యతలు స్వీకరిస్తూ అంజనీకుమార్ ఫైల్‌పై సంతకం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు.

సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు

డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అంజనీకుమార్ ప్రగతిభవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్‌ను కలిశారు. తనపై విశ్వాసంతో బాధ్యత అప్పగించినందుకు సీఎంకు పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంజనీకుమార్‌ను సీఎం అభినందించారు.

మహేందర్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు

డీజీపీ కార్యాలయంలో అంజనీకుమార్‌కు బాధ్యతలు అప్పగించిన తర్వాత పోలీసు అధికారులు, సిబ్బంది మహేందర్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. మహేందర్‌రెడ్డి పూలతో అలంకరించిన ప్రత్యేక ఓపెన్‌టాప్ జీపులో ఎక్కి నిల్చోగా.. దానికి ముందు ఇరువైపులా కట్టిన తాళ్లను అడిషనల్ డీజీలు, ఐజీలు, డీఐజీలు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది లాగుతూ కార్యాలయ ప్రధానగేటు వరకు చేర్చారు. ఆయనపై పూలు చల్లుతూ అభిమానాన్ని చాటుకున్నారు.

సర్వీస్‌లో ప్రతిక్షణం ఆస్వాదించా

పదవీ విరమణ సభలో రిటైర్డ్ డీజీపీ మహేందర్‌రెడ్డి

- వచ్చే వందేళ్లకు ఉపయోగపడేలా కమాండ్ కంట్రోల్ సెంటర్
- కొత్త డీజీపీగా అంజనీకుమార్ నియామకం మంచి నిర్ణయం



పరేడ్‌లో పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న మహేందర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్/బండ్లగూడ: గోదావరిఖని ఏఎస్పీగా పోలీసుశాఖలో చేరిన నాటి నుంచి గత 36 ఏళ్ల వృత్తి జీవితంలో ప్రతి క్షణాన్ని ఆస్వాదించానని పదవీ విరమణ చేసిన డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి చెప్పారు. ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందేలా ఎన్నో చర్యలు చేపట్టామని, ఆధునిక సాంకేతికత వినియోగంలో పోలీస్ శాఖను అగ్రస్థానంలో నిలిపామని చెప్పారు. విధుల్లో తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మహేందర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో గౌరవసూచకంగా పరేడ్ నిర్వహించారు. పోలీసు బలగాల నుంచి మహేందర్‌రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడారు. తెలంగాణ పోలీస్ శాఖను ఆధునికంగా, పౌర స్నేహపూర్వక, ప్రభావవంతమైన సర్వీస్ డెలివరీ శాఖగా మార్చడంలో సహాయ, సహకారాలు అందించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజల సహాయ సహకారాలు, వివిధ శాఖల సమన్వయంతో చేపట్టిన చర్యల వల్ల రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా ఏవిధమైన మత ఘర్షణలు తలెత్తలేదన్నారు. వచ్చే వందేళ్ల వరకు ఉపయోగపడేలా కమాండ్ కంట్రోల్ సెంటర్ వ్యవస్థ తెలంగాణలో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. తన తర్వాత డీజీపీగా అంజనీకుమార్‌ను నియమించడం మంచి పరిణామమని.. ఆయన నాయకత్వంలో పోలీస్ శాఖ మరింత ముందుకు వెళ్తుందన్న నమ్మకం ఉందని పేర్కొన్నారు. కాగా సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు మహేందర్‌రెడ్డి ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్‌తో తాను కలిసి ఉన్న ఫొటోను ట్వీట్‌కు జతచేశారు.

మహేందర్‌రెడ్డి హయాంలో ఎంతో అభివృద్ధి: అంజనీకుమార్

పోలీసు శాఖలో మహేందర్‌రెడ్డి హయాంలో టెక్నాలజీ పరంగా వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందిందని కొత్త డీజీపీ అంజనీకుమార్ ప్రశంసించారు. ఆయన చర్యలతో పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు గణనీయంగా పెరిగాయన్నారు. కార్యక్రమంలో అదనపు డీజీ జితేందర్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసరావు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

మహేందర్‌రెడ్డి విశేష సేవలు: సీఎస్

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం, ఫ్రెండ్లీ పోలీసింగ్, మౌలిక సదుపాయాల కల్పన, రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లతో పోలీసు శాఖకు మహేందర్‌రెడ్డి విశేషమైన సేవలందించారని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్ ప్రశంసించారు. శనివారం పదవీ విరమణ చేసిన డీజీపీ మహేందర్‌రెడ్డిని బీఆర్‌కే భవన్‌లో ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ సోమేశ్‌కుమార్, ఇతర అధికారులు ఘనంగా సత్కరించారు.

ఇంటెలిజెన్స్ ఓఎస్డీగా శివకుమార్

సాక్షి, హైదరాబాద్: ఇంటెలిజెన్స్ విభాగం ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా రాష్ట్ర కేడర్‌కు చెందిన 2004 బ్యాచ్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వి.శివకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శివకుమార్ జనవరి 1 నుంచి రెండేళ్లపాటు ఆ పదవిలో కొనసాగుతారని జీవోలో పేర్కొన్నారు.

పోలీస్ ఉన్నతాధికారుల బాధ్యతల స్వీకరణ

సాక్షి, హైదరాబాద్: ఇటీవల బదిలీ అయిన పలువురు సీనియర్ పోలీస్ ఉన్నతాధికారులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా అంజనీకుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రతల అడిషనల్ డీజీగా సంజయ్‌కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జితేందర్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఏసీబీ డీజీపీగా రవిగుప్తా బాధ్యతలు చేపట్టారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా డాక్టర్ జితేందర్ బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ సీపీగా పనిచేసిన మహేశ్ మురళీధర్ భగవత్ నుంచి మరో సీనియర్ పోలీస్ అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్ బాధ్యతలు స్వీకరించారు. సీఐడీ అడిషనల్ డీజీగా మహేశ్ భగవత్ శనివారం బాధ్యతలు చేపట్టారు.

కాకినాడకు స్లీపర్, విజయవాడకు స్లీపర్ కమ్ సీటర్

- నాన్-ఏసీ అద్దె బస్సులు నడపనున్న టీఎస్‌ఆర్టీసీ
- మరో నెల రోజుల్లో సొంత ఏసీ స్లీపర్ బస్సులు కూడా..

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ తొలిసారి స్లీపర్ బస్సులు ప్రారంభిస్తోంది. సొంతంగా ఏసీ స్లీపర్ బస్సులు కొనుగోలు చేసి మరో నెల రోజుల్లో రోడ్డెక్కిస్తుండగా అంతకంటే ముందే అద్దె ప్రాతిపదికన తీసుకొనే స్లీపర్ బస్సులను నడపనుంది. ఈ నెల 5 లేదా 6న పది బస్సు సర్వీసులను ప్రారంభించనుంది. ఇందులో నాలుగు స్లీపర్ బస్సులుకాగా మిగతావి స్లీపర్ కమ్ సీటర్ బస్సులు. ఇవన్నీ నాన్-ఏసీ బస్సులే. స్లీపర్ బస్సులను హైదరాబాద్-కాకినాడ మధ్య తిప్పనుండగా కింది వరుసలో సీట్లు, పైవరుసలో బెర్తులు ఉండే స్లీపర్ కమ్ సీటర్ బస్సులను హైదరాబాద్-విజయవాడ రూట్లో నడపనుంది. ఆ తర్వాత మరో వారానికి మరో 6 బస్సులు అందనున్నాయి. వాటిని కడప, పలమనేరు, విజయవాడ మధ్య తిప్పాలని సంస్థ నిర్ణయించింది.

వంద బస్సులు ఆశిస్తే..

ఆర్టీసీలో ప్రస్తుతం 3 వేల అద్దె బస్సులున్నాయి. ఇవన్నీ సాధారణ బస్సులే. వాటిని ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, సిటీ బస్సులుగా తిప్పుతున్నారు. తొలిసారి స్లీపర్ బస్సులను కూడా అద్దె ప్రాతిపదికన తీసుకోవాలని నిర్ణయించిన ఆర్టీసీ ఇటీవల 100 బస్సులకు టెండర్లు పిలవగా కేవలం 21 బస్సులకే టెండర్లు వచ్చాయి. వాటిల్లోనూ బ్యాంకు లోన్ రాలేదంటూ ఐదుగురు విరమించుకున్నారు. ఈ బస్సులకు ఆదరణ లభిస్తే మరోసారి టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆర్టీసీ నిర్ణయించింది.


దక్షిణాదిన తొలి ఇంటర్‌సిటీ ఈ–బస్ ప్రారంభం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌కు చెందిన ఒలెక్ట్రా మరో ఘనతను సొంతం చేసుకుంది. దక్షిణాదిలో తొలిసారిగా ఇంటర్‌సిటీ ఎలక్ట్రిక్ బస్సులను బెంగళూరులో ప్రవేశపెట్టింది. ప్రీమియం లగ్జరీ ఈ–బస్ సర్వీసును కర్ణాటక రవాణా శాఖ మంత్రి బి.శ్రీరాములు శనివారం ప్రారంభించారు. బెంగళూరు, మైసూరు, షిమోగా, దావణగెరె, చిక్కమంగళూరు, విరాజపేట, మడికెరె మధ్య ఈ సర్వీసులు నడుస్తాయి. దేశంలో 2021లో ఇంటర్‌సిటీ ఎలక్ట్రిక్ లగ్జరీ కోచ్‌లను ప్రవేశపెట్టిన తొలి కంపెనీ తమదేనని ఒలెక్ట్రా సీఎండీ కె.వి.ప్రదీప్ తెలిపారు. కేఎస్‌ఆర్టీసీకి 50 ఈ–బస్‌లను అందజేయనున్నట్టు చెప్పారు. ఒలెక్ట్రా ఇప్పటివరకు 1,000 ఈ–బస్‌లను వివిధ రాష్ట్రాలకు అందించింది.

లాభాల కిక్‌తో 2023లోకి ఆర్టీసీ

- ప్రాఫిట్ చాలెంజ్ పేరుతో 3 వారాలుగా సరికొత్త కసరత్తు
- లాభాల్లోకి 26 డిపోలు.. లాభాల దరికి మరో 20 డిపోలు
- పదేళ్లలో తొలిసారి ఈ ఘనత సాధించిన సంస్థ



సాక్షి, హైదరాబాద్: దాదాపు పదేళ్లుగా నష్టాల ఊబిలో కూరుకుపోయిన టీఎస్‌ఆర్టీసీ... కొత్త ఏడాదిలో నూతనోత్సాహంతో అడుగుపెడుతోంది. గతేడాది ఏకంగా 26 డిపోలను లాభాల్లో నిలపడంతోపాటు మిగతా డిపోల్లో నష్టాలను భారీగా తగ్గించుకొని 2022కు గుడ్‌బై చెప్పేసింది. జూలైలో డీజిల్ సెస్‌ను సవరించడం ద్వారా రోజువారీ టికెట్ ఆదాయాన్ని భారీగా పెంచుకున్న ఆర్టీసీ... గత మూడు వారాలుగా ప్రాఫిట్ చాలెంజ్ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం పెద్ద ప్రభావాన్నే చూపింది. డీజిల్ సెస్‌ను పెంచాక నవంబర్ వరకు కొన్ని డిపోలే లాభాల్లోకి రాగా, ప్రాఫిట్ ఛాలెంజ్ ప్రారంభించాక వాటి సంఖ్య దాదాపు రెట్టింపైంది.

ఏమిటీ చాలెంజ్..?

గత కొన్ని నెలలుగా ఆర్టీసీలో రకరకాల చాలెంజ్‌లు నిర్వహిస్తున్నారు. గత దసరా వేళ ఆదాయం మరింత పెరిగేలా సంస్థ యాజమాన్యం దసరా ఛాలెంజ్‌ను నిర్వహించింది. అలాగే రాఖీ పండుగ సందర్భంగా రాఖీ చాలెంజ్, శుభకార్యాలు అధికంగా ఉండి ప్రయాణాలు ఎక్కువగా ఉండే శ్రావణమాసంలో శ్రావణమాస చాలెంజ్ లాంటివి నిర్వహించింది. ఈ కొత్త ప్రయత్నాలకు తగ్గట్లుగానే వివిధ డిపోలకు అవే పండగలకు గతంలో వచ్చిన ఆదాయం కంటే ఈసారి ఎక్కువ ఆదాయం వచ్చింది. అలాగే 3 నెలలపాటు డిపోలు ప్రత్యేక కార్యాచరణ చేపట్టేలా సంస్థ 100 రోజుల చాలెంజ్ నిర్వహించి గరిష్ఠ ఆదాయాన్ని పొందింది. వాటితో పోలిస్తే మరింత ప్రభావవంతంగా పనిచేసేలా.. డిపోల మధ్య పోటీ వాతావరణాన్ని సృష్టిస్తూ గత మూడు వారాలుగా ప్రాఫిట్ చాలెంజ్‌ను మేనేజ్‌మెంట్ విసిరింది. ఇది ఇప్పుడు సత్ఫలితాలనిస్తోంది. డీజిల్ సెస్ పెంచాక నవంబర్ వరకు 13 డిపోలు లాభాల్లోకి రాగా ప్రాఫిట్ చాలెంజ్ మొదలయ్యాక ఆ సంఖ్య ఏకంగా 26కు చేరుకుంది.

ఏప్రిల్ వరకు కార్పొరేషన్ లాభాల్లోకి!

ప్రాఫిట్ ఛాలెంజ్‌లో భాగంగా రోజువారీ టికెట్ ఆదాయం పెరిగేలా చేయడంతోపాటు ఖర్చులను తగ్గించాలి. ఇందుకు 15 అంశాలను ప్రాతిపదికగా తీసుకోవాలని మేనేజ్‌మెంట్ ఆదేశించింది. వాటిని ఎలా నిర్వహించాలో డిపో మేనేజర్లకు శిక్షణ ఇవ్వగా వారు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు సిబ్బంది రేయింబవళ్లు పనిచేస్తున్నారు. ఈ ప్రక్రియ ఇలాగే కొనసాగితే ఏప్రిల్ నాటికి సిటీలోని కొన్ని మినహా మిగతా డిపోలు లాభాల్లోకి వచ్చి మొత్తం కార్పొరేషన్ బ్రేక్ ఈవన్ స్థాయికి చేరుకుంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం 26 డిపోలు లాభాల్లో ఉండగా మరో 10 డిపోల్లో రోజువారీ నష్టాలు రూ. లక్షలోపు ఉన్నాయి. ఇంకో పది డిపోల్లో నష్టాలు రూ. 2 లక్షల్లోపు ఉన్నాయి. వెరసి మరో 20 డిపోలు త్వరలోనే లాభాల్లోకి రానున్నాయి. అధిక నష్టాలు వచ్చే వాటిల్లో మొదటి 10 స్థానాల్లో జీహెచ్‌ఎంసీ పరిధిలోని డిపోలే ఉన్నాయి. వాటిని నియంత్రించగలిగితే కార్పొరేషన్ పరిస్థితి బాగా మెరుగుపడనుంది.

లాభాల్లో ఉన్న డిపోలు ఇవే

ఇబ్రహీంపట్నం, జగిత్యాల, గోదావరిఖని, కరీంనగర్–1, వనపర్తి, సిద్దిపేట, వరంగల్–1, నల్లగొండ, యాదగిరిగుట్ట, హనుమకొండ, కోదాడ, జనగామ, మెదక్, వేములవాడ, సంగారెడ్డి, దేవరకొండ, భూపాలపల్లి, మణుగూరు, మహేశ్వరం, పరిగి, నర్సాపూర్, మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, హైదరాబాద్–2, హైదరాబాద్–1, పికెట్.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.